REGD. No. H 18

విడిప్రతి 0-25 పై.

8-12-67 శుక్రవారం

**FOR SALE**

4 Track,
Latest Grundig T. K. 23.
**TAPE RECORDER**
Very sparingly used.
Rs. 2,500 or near offer.

Please contact:
Allareddy
Madhusudana Reddy,
16/559 Nagulamitta Road
Nellore. PHONE: 330.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 48

చలికాలానికి
ఉ లె న్
స్వెట్టర్లు -
మఫ్లర్లు -
చేతిసాక్సు -
టోపీలు -
సిటీ డ్రెసెస్
ట్రంకురోడ్డు–నెల్లూరు
ఫోన్ : 444.

# జిల్లాలో క్షామం–

## ముఖ్యమంత్రి మామూలుసానుభూతి!

నెల్లూరుజిల్లా క్షామపరిస్థితినిగూర్చి విచారణచేసే నిమిత్తం ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారి పర్యటన రానూవచ్చింది; అయిపోనూ పోయింది. ఒక మంత్రిగారి కుమారుని వివాహం తిరుపతిలో జరగబట్టి; దానికి రాష్ట్ర ముఖ్యమంత్రితోసహా మంత్రి పుంగవులు హాజరుకాబట్టి; తిరుపతి దార్లోనే నెల్లూరు వుండబట్టి–ముఖ్యమంత్రి, మరి కొందరు మంత్రులు నెల్లూరుజిల్లాలో కొంత భాగం పర్యటన చేయవల్సివచ్చింది; ఆ రూపంగానైనా వారు కొంతవరకు జిల్లా క్షామపరిస్థితిని గూర్చి విచారణచేసి మననుకు తెచ్చుకోగలిగారు. చూశారా ఆ మంత్రిగారి కుమారుని వివాహం జిల్లాకు ఎంతమేలు చేసిందో! ఆ వివాహోత్సవమే లేకుంటే యీ మంత్రులు హైదరాబాదు వదిలి వచ్చేవారా? తమ కాంగ్రెస్ ముఠా గొడవలు మూలబెట్టి క్షామప్రాంతాల పర్యటనకు దిగేవారా? మొత్తానికి ఆ తిరుపతి వివాహం మూలంగా యీ రాష్ట్రమంత్రుల, అధికారుల పర్యటనలు రాష్ట్ర ఖజానాపై కూడా కొంత ప్రభావాన్ని ప్రసరింపజేసి వుండాలి. అది వేరేసంగతి!

ముఖ్యమంత్రిగారు తిరుపతి వివాహం



చూసుకొని 7 తేది ఉదయం బయలుదేరి నాయుడుపేట – ఓజిలి – వెంకటాచలంల మీదుగా కావలి చేరుకున్నారు. ముందుగా జవ్వార్ భారతి థియేటర్ హాలులో ఏర్పాటు చేయబడిన ఖారీవిందు అనంతరం కావలి రహదారి బంగళాలో దాదాపు గంటసేపు కూర్చొని, మంత్రి చెంచురామానాయుడు, కలెక్టరు, జి. సి. కొండయ్య, జి. ప. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డిగారలను ప్రక్కన పెట్టుకొని ప్రజలనుండి మెమొరాండాలు స్వీకరించారు.

దాదాపు రెండుమూడువస్తాల కాగితాలకు సరిపోయే మెమొరాండాలు ప్రజల్నుండి పోగయ్యాయి. ఆ మెమొరాండాలన్నిండా క్షామంగోడేకదా! ఆ చెరువువని, యీకాల్వవనిఅంటూ కోర్కెలవర్షపుకన్నీటిబొట్లు ఆ మెమొరాండంకాగితాల్లో గుప్పించారు. వాటిల్నంతా స్వీకరించినతర్వాత, త్రొక్కిడిగా ప్రోగైన జనసమూహాన్ని వుద్దేశించి రెండు నిముషాలసేపు మాట్లాడారు ముఖ్యమంత్రి.

ఈకష్టకాలంలో ప్రజలు ధైర్యంకోల్పోకుండా వుండమనీ; ప్రభుత్వం 'చేతనైనంతవరకు' సాయపడి తీరుతుందనీ హామీనిచ్చారు. అంతే ఆతర్వాత వొకఅరగంట

—కొరవ 6 వ పేజీలో

# ప్రజలు కొంత భరిస్తేనే

# కనుపూరుకాల్వకు సత్వరమోక్షం!

## రైతులకు ఆశాభంగం కల్గించిన ముఖ్యమంత్రి ప్రకటన!

నత్తవూర్తిపై జనంతో కలిసి తిరిగి వస్తుంటే ఒక సామాన్యుడు అంటున్నాడు "సహాయం చేస్తాడని మనమనుకుంటే, తనమీద ఏమీ పెట్టుకోకుండా, మననెత్తినే వేసిపోయాడు"– అని! 7 తేది వుదయం వెంకటాచలం సభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి వుపన్యాసంపై ప్రజాభిప్రాయం అది!

సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథ రామరెడ్డి హైదరాబాదుకు వచుగెత్తి తిరుపతినుండి కావలికి పొయ్యేటప్పుడు వెంకటాచలంలో పదినిమిషాలాగి రైతాంగం మొరవిని పోవలసిందిగా చేసుకున్న ప్రార్థన నంగీకరించి, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు 7 తేది వుదయం వెంకటాచలంలో ఆగారు; అరగంటసేపు వుపన్యాసమిచ్చారు. ఎంతో వుత్సాహంతో ఆశతో పూళ్లూళ్లనుండి వచ్చిన రైతాంగం, ముఖ్యమంత్రి వుపన్యాసం విన్నతర్వాత నిరుత్సాహంతో నిరాశతో తిరిగిపోయింది.

సమితి అధ్యక్షుడు శ్రీ దశరథరామరెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతంచెప్తూ; సమితిలోని 53 గ్రామాలలో 45 నాజ్ డెల్టా గ్రామాలని; 53 పంచాయతీలలో నాలుగే నాలుగు గ్రామాలకు మాత్రం విద్యుచ్ఛక్తి సౌకర్యమున్నదని చెప్పారు. ఈ పేడు నాన్‌డెల్టా అంతా దుర్భిక్షంతో క్రుంగిపోయి వున్నదన్నారు. కనుపూరు కాల్వ పని పూర్తిగా నిల్చిపోయిందని; సంవత్సరానికి 40 లక్షల వంతున కేటాయిస్తేతప్ప 1970 కైనా ఈ పని పూర్తికాదని, ఆ మొత్తాన్ని కేటాయించ వలసిందని విజ్ఞప్తి చేసారు. వివిధ గ్రామాలకు చెందినవారు ఎన్నెన్నో నివేదికలు ముఖ్యమంత్రికి అందజేశారు. పదులు వందల మాలలతో ముఖ్యమంత్రిని గౌరవించారు. ముఖ్యమంత్రితోపాటు మంత్రి శ్రీ చెంచురామానాయుడుగారిని; శాసనసభ్యుడు శ్రీ వేమారెడ్డి వెంకురెడ్డి, శ్రీ ఆనం సంజీవరెడ్డిగారలను కూడా మాలాలంకృతులను చేశారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో పెక్కుచోట్ల భయంకరమైన పరిస్థితి ఏర్పడిందని, ఎంతవరకు సాధ్యమో అంత సహాయం చేయాలనే సంకల్పంతో బయలుదేరానని అన్నారు. నెల్లూరుజిల్లాలోని దర్శి పొదిలి ప్రాంతాలు, గుంటూరుజిల్లాలోని వినుకొండ పల్నాడుప్రాంతాలు రావణానుడు మార్పణకవుకట్నంయిచ్చినవని; ఆ ప్రాంతాలుచూస్తే ప్రతిఒక్కరి కండ్లవెంట నీళ్ళు వడతాయని ముఖ్యమంత్రి అన్నారు.

కనుపూరు కాల్వ విషయంచెప్తూ, త్వరగా పూర్తిచేయాలనే వుద్దేశ్యంతోనే మొదలుపెట్టామని, లేకుంటే మొదలుపెట్టి వుండమని అంటూ; కాల్వపని పూర్తి అయినప్పుడుదైనా ఎకరాకు రూ 200

—కొరవ 6 వ పేజీలో

### సోమశిల

## పరిస్థితులు బాగుంటే ఒకనెట్టు నెడతాం!

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి 7 తేది వుదయం వెంకటాచలం సభలో మాట్లాడుతూ – "1969లో ప్రారంభంకాబోయే నాల్గవ పంచవర్ష ప్రణాళికలో, పరిస్థితులు బాగుంటే సోమశిలనుకూడా ఒకనెట్టు నెట్టాలనే వుంది" అన్నారు.

అందరూ నెట్టి నెట్టి అలసిపొయ్యి కూర్చొన్నారు, ఇక బ్రహ్మానందరెడ్డిగారు మిగిలున్నారు!




# పి సి సి సమావేశం పిలుపు పేచీ–

## విద్యార్థుల ఆందోళన–ప్రభుత్వ అసమర్థత

ఇతర రాష్ట్రాల్లో ఏమో కాని మన రాష్ట్రంలోమాత్రం కాంగ్రెస్‌వాదుల ప్రవర్తన చిత్రంగా వుంటుంది. దీనికెప్పుడూ ఏదో తగాయిదా వివాదం కావాలి. రాజకీయవేత్తలంతా సాధారణంగా వివాదాలతోనే బ్రతుకుతారు; కొందరు రాజేస్తారు, మరికొందరు అట్టడుగుకుపోతారు. నిజమే కాని ఆంధ్ర కాంగ్రెస్‌వాదులకు వేరే వ్యాపకమంటూ లేదు – ఎంత చిన్న చిలిపి విషయమైనా తగాయిదా పడటంతప్ప.

లేకపోతే డిశంబరు 14 న జరుగనున్న రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం సమావేశంగూర్చి ఇంత రాద్ధాంతం జరగవలసిన అవసరమేమిటో అర్థంకాదు. అసంతృప్తివాదులు వాదిస్తున్నట్టు, నియమావళిప్రకారం ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరే ప్ర. కాం. సభ్యుల ఎన్నిక జరిగినతరువాత మొదటి సమావేశాన్ని జరిపించవలసి వుంటుంది. నిజమేకాని ప్ర. కాం. అధ్యక్షుడు నోటీసులు పంపినంతమాత్రాన జరిగే ఘోరమైన అనాచిత్యమేమిటో! పైగా డిశంబరు 14 న సమావేశం జరగడానికి పెదతల రంగారెడ్డిగారు తమ సుముఖత్వాన్ని వెల్లడించారట కూడా.

డిశంబరు 14 సమావేశంలో అ. భా. కాం. సంఘసభ్యుల ఎన్నికమాత్రమే జరుగుతుంది. తరువాత రాష్ట్రంలో ప్రస్తుతమున్న అనావృష్టి పరిస్థితులగూర్చి చర్చ జరుగుతుంది అని అధికారవర్గంవారంటు

—కొరవ 7 వ పేజీలో

### ముఖ్యమంత్రి "మునగానాం తేలానాం"!

"నాగార్జునసాగర్ మానెత్తిన పెద్దబండగా తయారైంది. ఇప్పటికి 130 కోట్లు పెట్టాం; ఇంక 130 కోట్లు పెట్టందేగాని పూర్తి గాదు. దీనికి సంవత్సరానికి వడ్డీయే 7 కోట్లు అవుతున్నది. దీనితో మాపని మునగానాం తేలానాంగా వుంది". అన్నారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి

చేపట్టింది పూర్తికాదు; అది పూర్తి అయితేగాని కొత్తది చేపట్టరు– మన ప్రణాళికలకు పట్టుకున్న దుర్గతి ఇది!

# ఎరువులలో దుమ్ము?

## కావలిలో మార్కెటింగు సొసైటీ గోడౌన్లకు వ్యవసాయశాఖాధికారి సీలు!

ఎరువులపేరుతో రైతులముఖాన దుమ్ము కొడుతున్నారా? ఇదేమి పొయ్యేకాలంరా నాయనా? మహా ఘనత వహించిన మార్కెటింగ్ సొసైటీవారి సరుకు, కావలి గోడౌన్లలోపడేసివున్న ఎరువుల బస్తాల్లో ఎరువుగాకుండా వొట్టి దుమ్ము దువ్వకలిపి కట్టబడివుందని పైనుంచి రహస్య వర్తమానం వచ్చినట్లున్నది.

కావలి అగ్రికల్చరల్ ఆఫీసరు శ్రీ నరసారెడ్డిగారు గోడవును తెరిపించి బస్తాలు చూస్తే అనుమానం ధృవపడినట్లేవుంది. దాదాపు 200 బస్తాలు యీబాపతువే కనబడ్డట్టున్నది. నాలుగు సాంపిల్స్ తీసుకొని గోడవునుకు 'డబుల్‌లాక్' వేసి సీలుచేసి పారేశారట. అందులో కొన్ని శాంపిల్స్ హైదరాబాదుకు పంపివున్నారట

అక్కడనుంది కెమికల్ టెస్టు ఫలితం వస్తేనేకాని అసలుబండారం బయటపడదు. అప్పుడే నెల్లూరు అగ్రికల్చరల్ ఆఫీసరు శ్రీ గోపాలకృష్ణమూర్తిగారికి వర్తమానంవస్తే ఆయనకూడా గుంటూరువస్తైరా గోడౌన్ల సరకును పరీక్షించి, అనుమానించిన

—కొరవ 6 వ పేజీలో

### కావలిలో చెవులు గింగురు పోబోతాయి!

వెంకటాచలంలో కనుపూరు కాల్వ ప్రసక్తి వచ్చినపుడు– "కావలిలో, కావలికాల్వకొరకు చెవులు గింగురులు పోయేట్లు అరవబోతారు: అదితప్పలేదు. అయితే...." అన్నారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

ఎల్లకాలం 'కాని'లు, 'అయితే'లతో సరిపోతున్నది: పనిఅయ్యేదెప్పుడు?

రామచంద్రపురం ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. No. 155 of 1966.

E. P. No. 234 of 1967.

మీసాల అప్పయ్యమ్మ —వాది.

వట్టూరి నాగరాజువగైరా—ప్రతివాదులు.

ఈ నెంబరు వారంటుమొత్తముకుగాను ప్రతివాదుల తాలూకు ఈ దిగువ షెడ్యూలుగా చూపిన యిస్తిహారు ఆస్తి యిస్తిహారు షరతులకు లోబడి పై కోర్టు యెదుట 9-1-68 తేది పగలు 11 గంటల లగాయతు, సాయంకాలము 5 గంటల వరకు వేలం వేయబడును. వలయువారు పాడుకొనవచ్చును. పాట షరతులు వాదితరపు అడ్వకేటుగారివద్దను - కోర్టుహెడ్డర్కు - cum డిప్యూటీనాజరుగారి వద్దను దొరకును.

షెడ్యూలు:-

తూర్పు గోదావరి డి॥ మండపేట సబు డి॥ మండపేట గ్రామంలో సైదర్లీ పేటలో హైరోడ్డుకు పడమరశ్రేణినివున్న మున్సిపల్ 14-వవార్డులో అసిస్మెంటు నెం. 4863 రు గల నివేశనస్థలం - బంగాళా - పెంకుటి యింటికి హద్దులు – కొలతలు:- [తూ] గ. 5 లు, 4-57 మీటర్లు రాజవీధి [ద] గ. 7 లు, 6-40 మీటర్లు వాదియింటికి, ప్రతివాదుల యింటికి వున్న వుమ్మడిగోడ [ప] గ. 5 లు, 4-57 మీటర్లు ప్రతివాదుల యింటికి - అడపా అదెమ్మయింటికి వున్న వుమ్మడిగోడ [వు] గ. 7 లు, 6-40 మీ॥ ప్రతివాదుల యింటికి - కుక్కల గనిరాజు యింటికివున్న వుమ్మడిగోడ. సదరు హద్దుల మధ్యస్థమైన నివేశనస్థలము. అందలి బంగాళా - పెంకుటియిల్లు - ద్వారబంధములు వగైరాలు సహా. వాది పేర, ప్రతివాదులు వ్రాసిన తనఖా బాకీకిలోబడి వాదీమ్మతు రూ. 10-00 లు, అమీనా కిమ్మతు రూ. 2500/- లు.

—కోట వెంకటరమణయ్య, డిక్రీహోల్డరు అడ్వకేటు.



రామచంద్రపురం ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Kakinada D. M. C.

O. S. 228/65. E. P. 298/66.

పాటునడి వీర్రాజు —వాది.

సాపిరెడ్డి సూర్యారావు —ప్రతివాది.

SALE PUBLICATION:-

పై నెంబరు డిక్రీప్రకారం వాదికి ప్రతివాదివల్ల రావలసిన డిక్రీసొమ్ములు రాబట్టుకొనుటకుగాను ప్రతివాది తాలూకు తూర్పుగోదావరిజిల్లా - రామచంద్రపురం తాలూకా, ద్రాక్షారామ సబు రిజిస్ట్రారులో చేరిన యరపోలవరం గ్రామం తాలూకు రివిజను సర్వే నెం. 35/18 రు పూరాయ 0-05 ట్లున్నూ, నెం. 35/19 రు పూరాయ 0-04 ట్లున్నూ అందలి నానా జాతి ఫలవృక్షములుసహా. పై కోర్టువారివల్ల 19-12-67 తేదిన పగలు 10-30 గం॥ లగాయతు యేలము వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

1-వ ఐటం:- వాది కిమ్మతు రూ. 200/-
అమీనాకిమ్మతు రూ. 200/-

2-వ ఐటం:- వాది కిమ్మతు రూ. 200/-
అమీనాకిమ్మతు రూ. 200/-

—M/s RAJU DINVAHI,
&
K. V. RAMACHANDRA MURTHY,
Advocates for D. H.



పసిరికలు - - కామెర్లు

భయపడవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు.
లంగరాయుడుపేట—నెల్లూరు.



# జమీన్ రైతు

శ్రీ ప్లవంగ మార్గశిర శుద్ధ సప్తమి శుక్రవారం 8-12-1967


## భయంకర పరిస్థితి

నెల్లూరు జిల్లాలో ఈవిడు నిజంగా భయంకర పరిస్థితే విర్పడింది. అనావృష్టి, దుర్భిక్షం ప్రతిసంవత్సరం కొద్దోగొప్పో వుండేదే. పంటలు పోవడం, శిస్తుమిన్హాలు కోరడం మామూలే. తిండికి కటకటపడడం, పొట్ట చేతబట్టుకొని పరప్రదేశాలకు పోవడం, త్రాగడానికికూడా నీళ్లు లేకుండడం, గడ్డిపోచలేక పశువులు అల్లాడడంకూడా మెట్ట తాలూకాల సహజ దృశ్యాలే. ఇన్ని సంవత్సరాల పరిస్థితి వేరు; ఈపటి పరిస్థితివేరు. ఇంత భయంకరంగా తమకు వూహ తెలిసినతర్వాత లేదని యాభై అరవై ఏళ్ల వయస్కులు చెప్తున్నారు.

వేసవిలో ఎప్పుడూ పరిస్థితి గడ్డుగానే వుండేది. ఒక గ్రామంలో గాకుంటే ఒకగ్రామంలోనైనా, ఒకపంటగాకుంటే మరోపంటయైనా, పూర్తిగాగాకుంటేకొద్దిపాటిగానైనా పండేది. మువ్పూటలాక పోయినా రోజుకొకపూటయైనా, పొట్ట నిండాకాకున్నా క్షుదార్తి చల్లారుటకైనా తిండివుండేది. ఈసంవత్సరం ఏమీలేదు; అంతా శూన్యం. ప్రకృతి చిన్నచూపు చూచింది, హతాశులను చేసింది. ఇప్పుడు మెట్టప్రాంతప్రజలకు ప్రభుత్వమే దిక్కు; పండినప్రాంతప్రజల ఔదార్యమే దిక్కు. ఈ అగ్నిపరీక్షనుండి వారిని కాపాడడం అందరి ధర్మం.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు క్షామప్రాంతాలలో పర్యటించవలసింది; ప్రజల హాహాకారాలను స్వయంగా వినవలసింది. కాని వారు అంత శ్రమ తీసుకోలేకపోయినా, క్షామపరిస్థితుల పరిశీలనకై ఒకరోజు కేటాయించి, జిల్లాలో కొన్నిచోట్లకైనావచ్చి, ప్రజలు ప్రజాప్రతినిధులు సావధానంగా చెప్పుకునే అవకాశం కల్గించి, తీసుకోవలసిన నివారణ చర్యల విషయంలో అధికార అనధికార ముఖ్యులతో చర్చించగలగడమైనా సంతోషించదగినదే. వారునిన్నరావలిలో నివేదికలు స్వీకరించారు; రాయబారాలు విన్నారు. రాత్రి కందుకూరులో దీర్ఘకాలాన్ని యీ కరువు పరిస్థితుల అవగాహనకు, సహాయ కార్యక్రమాల పరిశీలనకు వినియోగించారు. ఇంతేగాక, గూడూరు తాలూకా ఓజిలిలో, నెల్లూరు తాలూకా వెంకటాచలంలోకూడా ఆగి ఆయా ప్రాంతాల పరిస్థితులనుకూడా తెలుసుకున్నారు. ఈమాత్రమైనా శ్రద్ధ తీసుకున్నందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారిని అభినందిస్తున్నాము.

ముఖ్యమంత్రి ప్రతిచోటా ఎంతో సానుభూతిని ప్రదర్శిస్తూ మాట్లాడారు. ఎంతవరకు సాధ్యమో అంతవరకు తప్పక సాయపడగలమని చెప్పారు. ఇది మామూలుగా చెప్పే పూకదంపుడు మాట కారాదదని మా విజ్ఞప్తి. ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులులేవని చెప్పము. అప్పుగాని, అడుక్కుతినిగాని ప్రజలను ఆదుకోవలసిన ఆవశ్యకతయుమనిమాత్రం గుర్తుచేస్తున్నాము. దర్శి, పొదిలి, కనిగిరి, ఉదయగిరి, కావలి, కందుకూరు తాలూకాలేకాదు; మిగిలిన తాలూకాలలో కూడా పంటలుపోయి ఆందోళనలోవున్న ప్రతిగ్రామాన్ని ఆదరించడం అవసరం. క్షామప్రాంతంగా ప్రకటించడానికి, క్షామనివారణ చర్యలు తీసుకోడానికి ప్రభుత్వానికి పాతపద్ధతులు, పాత నిబంధనలు మార్గదర్శకం కారాదు; నూతనపరిస్థితులకు అనుగుణంగా, నూతన దృక్పథం ప్రదర్శితం కావాలె.

శిస్తులు ముజరాయిప్పమని, ఋణాలవసూళ్లు వాయిదా వేయమని తరచూకోరుతుంటారు. ఇదంతా రాజకీయవాదుల ఆగడాలని అనుకుంటుండేవాళ్లము. కాని ఈ సంవత్సరం శిస్తు అప్పుల వసూళ్ళు ఆనకపోయినా కట్టగలిగే స్థితిలో ఎవ్వరూ వున్నట్లు కనపడదు. భూమి పుట్ర, గొడ్డు గోద, చెంబు కంచం వేలం వేసుకుంటున్నా గ్రుడ్లప్పగించి చూస్తూ వుండవలసిన నిస్సహాయతేగాని, అప్పు సప్పు కూడా పుట్టదు. అందువల్లనే పేదవాడిగావడమేకాదు, తిండికి పశుగ్రాసానికి, తిరుగా వ్యవసాయానికి కొత్తగా ఋణాలు మంజూరు చేయవలసిందిగా ప్రార్థిస్తున్నారు. పనులు కల్పించవలసిన అవసరం వున్నది; ఇందులో ఇరిగేషనుపనులకు ప్రాధాన్యమివ్వడం, నిల్చిపోయివున్న స్కీములను అమలుపరచడంకూడా అవసరం. దీనితోపాటు విద్యుచ్ఛక్తి పథకాలకుకూడా అధిక ప్రాధాన్యమివ్వవలసి వుంటుంది. తిండిగింజల ధరలు, ఇతర నిత్యజీవితావసర వస్తువులధరలు అందుబాటులోనే లేకుండాపున్నాయి. క్షామప్రాంతప్రజలు ఈ ధరల్లో వస్తువులుకొని తినలేరు. బియ్యంకాని, లేక ఇతర ఆహార ధాన్యాలు కాని సబ్సిడీ ధరలకు సరఫరా చేయడమేకాక; ఇతర వస్తువులుకూడా అందుబాటు అగునట్లు చూడాలె. ఇది జరగకుంటే ఎంతపని కల్పించినా బ్రతుకు భారమే అవుతుంది. గంజికేంద్రాలకంటేకూడా, ఈ సహాయం అవసరమని మా అభిప్రాయం. క్షామనివారణ చర్యలవిషయంలోను, సహాయ కార్యక్రమాల విషయంలోను ఆంధ్ర ప్రభుత్వం వెనుక ముందు చూడదనే ఆశిస్తాము.

ఇప్పుడు క్షామానికి గురియైనప్రాంతాలు శాశ్వత దుర్భిక్షప్రాంతాలే. అవి ఆ దుస్థితినుండి బయటపడుటకు శాశ్వత చర్యలు తీసుకోవడం అవసరం. ఒక ప్రణాళికను రచించి, తదనుగుణంగా నిలుపకుండా ఈ అభివృద్ధికృషి జరగాలె. దుస్థితికోవున్న ప్రజలపట్ల ప్రజా ప్రభుత్వ కనీసధర్మమిది.

### నాగార్జునసాగర్ మొదటిదశ

జిల్లాలో ఏర్పడిన యీ దుర్భరక్షామపరిస్థితి దృష్ట్యా, నన్నజనానికి కరువుపనులు కల్పించేవిషయమై ఏదో తాత్కాలికమైన పనుల పేరుతో కళ్ళనీళ్ళు తుడిచి దుబారు చేసేదానికన్నా; నాగార్జునసాగర్ కాల్వ- మొదటి దశలోనే- దర్శితాలూకావరకు వస్తుంది కాబట్టి, ఆ కాల్వ త్రవ్వకం పనిని వెంటనే జరిపిస్తే అటు పేదప్రజలకు పని కల్పించి ఆదుకొన్నట్లూ అవుతుంది, ఇటు వొక శాశ్వత ప్రాజక్టుపని జరిగినట్లవుతుందని రావిపాటి మహానంద, దిరిశాల రమణారెడ్డి ప్రభృతులు సూచించారు. మంచి సూచన.

## ఈ వారం విశేషాలు

### లోక్‌సభలో మంటలు

చలికాలపు సమావేశంకదూ; అందుకోసం చలిమంట వేసుకున్నట్లుగావుంది! అధికారభాషా చట్ట సవరణబిల్లుపై పార్లమెంటులో చర్చ ప్రారంభమయ్యేముందుగా వొక జనసంఘ సభ్యుడు- అంటే హిందీ దురభిమానసభ్యుడు- ఆయనపేరు హుకుంచంద్ కచ్వాయ్‌గారు నిండు లోక్‌సభలో అధికారభాషాచట్టం సవరణబిల్లు ప్రతికి నిప్పంటించి మండుతున్న కాగితాలకట్టను చేతులతోపట్టుకొని నిలబడ్డాడు- బిల్లుకు నిరసనగా. జనసంఘం పార్లమెంటు నాయకుడు శ్రీ వాజ్‌పాయ్‌లేచి క్షమాపణ చెప్పాడనుకోండి; అది వేరే సంగతి. మన ప్రజాస్వామ్యం రానురాను వొక ప్రహసనంగా అయిపోతున్నదా?

### "హిందీ సైనికులు"

ఢిల్లీలో, ఉత్తరప్రదేశ్‌లోనే కాదు దాదాపు ఉత్తర భారతంలో అంతా హిందీ 'సైనికులు' బయలుదేరారు. ఇంగ్లీషుభాషపట్ల వీళ్లకు పట్టరానంత విద్వేషం. హిందీపట్ల విపరీతమైన దురభిమానం. వీళ్లంతా గత 28 తేది నుంచీ అధికార భాషాచట్టం బిల్లుకువ్యతిరేకంగా వుద్యమం లేవనెత్తారు; నానా హంగామాచేస్తూ ఆందోళనలు, అల్లర్లకుదిగారు; ఇంగ్లీషు సైనుబోర్డులను దగ్ధంచేసిపారేస్తున్నారు. పాఠశాలలు, కాలేజీల విద్యార్థుల క్లాసులు మానేసి యీ హిందీ పిచ్చిలోపడి తిరుగుతున్నారు. పోలిస్ లాఠీచార్జిలు, నిషేధాజ్ఞలు, కాల్పులు ఎంతకాలం అదుపులో పెట్టగలవు పిచ్చి? ఈ అల్లర్లు క్రమంగా మధ్యప్రదేశ్, బీహార్‌లకుకూడా వ్యాపించే సూచనలు పొడసూపుతున్నాయి. ఒక ప్రక్క హిందీవాళ్ళు ఇంగ్లీషును తుడిచిపెట్టిపారేయాలని; ఇంకోప్రక్క దక్షిణాదిలోని మద్రాసువారు ఇంగ్లీషును భద్రంగా వుంచాలని సిగపట్లకుదిగితే యింకేంకాను? ఈ ఉత్తరాది అల్లర్లకు ప్రతిగా దక్షిణాదిలో హిందీ వ్యతిరేకాందోళన ప్రారంభమైతే యిక దేశం ఏంకాను? ఏమిటీ వెర్రితలలు? దేశాన్ని పీడిస్తున్న అనేక ఇతర ముఖ్య సమస్యలు వుండగా యీ భాషావిషయంకూడా వొక ప్రధాన సమస్యగా అయిపోతే ఎట్లా?

### కరెన్సీనోట్ల భాషాభేషజం

ఇకమీదట కరెన్సీ నోట్లమీద కూడా ప్రధానంగా హిందీఅక్షరాలు; వాటికిందనే ఇంగ్లీషుకూడా వుంటాయని మొరార్జీ గారు బయటపెట్టారు. మంచిదే, ఏ భాషాప్రాంతంలో చెలామణీయ్యే కరెన్సీ నోట్లు ఆయాభాషల్లో ముద్రించే ఏర్పాటు కూడా క్రమంగా చేస్తారేమో చూద్దాం. మొత్తానికి కరెన్సీనోట్లమీద కూడా యీ విధంగా క్షణక్షణం మార్పులు చేయడంవల్ల దొంగనోట్లు ముద్రించే వారికి యిబ్బందిగానే వుండవచ్చు.

### "లూపు" సెలవు

పూర్వం మన స్త్రీలకు కుంకుమధారణ వొక అలంకారంగా, అవసరంగా వుంటుండేది; ఇకమీద లూప్‌ధారణ అనేది మన స్త్రీలకు వొకగర్వపాయమైన సంకేతంగా వుండబోయేట్లున్నది. 'లూపు' అమర్చుకున్నరోజున కేంద్ర ప్రభుత్వోద్యోగినులకు 'ప్రత్యేక క్యాజువల్ లీవు' యిస్తారట. రాష్ట్ర ప్రభుత్వోద్యోగినులకు కూడా యీ ప్రత్యేక లీవు సౌకర్యం వుండాలని రాష్ట్రోద్యోగులు వొక ఉద్యమం లేవదీయవచ్చు.



కాంగ్రెస్ అధ్యక్షతకు కామరాజ్ వారసుడుకాబోతున్న శ్రీ నిజలింగప్ప

అప్పుడు రాష్ట్రప్రభుత్వాలు కూడా ఆ లీవు గ్రాంటుచేసేరోజు రావచ్చు. కుటుంబ నియంత్రణకూ జై!

### మణిపూర్ ముసలం

కాంగ్రెస్కూ 32 మంది శాసన సభ్యులు మాత్రమే వున్న మణిపూర్ అసెంబ్లీలో యీఆరునెలల్లో ఎన్నిగొడవలువిర్పడ్డాయి? ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వుండింది. తర్వాత అదిపడిపోయి యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వం గద్దెకెక్కింది. ఇప్పుడు అది పడిపోయి మళ్ళీ కాంగ్రెస్ లయ్యా కొయిరాంగ్ సింగ్ ప్రభుత్వం విర్పడేటట్లుంది. కాంగ్రెస్‌లోకి మళ్లీ కొంతమంది సభ్యులొచ్చి చేరారట. దానితో కాంగ్రెస్ బలం 18 మందికి పెరిగిందట. కడకు యీ కప్పలతక్కెడ వ్యవహారంతో మణిపూర్ హర్యానా శ్రేణిలోకి చేరుతుందా అనిపిస్తుంది!

### కాంగ్రెస్ అధ్యక్షత

అ. భా. కాంగ్రెస్ అధ్యక్షుడుగా కడకు మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప గారే ఖాయం అయ్యారు. ఎస్. కె. పాటిల్, మోహన్ ధారియా, నందా గారలంతా పోటీనుంచి విరమించుకొన్నారు. నిజలింగప్పస్థానే మైసూరు కొత్త ముఖ్యమంత్రిని వెతుక్కోవల్సి వుంటుంది; మైసూరు కాంగ్రెస్‌పార్టీలో కొత్తగొడవలు, కొత్తముఖాలు తలెత్తవుగదా! వచ్చే జనవరి నుంచి నిజలింగప్ప మకాం ఢిల్లీ కాబోతున్నది.

### హుమాయూన్ కబీర్

నిన్నగాక మొన్న విర్పడ్డ నానా గోత్రీకుల పార్టీ భారతీయ క్రాంతిదళం నుంచి 'బెంగాల్ మాజీ కాంగ్రెస్' నాయకుడు హుమయూన్ కబీర్‌ను తొలగించి పారేసినట్లు అధ్యక్షుడు మహామాయ ప్రసాద్ సిన్హా గారు ప్రకటించారు. బెంగాల్‌లో అజయ్‌ముకర్జీ ఫ్రంటు ప్రభుత్వం పతనానికి హుమయూన్ కబీర్ గోతులు తవ్వినాడని యీ చర్య తీసుకున్నారట! మొన్నటి ఇండోర్ సమావేశంలో యీ హుమాయూన్ కబీర్‌గారే- యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వాల పతనానికి క్రాంతిదళం సభ్యులెవరూ గోతులు త్రవ్వకూడదని వొక తీర్మానం పెట్టాడట. ఇప్పుడు ఆయనే అందుకు బలిచేశాడుమరి.

### బీహార్ గవర్నరు

గవర్నర్ల నియామకం వొక పెద్ద పెడదై కూర్చున్నది. బీహార్ గవర్నరుగా అనంతశయనం అయ్యంగార్ పదవీ విరమణ అనంతరం కేంద్రం సత్యానందకసుంగోను బీహార్ గవర్నరుగా నియమించినందుకు— బీహారు ముఖ్యమంత్రి

—కొరవ 7 వ పేజీలో

# లోకవృత్తం

లోకసంచారి

## * మనం దూకుడుతోకూడిన రక్షణ విధానాన్ని అనుసరించడం అవసరం
## * ప్రధాని రష్యా విప్లవవార్షికోత్సవానికి హాజరైనందుకు బహూకృతి!
## * అమెరికా మనతిట్లన్నిటినీ దీవెనలుగా భావించి ఆహారం పంపుతూనేవున్నది!
## * ఫ్రెంచినియంత ఆఖరువెలుగు

చెరవకురా, చెడెదవు!

అంతే జరిగింది చైనా కు. రాకెటు అతరులపై విసరడానికై చేసింది. వాటి ప్రయోగశాల హరా-దూ-తూ (టింగాయ్ ప్రాంతంలో), ప్రయోగంలో కథ అడ్డం తిరిగింది. కర్మాగారాలు అపాయానికి గురి యైనవి.

నాథూలావద్ద అదేజరిగింది. భారతీయులను కాల్చబోతే చైనా సైనికులూ మృత్యువాతబడినారు. భారతీయులు జవాబుచెప్పేసరికి,వుక్కిరిబిక్కిరైన చైనాదళాలు బినుగుజెంది, తమ కోపాన్ని తమ బిడిదిలోని మావో పోస్టర్లమీద, చిత్రాలమీద ప్రదర్శించారు. అధికార్లు ఆ దళాలను మరలించి, కొత్తబృందాలను పంపించారు.

భారతీయుల బలప్రదర్శనంతో సిక్కింలో ధైర్యం వచ్చింది. నేపాళంలో భూటాన్లో చైనావేసిన పన్నుగడలిక సాగవు.

ఈ లోకం శక్తిని ఆరాధిస్తుంది. మన శక్తి పెరిగినకొలదీ చైనా అంటే భయం పోతుంది. మన పై అభిమానం పెరుగుతుంది.

12,000 చదరపుమైళ్లు-మనప్రాంతం-చైనా అధీనంలో యింకావున్నది. చేతులారా టిబెట్ అర్పణజేసి నాథులావంటి ఘటనలు కొనితెచ్చుకున్నాము.

ఇక ఆ పర్వత శిఖరాన, ఎదటివారి దెబ్బకై, కాచుకుని కూర్చోవడం పిచ్చిపని. మనకు వీలైన దారులలో ఎదటివారికి తిప్పలు పెట్టక తప్పదు. పాకిస్తాన్‌తో జరిగిన మనయుద్ధంలో దీనఫలితం తేలింది.

అందువలన మనం ఇకమీద aggressive defence దూకుడుతోకూడిన రక్షణ విధానాన్ని అనుసరించడం అవసరమని విషయజ్ఞులు అంచనావేస్తున్నారు.

* * *

అది విరోధంగావుండే చైనాతో మన వ్యవహారం. ఇక స్నేహంగావుండే రష్యా ఏమంటుందో విన్నారా?

రేడియో ప్రసారాలలో, పత్రికలలో మన నాయకులనేకులను దూషిస్తూ, ఒక విధంగా మన కేంద్రప్రభుత్వపు పరువు-ప్రతిష్ఠలను మంటగలుపుతూ రష్యన్లు వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

ఇది మన ప్రధాని రష్యాకిప్లవ యాభైవ వార్షికోత్సవానికి హాజరైనందుకు బహూకృతి కాబోలు!

—కొరవ 12 వ పేజీలో

## విమానంలో హోటల్!



రోడ్డుకడ్డంగావున్న ఈ విమానం చెడిపోయి నిల్చిందిగాదు. హాంబర్గ్ నగరమధ్యంలో ఒక పాత విమానాన్ని కొనుక్కొని ఒక హోటల్ యజమాని ఒక హోటల్ పెట్టి నడుపుతున్నారట. ఆ నగరంలో ఇదొక ఆకర్షణ!

## లోహియా-4

# దేశంలో ద్వంద్వనీతి-ఏకలక్ష్య సంస్థా నిర్మాణం

తలపు వేరు, మన పలుకువేరు. ఇందువలన మన నిత్యజీవనంలో, సామాజిక దృక్పథంలో, రాజకీయ రంగంలో విచిత్రమైన ద్వంద్వనీతి ఏర్పడినది. ఈ దురవస్థను మనం ఏ విధంగా తొలగించగలం? దీంపై ఎటువంటి దండయాత్రకు మనం పూనుకోవలెను? ఇందువిషయమై డాక్టర్ లోహియా హెచ్చరిక విందాం:

ఇప్పటి దుస్థితిపై దండెత్తేదెల్లా? శక్తివంతమైన ఒక కొత్తపార్టీని పుట్టించే సమయం ఇంకారాలేదు. ఇప్పుడున్న పార్టీలు ఒంటరిగా దేశ పునర్నిర్మాణం చేయగలవని మాకు విశ్వాసంలేదు. పోనీ, కనీసం, ఈ పక్షాల బలహీనమైన కలయిక సైతం కానరాదు. ఇందువలన శాశ్వతమైన పని ఏమి కాదనుకోండి, అద్భుతమైన చర్య ఏదీ సాధ్యంకాదనుకోండి, కాకున్నా కేంద్రంలోకూడా కాంగ్రెస్ పార్టీని బయటికి నెట్టివేయవచ్చుననే నమ్మకం, ఆశాభావం కలుగుతుంది. అట్టి కలయిక లేనపుడు ఒకేమార్గం కన్పిస్తున్నది.

ప్రజలిక ఏక-లక్ష్య- సంస్థా నిర్మాణాలకు పూనుకోవలెను. వాటిలోకి ప్రతి ఒక్కరూ రావచ్చును. ఏ ఒక్కపార్టీ ప్రత్యేకంగా వాటిని శాసించదు. ఇప్పటి పార్టీలకు చెందనివారే ముఖ్యంగా వాటిలో నాయకత్వం వహించవలెను. ఆ లక్ష్యాన్ని అంగీకరించే పార్టీలవారే అధికంగా వాటిలో నేతృత్వం వహిస్తారు.

—కొరవ 11 వ పేజీలో

# నిజలింగప్పా! నీ 'సిండికేట్' సోదరుని హితవును పాటించగలవా?

ధర్మ సంకటంలో ధర్మభీరుడే సరియైన మార్గావలంబి. అందులో సంశయం లేదు.

సంకట సమయంలో తనకూ, ఇతరులకూ మరింత సంకటం కొనితెచ్చుకోవడం అధర్మభీరుని కార్యం.

ఎటువంటి సంకట స్థితిలోనైనా 'ఒరులేయవి యొనరించిన....' వంటిది పరమ ధర్మ పరాయణుని పథం.


వారం వారం

ఈ ప్రభ

పశ్చిమ బంగాళంలో ఈ మూడు శక్తులు ముమ్మూర్తులా ప్రకాశించినవి!


* * *

ఏదో ఒక దోషం వెతకవలెననే ఆసక్తి కొందరిలో మెండు. కావున ప్రెసిడెంట్ పాలననే ధర్మభీరుడు ప్రవేశపెట్టివుంటే ప్రశంసనీయంగా వుండేదని వీరి వ్యాఖ్య.

నిజంగా అతడావనే చేసివుంటే వీరేమనే వారండీ? ప్రజాస్వామికానికి వెన్నుపోటు పొడిచినాడని అనరా?

ధర్మభీరుడు న్యధర్మ పరాయణుడు. అటువంటివారు దేశాభిమానులేకాని కాంగ్రెస్ అభిమానులు కారు. నందూలాల్ త్రివేదీ, జనరల్ చౌదరీ- ఇటువంటివారెన్నడూ ఒక పక్షాన్ని అభిమానించరు. రాజ్యాంగాన్నే వారభిమానించేది. ఇందులో ఎవరికి ఎట్టి కోపతాపాలొచ్చినా వారు లక్ష్యపెట్టరు. ఇదంతా ధర్మభీరులబృందం.

అధర్మభీరుడై నడిచినవ్యక్తి ప్రజా ప్రతినిధులకు రక్షణ నివ్వడానికి నిరాకరించి తన రక్షణకై పాంధేయపడవలసి వచ్చింది.

ఒక వ్యక్తి చేసిన అపరాధానికి శిక్ష ఆ అపరాధాన్నే వానిపై చేయడం కాదనే ఇంగితజ్ఞానాన్ని ధర్మజ్ఞానం ప్రపుల్లమైన మానవుడు ప్రదర్శించాడు.

* * *

ఆ విచిత్ర దృశ్యముల గుణపాఠం ఏమిటి? భారత రాజకీయ భవిష్యద్దర్శనం ఎటువంటిది?

దీర్ఘదర్శియైన పాఠ్యజ్ఞుడొకడు లోగడనే

—కొరవ 12 వ పేజీలో


## డిసెంబరు నెల వచ్చింది! ఇప్పుడే మీ రేడియోకు కొత్త లైసెన్సు పొందండి

★ పోస్టాఫీసులో జనసమ్మర్ధము లేనప్పుడే మీ పని ముగించుకోండి.

★ జనవరి ఆఖరిదాకా ఆలస్యం చెయ్యకండి ఆ తర్వాత అదనపుడబ్బు చెల్లించవలసివస్తుంది

మూడేళ్ళనుండి అయిదేళ్ళవరకు ఒకేసారి లైసెన్సు పొందారంటే, మీరు చెల్లించవలసిన డబ్బులో తగ్గింపు వుంటుంది.

మీరు కొత్తవూరికి బదిలీఅయివుంటే, యిప్పుడే మీ లైసెన్సును మార్చుకొని కొత్తలైసెన్సు సకాలములో పొందండి

భారత తంతి తపాలా శాఖ

DAVP 67-325.



THE CANARA BANKING CORPORATION LIMITED

( Estd : : 1906 )

Regd. office : UDIPI. Adm. office : MANGALORE.

## "MY BANK"

It is better to give away than to lend, and it is about the same that costs.

In matters concerning money NEVER BE A BORROWER NOR A LENDER—

Evidently the best course is to be a bank depositor.

**When you are a bank Depositor**

* Your money is always behind steel-bars.
* Your money is insured at our cost.
* Interest rates on deposits do not fluctuate.
* Your money instantly repaid in whole or in parts when-ever you ask.
* For safety and security, be a depositor - do not carry cash - make payments through bank cheques.

But, especially if you love instant, accurate banking transactions and services come to us—That is how every body calls, The Corporation Bank.

"MY BANK"

**Our Nellore Office:**

Lal Bungalow, 16/526, Kasikala Agraharam, Trunk Road—NELLORE.

**—K. Ramadas Nayak,**
General Manager.




# జనవాణి

## లైట్లు, దొంగలు, ట్రాఫిక్

పెన్నానదిబ్రిడ్జిమీద వాలుగు మాసాల క్రితం బాలు వొక దఱనుదాకా ట్యూబు లైట్లువేశారు; అ ది ము మా రు వొక నెల రోజులు వెలిగాయో లేదో మూడునెల్లనుండి మూలబడి వెగడంలేదు. రాత్రివేళల్లో యీ 2500 అడుగుల పొడవు బ్రిడ్జిమీద లైట్లు లేకపోవడంతో దిన్న పెద్ద రాక పోకలకు ఇబ్బందిగావుంటున్నది. ప్రక్క మ నిషి ని గుర్తు ప ట్టడానికికూడా కష్టంగావుంది. ఎదు రు గా వ చ్చే కార్లు, లారీలలైట్లకు కళ్లు చెదిరిపోతున్నవి. అది కార్లు యివ్వబిడైనా గమనిందారో లేదో. గమనిందకపోతే, యివ్వడైనా లైట్లు వెలి గించే ఏర్పాటుచేసి బ్రిడ్జి మీద దీనిని పారద్రోలాలని కోరుతున్నాను.

పెన్నబ్రిడ్జి అవతల నెల్లూరు బిట్ 2 వెంకటేశ్వరపురంలో యిదివరకు పొలిస్ గస్తీ తిరిగేవారు. ఇవ్వుడేం వచ్చివడిందో కాని పొలిస్ తిరగడంమానేశారు. దొంగల బాధ ఎక్కువగానే వుంటున్నది. పొలిస్ గస్తీ మళ్ళీవుంటే బాగుంటుంది.

బ్రిడ్జికి అవతల కోవూరు బైపాస్‌రోడ్డు మీద రాత్రిఎనవళ్ల ట్రాఫిక్ తాస్తిగావుంది. రాత్రిళ్ళు అ దారినపోయే దూలాబండ్లకు, సైకిళ్ళకు లైట్లు లేకపోవడంవల్ల దిన్నదిన్న యా క్సి డెం ట్లు బాల జరుగుతున్నవి. ట్రాఫిక్ పొలిస్ తగు సిబ్బంది తగిన యేర్పాట్లు చేయడం అవసరం.

—జి. రామదాస్‌నాయుడు
వెంకటేశ్వరపురం

(చిరి న ల వో మందిదే. పెన్న బ్రిడ్డి మీద లైట్లు అవసరమే. అలైట్లు రాకపోకల సౌకర్యానికే గాకుండా, అందానికికూడా దోవదకరంగానే వుంటాయి. కాని వేసిన లైట్లు వేసినట్లు దొంగిలించుకపోతూనో, పగలగొడుతూనో వుంటే, ఎ న్ని సా ర్లు వేస్తారు? వేసీ వేసి వ్యయోజనం? అ లైట్లు మన సొత్తు అని, వాటిని కాపాడుకోవడం మన ధ ర్మ మ ని వ్యజలందరూ భావిస్తే తప్ప, అధికార్లు ఏమీ చేయలేరు. బ్రిడ్డి నిర్మించినవ్వుడు ఒకసారి వేశారు, మళ్ళీ వేశారు, మళ్ళీవేశారు. ఎన్నిసార్లు వేసినా ఏమి? అందువల్ల ప్రజలదృష్టిలో, ప్రజల మనస్తత్వంలో మార్పు వచ్చేవరకు పరిస్థితులు ఇంతే. అ మా ర్పు కు అందరం ప్రయత్నిందాలె. —సం.)

## కోవూరులో ఒన్-వే- ట్రాఫిక్

ఇన్నాళ్లకు కోవూరులో కూడా ఒన్-వే ట్రాఫిక్ ప్రవేశపెట్టారు. దీని వుణ్యాంగా

—కొరవ 11 వ పేజీలో

ఒక ఉపాధ్యాయుని సలహాలు

# పాఠశాలలలో తెలుగుకు ప్రాముఖ్యమివ్వాలె!

ఒక అధ్యాపకుడు తన అధికారివద్దకు వెళ్ళి అడిగాడట:-

"అయ్యా! నేను ఎస్. ఎస్. ఎల్. సి. వరకే చదువుకున్నాను. ఎస్.ఎస్ ఎల్.సి. విద్యార్థులకు తెలుగు చె వ్ప మని వంపు తున్నారు.నేనుచెప్పలేను"అని వినయంగా, నటావుగా, తెలుగుదనం వుట్టివడేటట్లు చెప్పుకున్నాడట.

"అయ్యా మాస్టారూ! మీకు వుద్యోగం కావాలంటే ఎలాగో మీతంటాలు (గైడులు చూడండి) మీరు వడండి. ఉ ద్యో గం వద్దనుకుంటే నేను చెప్పగలిగిందిలేదు" అని అ అధికారి వున్న యదార్థవరిస్థితిని వివరిందాడట.

న్యూలంగాచూస్తే తెలుగు విద్యాబోధన యిలా తగలబడిందినేడు.

దీనికి బాధ్యులెవరు?

తెలుగు అధ్యావకులు కావలసినంత మందిలేరని ప్రభుత్వము గోలపెడుతుంది. అందువలన అనర్హులైన (Un-qualified) తెలుగువండితులుగా ఎస్. ఎస్. ఎల్. సి. అయినవారిని తీసికొవలసివస్తుంది. వారు అ స్ని న ట్ట క్షు లు చెప్పగలరేమోగాని మాతృభాష తెలుగు చెప్పవలసినవ్పే సరికి వారికి గొంతువట్టుకొంటుంది. గ్రామరు చెప్పలేక, కఠినపదాలకు అర్థం తెలియక, చెపితే పిల్లలు శుద్ధంగా వినక తికమకవడతారు. మరి తెలుగు మాస్టార్లు అంటే అంతలాలను విద్యార్థులకు.

తెలుగును బోధవాభాషగా, వ్యవహార భాషగా, అధికారిభాషగా చేస్తున్నామని అంధ్రరాష్ట్రం వచ్చినరోజునుండీ చెప్తూ, నిద్రిస్తూ బుకాయిస్తున్నారు పాలకులు.

ఈ విద్యార్థులవిషయం చూస్తామంటే- కాను మాట్లాడేవ్పుడు అర్థమున్న దాక్యాలే మాట్లాడతాడు.కాగితంమీదపెట్టేనరికివయ్యా రంవస్తుంది. గ్రాంథికం అమోరిందాలిగా మరి. అందుకని అస్సి తప్పులే వ్రాస్తాడు. చదివేభాష ఒకటి, వ్రాసేభాష ఒ క టి, మాట్లాడేభాష ఇంకొకటి.ఎస్.ఎస్.ఎల్.సి. చదివినవాడు కనీసం 7-వ తరగతికికూడా బోధించలేకున్నాడు. అ న లు తెలుగును కాను శ్రద్ధగా చదివుంటేగా!

పూర్వం 5 తరగతి అయ్యేనరికి తెలుగులో కొంతప్రవేశం సంపాదించుకొనే వారు. కనీసం రెండు శతకాలైనా నోటికి వచ్చివుండేవి. ఇవ్వుడు పట్టుమని వది వద్యాలుకూడారావు, సరిగా తెలుగు ఉచ్చరించలేరు, చదివేందుకు నోరు తిరిగితే కదా! ఈ వరిస్థితి మారాలంటే.....

## పాఠశాలవిద్యలో మార్పు

5 వ తరగతివరకువున్న వబ్జక్టులు తగ్గించాలి. తెలుగు, లెక్కలు, ఐనరల్ నాలెడ్జ్ (దీనికింకేదైనా పేరుపెట్టండి) మూడు వబ్జక్టులుపెట్టి, తెలుగు బోధనపైననే దృష్టి వుంచి, దాని ప్రాధాన్యతను పెంచాలి. తెలుగు వాచకాలలో మంచి కథలుండేట్లు చూడాలి. ఐదవతరగతి అయ్యేనరికి మూడు శతకాలు అప్పగించడం వచ్చివుండాలి. సంవత్సరానికొకటి లెక్కను, సరళమైన శతకాలను మూడవతరగతినుండి వ్యవేశ పెట్టాలి. మనకున్న శతక వాఙ్మయం అపారం. నీతి, భక్తి వద్యాలన్నిటినీ, అన్ని శతకాలనుండి క్రోడీకరించి, వాలుగైదు శతకాలుగా వ్రచురించాలి. వాటి అర్థ తాత్పర్యాలతో పిల్లలచేతికందితే చక్కగా చదివి అర్థం చేసుకోను వీలు టుంది.

మూడవ తరగతినుండి ఇ గ్లీషు, ఆ తరువాత హిందీ నేర్పనవసరంలేదు. ఇంటగెలిచి రచ్చగెలవాలి. మనభాషలో ప్రావీణ్యత సంపాదించిన తరువాత ఇతర భాషలు సులభంగా నేర్చుకోవచ్చు. నాలుగైదు తరగతులలో తెలుగులో వ్యాసాలు వ్రాయడం అలవాటు చేయించాలి. వ్రాసిన వాక్యాలు అర్థవంతంగా ఉన్నాయా అని చూడాలిగాని, గ్రాంథికంలోనేవ్యాకరాలేదా అని చూడకూడదు.

ఇతర భాషలు ఆ దిన్నవయసులోనే నేర్చుకొనిచే విద్యార్థుల వికాగ్రతభంగం కలుకుతుంది. వారిదృష్టి తెలుగుమీదనే వుండాలి.

అరవ తరగతి వచ్చేనరికి శత కా లు కాక, సీకరశతలున్న దిన్నదిన్న సరళవద్య కావ్యాలను వ్యవేశ పెట్టాలి. రెండు మంచి నవలలు (ఉపవాచకముగా), వాచకమును బోధించాలి.

## ఉపవాచకాలు

గ్రా:థికభాషను వదలి, కృతకంగా శేకుండా, సహజంగా వ్యాసియున్న నవలలనే ఉపవాచకాలుగా వుండాలి. ఉప వాచకం చదవడంవలన ఇంకా అబ్బాంబి వున్నకాలు చదవాలనే వుత్సాహాన్ని కలిగించాలిగాని, ఉపవాచకానికికూడా గైడు చదవాల్సిన ఖర్మ పట్టించకూడదు. కర గతులకోసం వ్యాయించకుండా, వ్యాసిన నవలలో చ క్క బి వా టి ని ఎన్నిక చేసి పెట్టడంవలన నవలా పఠనాభిలాష అభి వృద్ధవతు ది.

## గ్రాంథికభాష అవసరమా?

చదివే భాషకూ, మా ట్లా డే భాషకూ, వ్యాసేభాషకూ పొత్తుకుదరటంలేదని శ్రీ గురజాడ, గిడుగు పెదుగు ద గ్గ ర మండి నేటివరకు [illegible] వాదులు కొట్టుకుంటున్నా మన విద్యాధికారులు వినకో వడంలేదు. మనలోవుండే భాందవాల వల్ల, మొద్యాలవల్ల మనపిల్లలు చెడిపో తున్నారు. తెలుగుభాషాబోధన ఎట్టా జరగాలో, దాదావు 60 పీక్షితం గురజాడ వారు మద్రాసు విశ్వవిద్యాలయానికి వమర్పించిన 'మినిట్ ఆన్ డిస్సెంట్' చూస్తే బాలు అర్థమవుతుంది.

## వ్యాకరణం

వ్యాకరణమైనా ఎక్కువ అవసరమా? శిష్ట వ్యావహారికం వ్యాయాలంటే వ్యాకరణంతో అట్టే అవసరంలేదేమో. వ్యాకరణంతోతలబ్రద్దలుకొట్టుకోవలసిన అవసరం లేదు. తను మాట్లాడేభాష, నవలలలో చదివినభాష, మా తృ భా ష వ్యాయాలంటే వ్యాకరణంతో వనేముంది? వ్యకరణంవలన చక్కగా వ్రాయగలుగుతాడు. కాని వ్యావరచనకు, చక్కటి కథారచనకు [illegible] కొన్ని వద్ధతులున్నాయి. మా మూ లు గా దొర్లే తప్పులు ఎట్టా నవరించుకోవాలో ఆ వద్ధతులు నేర్పాలి. ప్రాథమిక వ్యాకరణం కొంత నేర్పితేచాలు.

## ఇంగ్లీషు, హిందీ ఎప్పుడు నేర్పాలి?

8-వ తరగతినుండి ఇ గ్లీషు, హిందీ నేర్పవచ్చు హిందీ శ్రద్ధంగానేర్పే ఏర్పాటు చేస్తే, 3 సంవత్సరములలో బాగా నేర్చుకోవచ్చు. ఇంగ్లీషు నేర్చడం దినవారికి స్పెషల్‌గా బో ధిం చే ఏర్పాటుజేయాలి. మామూలుగా 8-వ తరగతినుండి నేర్పితే చాలు.

## వాచకాలు

వా చ క ము యొక్క ముఖ్యోద్దేశము విద్యార్థులకు సాహిత్యాభిరుచి కలిగించాలని. ఉదాహరణకు 9-వ తరగతి వాచకం చూడండి దాన్లోఅంధ్రకల్పవృక్షము(తాటి చెట్టు), కాకర్ల (చరిత్ర) మితవ్యయము, ప్లాస్టిక్కులు, నాగార్జునసాగరము, సోమనాధి, చంద్రమండలయాత్ర-ఈ వ్యాసాలు

—కొరవ 8 వ పేజీలో

శ్రీ పచ్చివులుసు వెంకటేశ్వర్లు ఎం. ఏ., బి. ఇడి



అతను ఒక ఉపాధ్యాయుడు. అతని విశిష్ట సేవకు రాష్ట్రపతి బహుమానం లభించింది. అతని ఆనందానికి కారణం తనకు లభించిన గౌరవమేకాదు. అత నంటాడు "నా పిల్లలు మంచి స్థితిలో వున్నారు గనుక నాకు ఆనందంగా వుంది ఉన్నదల్లా ఇద్దరు కూతుర్లు. పెద్దమ్మాయి లెక్చరరుగా ఉద్యోగం చేస్తోంది. రెండో అమ్మాయి మెడిసన్ చదువుతోంది. కొద్ది మంది పిల్లలుంటేనే వాళ్ల జీవితాలకు న్యాయం చేకూర్చ గలము. ఆ పని నేను చే శా ను అందుకే ఆనందంగా వున్నాను."

అతను ఆనందంగా వున్నాడు—

మరి మీరు?






- విడవలూరు ఇంగ్లీషుస్కూలు- విద్యావంతుడైన యువకుని ఆదర్శం
- ముత్తుకూరు సబ్‌రిజిస్ట్రారు దోపిడి
- రాపూరు గ్రామోద్యోగుల మహాసభ
- బొట్లగూడూరులో దారుణ హత్య

## విడవలూర్లో ఇంగ్లీషు కాన్వెంటు

ఆశ్చర్యంగానేవుంది; మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికేమో కాలేజీల్లోకూడా విద్యాబోధన తెలుగులోనే జరిపించాలని వున్నది; ఇంకోప్రక్క విడవలూరువంటి వాళ్లల్లోకూడా ఇంగ్లీషు కాన్వెంట్లు స్కూళ్ళు అవతరిస్తున్నాయి. ప్రజలకు నిజంగా తెలుగు కావాల్నా, లేక రెండూ కావాల్నా; ఈ రెంటితోబాటు హిందీకూడా కావాల్నా అనేది తేల్చిచెప్పడం కష్టంగానేవుంది.

ఏమైతేనేం విడవలూరు గ్రామంలో విద్యావిహార అనే ఇంగ్లీ కాన్వెంటు వొకటి అవతరించింది. హెడ్మాస్టరు కె. నత్యనారాయణగారు. కరస్పాండెంటు కె హరినారాయణరెడ్డి. ఈ హరినారాయణరెడ్డి చిత్రమైనవ్యక్తిగానే కనవడుతున్నాడు. వి. ఆర్. కాలేజిలో బి. ఎస్సీ చదువుతున్నాడు; గతసంవత్సరం కాలేజి ప్రిన్సిపాల్‌మీద కోర్టులో కేసువేశాడు; ఈ సంవత్సరం విద్యార్థి నాయకుడుగా పోటీచేసి వోడిపోయాడు; కాస్త రాజకీయ వాసనవుంది నంఘసేవా కార్యక్రమాల్లో తిరుగుతుంటాడు. అట్టాంటి విద్యార్థి యువకుడు, విద్యార్థిగా వుంటుండగనే విద్యాదాతలయి విడవలూరులో కాన్వెంటును స్థాపించడమనేది అపూర్వంగానే కనవడుతుంది. చదువులు చదివి అంతా వుద్యోగాలకెగబడుతుంటే; చదువులు చదువుతూ కొందరైనా ఇట్టా నిర్మాణ కార్యకలాపాల్లో నిమగ్నమవుతుంటే వీళ్లకు డిగీచదువులు అబ్బినా అబ్బకపోయినా మన గ్రామాల చైతన్యస్థాయైనా పెరుగుతుందనిపిస్తుంది. హరినారాయణరెడ్డి వంటి విద్యార్థి యువకుల్లో కనవడే ఈ వుత్సాహానికి జోహార్లర్పిస్తున్నాం.

గత మాసాంతంలో నెల్లూరుజిల్లా పోలిస్ సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామరావుగారిచేత యీ విడవలూరు ఇంగ్లీషు కాన్వెంటుకు ప్రారంభోత్సవం జరిపించాడు. గూడూరు డాక్టరు శ్రీ సి. ఆర్. రెడ్డి; విడవలూరు కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎన్ నుదర్శనం; మహిళా నంజీవనశాఖాధికారిణి కె అనసూయ వగైరాలందర్నీ విడవలూరు రప్పించి ప్రెనంగాలిప్పించాడు విద్రగుటనుంది కాబోలు ఇద్దరు ముగ్గురు ఆంగ్లో-ఇండియన్ అమ్మాయిల్నికూడా టీచర్లుగా నియమించాడు. స్కూలుకు తగిన హంగులన్నీ తంటాలుపడి నమకూర్చాడు. ప్రస్తుతానికి 50 మంది దాకా విద్యార్థులు చేరివున్నారట. క్రమశిక్షణతో అధునికమైన ధోరణిలో విద్యగరపడమే తమ ఆశయమంటాడు.

చూద్దాం యీ ఇంగ్లీషు కాన్వెంటు ఎట్టా పనిచేస్తుందో! —మా. వి.

## ముత్తుకూరు రిజిస్ట్రారు

సబ్‌రిజిస్ట్రారు గారి దోపిడి హద్దులు మీరి పోయిందని అనుభవజ్ఞులు ఘోష పెడుతున్నాడు. రిజిస్టరయ్యే ప్రతి వెయ్యి రూపాయల విలువకు ఐదు రూపాయల వంతున ఇద్దితిరాలట అది పోనీండి; రిజిస్ట్రేషన్ డార్జీకు నంబంధించి రశీదు కరెక్టుగావ్రాసి, డబ్బుమాత్రం ఎక్కువ గుంజాడని అనుభవించినవ్యక్తి చెప్తున్నాడు. ఈ నిర్వయ విప్పలవిడి వ్యవహారం పిమిటి? నర్దుకుంటాడా, వ్యతుక్వానికి చెప్పమంటాడా?

## రాపూరు గ్రామోద్యోగులు

రాపూరు తాలూకా గ్రామోద్యోగుల మహానభ 1 తేది పొదలకూరు గ్రామదావడిలో జిల్లా కార్యదర్శి శ్రీ వల్లూరు

—కొరవ 7 వ పేజీలో

## మోపాడు ప్రాజెక్టు రైతుల గోడు-

—క్రిందకి నీళ్ళు రానివ్వడం లేదని కొందరి ఫిర్యాదు

—ఉన్ననీటిని పంపింగ్‌చేసి పైర్లను కాపాడమని మరికొందరి కోర్కె

మోపాడు ప్రాజెక్టులో కాల్వల పారుదలకు అందని నీటిని పంపులద్వారా తోడింది పైర్లను కాపాడవలసిందిగా కొందరు విజ్ఞప్తిచేస్తుంటే-

పై గ్రామాలవాడు క్రిందకు నీరు రానికుండా అబ్జర్వస్టీ చేస్తున్నారని, పి. డబ్ల్యు. డి. అధికారులు నిస్పహాయులైపోయారని మరికొందరు గోడుమంటున్నారు.

ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ ధనెంకుల నరసింహం, జిల్లా పంచాయతీరాజ్ చేంబరు ఉపాధ్యక్షుడు శ్రీ గోళ్ల తిరుపతి నాయుడు ప్రభృతులు కలెక్టరుగారిని కలసుకొని ఒక నివేదిక నమర్పించారు. మోపాడు రిజర్వాయరులో కాలువలకు అందనిసీరు 6 అడుగుల మొదలు 18 అడుగులవరకు వున్నాయని, వీటిని పంపు చేయించి, పిల్లాపేరు అప్పిడెక్టు పైన కంపాలదిన్నెవరకు వేసివున్న 8000 ఎకరాలవరి పైరును కాపాడవలసిందని; లేకుంటే ప్రజలు తిండిలేక వలసపోవలసి వుంటుందని, పశువులు నిలువునా చస్తాయని ఆ నివేదికలో తెలియజేశారు. కలెక్టరుగారు లిఫ్ట్ ఇరిగేషన్ కు తక్షణం పీర్కాటు చేయగలనని వాగ్దానంచేసినట్లు తెలుస్తున్నది.

ఇక కొండాపురం, దింతలజీవి, చెరి

—కొరవ 7 వ పేజీలో



విడవలూరులో ఇంగ్లీషు కాన్వెంటు 'విద్యావిహార'ని ప్రారంభోత్సవ ప్రసంగం చేస్తున్న నెల్లూరుజిల్లా పోలిస్‌సూపరింటెండెంటు శ్రీ కె. విజయరామారావు. కుర్చీలో ఆసీనుడైవున్నవారు విడవలూరుకాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎన్. నుదర్శనం, గూడూరుడాక్టరు సి. రాధాకృష్ణారెడ్డి, విడవలూరు జి. వి. హైస్కూలుహెడ్మాస్టరు శ్రీ రామేశం; నిల్చున్నవారు కాన్వెంటుస్కూలు నిర్వాహకులు కె. హరినారాయణరెడ్డి (బి. ఎస్సీ. విద్యార్థి); కె. నత్యనారాయణ (హెడ్మాస్టరు).

## విశ్వోదయ కమిటీరాక

# కళాశాల స్థాపనకై వెంకటగిరి ప్రజల ఉత్సాహాతిశయం

నవంబరు 26 తేది వెంకటగిరి ప్రజల్లో అపూర్వమైన ఉత్సాహం వెల్లివిరిసింది. ప్రతినోటా రావోయే కళాశాలను గురించిన మాటలే వినవచ్చాయి.

వెంకటగిరి ఎడ్యుకేషనల్ సొసైటీవారు జవహర్ భారతికి అనుబంధ కళాశాల నొకదానిని వెంకటగిరిలో స్థాపించమని విశ్వోదయవారిని కోరివున్నారు. కళాశాల స్థావనావకాశాలను పరిశీలించడం కోనం విశ్వోదయ వారు శ్రీ యం. రామానుజరావునాయుడు, శ్రీ కె వి. గోపాలస్వామి, శ్రీ డి. కోదండరామ రెడ్డిగార్లతో ఒక పరిశీలకనంమాన్ని నియమించారు. వారు 26-11-67 వెంకటగిరి వచ్చారు. వారివెంట విశ్వోదయ డెప్యూటి రెక్టార్ శ్రీ కె. వి. చలపతిరావు కూడ వున్నారు.

ఈ పరిశీలకనంమనభ్యులు శ్రీ కుమార్ రాజా గారిని, నమితి ప్రెసిడెంట్ శ్రీ గోపాల కృష్ణయాదేంద్ర గారిని రాజమహల్‌లో కలనుకొని, అన్ని విషయాలను సాకల్యంగా విశదీకరించారు అనమయంలో వెంకటగిరిలో మకాం వేసివున్న ఎన్ పి. శ్రీ విజయరామారావు గారిని, కాననమండలి నభ్యుడు శ్రీ పాదిశేటి వెంకటస్వామిరెడ్డి గారిని కూడా కలనుకున్నారు.

శ్రీ కుమార్ రాజాగారు కళాశాల స్థాపన విషయంలో ప్రగాఢమైనఆసక్తిని కనబరచినారు. దాదాపు మాడు గంటలు మాట్లాడారు. అనుభవము, అకుంఠిత దీక్ష కల విశ్వోదయవారు వెంకటగిరిలో తమ అనుబంధ నంస్థను నెలకొల్పి బూనడం సంతోషదాయకమన్నారు. కళాశాల స్థాపనకు నంబంధించిన కష్టనష్టాలను, ఎదుర్కొనవలసిన చిక్కులను అడిగి తెలనుకున్నారు. పరిశీలక బృందం వారు కళాశాల కనువైన భవనము, శాశ్వతానికి, వర్నిచర్‌కు, మిగిలిన ఖర్చులకు ఒక లక్షరూపాయలు అవసరంఅవుతుంది అన్నారు కుమార్ రాజాగారు తప్పక తమ శక్తికొలదీ నహాయం అందజేస్తామని చెప్పారు. నమితి ఆఫీసులకోనం నిర్మించిన భవనాలు కళాశాలకోనం వినియోగించే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. కుమార్ రాజాగారు మాటపొర్లకుండా దాలనిండుగా, హుందాగా, రాజసికం ఉట్టిపడేలా మాట్లాడారు. తమ గౌరవ ప్రతిష్టలు, ప్రాచీన నంస్కృతికి ప్రతీకగా నిలిచిన వారి వంశ ప్రశస్తి అన్ని కాములకినుకొనబోయే నిర్ణయాలతో ముడివడి వున్నాయా అన్నంత గంభీరంగా కన

—కొరవ 7 వ పేజీలో

## ఒంగోలువార్తలు

# దొంగనోట్ల పేరుతో మోసం!

చిత్రంగావేవుంది. మొన్న 4 తేది ఒంగోలు "హోటల్ అలీషా" లోకి పోలీసులు వచ్చారు. ఒకగదిలో దూరబడ్డారు. దొరికిది రెండు మాటోకేసులు స్వాధీనంచేసుకున్నారు. ఆ హోటల్ గదిలో దిగివున్న గోగినెట్టి రాధాకృష్ణమూర్తి, అతనితి నత్యన్నారాయణ,అప్పల వెంకటరమణ (నెల్లూరు), ఎం. వి. పాండ్యన్, ఎం. వి. దినపాండ్యన్ (గూడూరు) అనే వాళ్లను అరెస్టుచేశారు.

పోలీసులు స్వాధీనం చేసుకున్న ఆ సూటోకేసుల్లో వీమున్నట్లు? వాళ్లను పోలిస్ ఎందుకు అరెస్టుచేసినట్లు? ఆ సూటోకేసుల్లో 5 రూపాయలనోటు కైజుల్లో తెల్లకాగితాలు కత్తిరించి కట్టలు కట్టబడివున్నవనీ; ఆ కట్టలుకైవ చింద కొన్ని 5 రూపాయలనోట్లు కట్టివున్నాయనీ; 5 రూపాయల నోట్లకు పదిరెట్లు నోట్లు ఎక్కువయిస్తామని చెప్పి వీరు కొందర్ని మోనంచేయడానికి వ్యయత్నిస్తున్నట్లు చెప్పబడుతున్నది.

ఒంగోలు డి. ఎస్. పి. శ్రీ కె కృష్ణమూర్తి వర్యవేక్షణక్రింద నర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. రామకృష్ణరావు, టౌన్ సీనియర్ నబిన్‌స్పెక్టరు శ్రీ టి వెంకటేశ్వరరావుగారలు దర్యాప్తు చేస్తున్నారు.

## తాలూకాలో జ్వరపరిస్థితి

తాలూకాలో తీవ్రమైన జ్వరపరిస్థితి తాండవిస్తున్నది. అలస్యంగనైనా రెవిన్యూబోర్డు మెంబరు శ్రీ వికల్‌రావు ఒంగోలు తాలూకా కలువుప్రాంతాల్లో పర్యటించి వెళ్లారు. ఒక్క టంగుటూరు పిర్కా, ఒంగోలుపిర్కాతప్ప; అద్దంకి, అమ్మనబ్రోలు, చీమకుర్తి, దుద్దుకూరు, మద్దిపాడు పిర్కాల్లో తీవ్రమైన జ్వరపరిస్థితు లేర్పడి వున్నాయి.

దుద్దుకూరు పిర్కాలో త్యాగేదానికి

—కొరవ 7 వ పేజీలో


డీసెల్ ఆయిల్ ఇంజన్లు

బీకార్


ఆంధ్రగవర్నమెంటువే అనుమతించినది

పెటర్‌ట్రైపు 5 H.P.

లిస్టర్‌ట్రైపు 6 H.P.

భవాని ఇండస్ట్రియల్ కార్పొరేషన్

రంగనాయకులపేట – నెల్లూరు




## పెదయిర్లపాడు పంచాయతీ

## టెండరు నోటీసు

యీ క్రింద కనువరచిన పనులకు (కనిగిరి తాలూకా) పెదయిర్లపాడు పంచాయతీ పెద్దలు పిలువడమయినది. పదరు పనులకు 22-12-67 తేదిన సీల్డు పెద్దలు తెరువబడును.

| పనివివరము | ఎస్టిమేటు | డిపాజిట్టు | పంపూర్తి చేయవలసిన కాలము |
|---|---|---|---|
| (1) పెదయిర్లపాడు కిన్నియనుపాలెము బాట 10 కోడూరివారిపల్లె | రూ 1250/- | 2% | 3 మానములు |
| (2) దివాకరవరము హరిజనపాలెము మంచినీళ్ళబావి రిపేరు | రూ. 1750/- | 2% | 3 మానములు |
| (3) పెదయిర్లపాడులో బావడి దగ్గర రచ్చకట్ట | రూ. 640/- | 2% | 2 మానములు |

—బొందల నరశింహారెడ్డి, సర్పంచ్.

# నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

## వర్షం

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మనకు వర్షం యిచ్చి కళ్లనీళ్ళు తుడిచి పోవడానికే వచ్చినట్టున్నారు. నువ్వు రాకుంటే నేను ఆరుకున వడిపోతాను, ప్రబలడిగిన దానికంతా యివ్వడానికి డబ్బులేదు, నువ్వువస్తే నిన్ను జనానికి చూపించి నేను తప్పి దుకాని పోతాను- అని ముఖ్యమంత్రి ముందుగా చెప్పుకొని వచ్చారోఏమో, 7 తేదిపగలు అయినాస్తే, రాత్రి వర్షం దిగింది! ఈరోజూ కురుస్తూనే వున్నది. ఆకాశవాణి వినిపించే వాతావరణ సూచన నిజమైతే ఇకా కురవబోతుంది, పుష్కలంగాకూడా కురవబోతుంది.

డెల్టాలో టి. ఐ. వి. 24 వేసి, కోత నిల్చివున్న కొద్దిమంది రైతుల కు తప్ప, జిల్లాకంతా ప్రాణం పోస్తుంది ఈ వర్షం!

## అందరు మంత్రులూ నెల్లూరుకే....

అన్నిరోడ్లూ రోమ్‌నగరానికే అన్నట్టు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిమార్గాలూ 6 తేది తిరువతికి దారితీసినవి. అట్లనే అందరు మంత్రులూ నెల్లూరుమీద వచ్చారు.

దేవాలయాలమంత్రి శ్రీరామలింగరాజు, సీటివనరులమంత్రి శ్రీ సిద్దారెడ్డి, ప్రణాళికా మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి, మన స్వంతమంత్రి శ్రీ చెంచురామానాయుడు... వీళ్లంతా శ్రీ తిమ్మారెడ్డి కుమారుడు చిరంజీవి చంగల్‌రెడ్డి పెండ్లికి పోతూపోతూ నెల్లూరును పలుకరించిపోయారు ఎంతో దయతో! వీళ్లకోసంగా కార్యక్రమాలు, సభలు, విందులు, వినోదాలు, రచ్చలు, రాభిళ్లు. ఎంత టైంవేస్టు! ఎంత డబ్బు దండుగ!!

దేవాలయాలమంత్రి కోవూరు, కోట సమితుల్లో తిరిగారు; అన్నవాడ కామాక్షమ్మ చెప్పిందివిని, దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారిని ప్రీతివరచి, పక్షపాతం లేకుండా మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారి అల్పాహార విందునుకూడా సేవించి పోయారు. కె. వి. నారాయణరెడ్డిగారు వేమారెడ్డి వెంకురెడ్డిగారి రాజ్యంలో వర్యటించారు. సిద్దారెడ్డిగారు జి. వ. ఛేర్మెన్‌తో కలిసి 'ఫ్లవర్‌రంగయ్య' అంటే 'పూలరంగడు' కుపోయి, ఇరిగేషన్ సభలో పాల్గొని, కంట్రాక్టర్ మిత్రుల కమ్మని విందులను రుచిచూచి పోయారు. నాయుడుగారు జిల్లా ప్రతినిధిగా అన్ని కార్యక్రమాల్లో ప్రాతినిధ్యం వహించారు.

సురదాను: మన వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరథరామరెడ్డి నారాయణరెడ్డి - చెంచురామానాయుడు గార్లకు 6 తేది వుదయం 'బ్రేక్‌ఫాస్ట్' ఇచ్చారు. శ్రీ దొడ్ల శేషారెడ్డి ఆమధ్యాహ్నం ఇద్దరు మంత్రులకు షడ్రసోపేతమైనవిందు చేశారు.

సభలు, ఉపన్యాసాలు, నివేదికల అధ్యాయం మరువారం.

## కర్మాంతరం లేదు!

'కవీరు' గా రాష్ట్రఖ్యాతిని పొందిన స్వర్గీయ పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి ధర్మపత్ని, మనడాక్టరు పి. సి. రెడ్డిగారి తల్లి శ్రీమతి అన్నమ్మ తన 84 ఏట 2తేది కాలధర్మంచెందింది.

ఈసందర్భంలో పి. సి. రెడ్డిగారు విప్లవాత్మమైన ఒక సంస్కరణ మార్గాన్ని అనుసరిస్తున్నట్టున్నది. సంచయనము, ఉత్తరక్రియలవంటి సాంప్రదాయిక క్రతువులను తన కుటుంబంవరకే పరిమితం చేసుకొని; ఉత్తరక్రియలనాడు ఆమె స్మృతి చిహ్నంగా ఏదైనా ధర్మంచేయాలనే సంకల్పంలో వున్నట్టున్నది. ఇది ఎంతైనా సంస్తవనీయమైన విషయం.

తల్లిచేకోల్పోయిన డాక్టరు రెడ్డికి, వారి కుటుంబీకులకు మా సానుభూతి తెలియచేస్తున్నాము.

## వి. ఆర్. కాలేజి

డబ్బు పెట్టుకొనికూడా జీతాలు యివ్వలేదని అధ్యాపకులు, సిబ్బంది గోల పెడుతున్నారు. సెక్రెటరీగారికి వినిపించడంలేదా?

## మైదా గోడు

స్టాకువుండీ పంపకంకాకుండ పురుగులుపట్టి పోతున్నదని, పర్మిట్‌దారులు ఇబ్బందిపడిపోతున్నారని గలభాగావుంది. ఎందువల్ల ఈ ఆలస్యం?

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు 8½ క్వి (పుట్టి) | | 600-00 |
| జి. బి. 24 | ,, | 480-00 |
| ,, (కోవూరుతాలూకాలో) | | 510-00 |
| దొంగసంబర్లు | ,, | 520-00 |
| బి. కె. ఎం. | ,, | 480-00 |
| శేవర్లు | ,, | 480-00 |
| ఈశ్వర్లు | ,, | 460-00 |

# కోర్టు తీర్పులు

## ఇద్దరు భార్యల్ని చంపి మరిద్దర్ని చావమోది తాను జైలుకుపోయాడు!

కనిగిరి తాలూకా మరపగుంట గ్రామంలో 15-9-67 తేది జరిగిన హత్యోదంతంపై యీరోజు (8 తేది) వెలువడిన కోర్టుతీర్పు యిది:-

ముద్దాయి పేరు బద్దెపూడి పెద కాశయ్య. మొదటి భార్యకు పిల్లలుకేరని ఆమె చెల్లెల్ని మళ్ళీ పెండ్లి చేసుకున్నాడు. అదేవూర్లో మాంసం వ్యాపారం చేసుకుంటున్న ఆనందరావు అనే అతను మన్నేపల్లి మాణిక్యం అనే ఆమె సహకారంతో తన భార్యలతో అక్రమ సంబంధం ఏర్పర్చుకొన్నాడనే ఆక్రోశంతో అందర్నీ చంపిపారేయాలనుకున్నాడట. ఆరోజున మాంసం అమ్ముతున్న ఆనందరావుతో భాగం కావాలనివెళ్ళి, వున్నపాటున ఆనందరావును గొడ్డలితోకొట్టి, మాణిక్యం ఇంటికిపోయి ఆమెనూబాది, యింటికొచ్చి యిరువురి భార్యల్ని చంపివేశాశాడట.

ఈ కేసును నెల్లూరుజిల్లా జడ్జి శ్రీ పి. రామచంద్రరాజుగారు విచారించి ముద్దాయికి యావజ్జీవ కారాగారశిక్ష వడ్డిస్తూ యీరోజు తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ సి. శ్రీనివాసులు; ముద్దాయి పరంగా ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ బి. ఎల్. నారాయణరావుగారలు వాదించారు.

## రాజేలి డెకాయిటీ కేసులో 5 మందికి 7 ఏండ్ల జైలుశిక్ష

గత సంవత్సరం జూలైలో వొకరాత్రి ఆత్మకూరుతాలూకా రాజేలిలో చిట్టమూరు గోపాలకృష్ణారెడ్డి యింట్లో జరిగిన దొమ్మికేసు జిల్లాలో విశేషమైన సంచలనాన్ని కల్గించింది. నేరస్తులు కడపజిల్లా వాస్తవ్యులు- కొలిమిగుండ్ల చిన నాగభూషణం పురవ్ వెంకటసుబ్బయ్య, కావేటి నారాయణ పురవ్ అచినారాయణ, కొలిమిగుండ్ల వెంకటరమణ పురవ్ చిట్టివాడు, పంచిశెట్టి పెద్ద వెంకటదాస్, షేక్ పక్కుద్దీన్‌లు యీ ఐదుగురికిఖల్ని 458, 412 సెక్షన్ల క్రింద 7 సంవత్సరాల కఠినశిక్ష విధిస్తూ కావలి అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ ఆర్. వి. కె. విశ్వేశ్వరరావు గత మాసంలో తీర్పుచెప్పారు.

ప్రాసిక్యూషన్ పక్షంగా అ. ప్ర. ప్రా శ్రీ కొండా రామచంద్రారెడ్డి, ముద్దాయిల పక్షంగా శ్రీ జి. రంగారెడ్డి(కడప)వాదించారు.

# జిల్లాలో క్షామం

(మొదటిపేజీకొరవ)

సేపు రెస్టు-అనగా విశ్రాంతి. నాలుగ్గంటలకు బయలుదేరి ఐదుగంటల ప్రాంతానికి కందుకూరు రహదారిబంగళా చేరుకున్నారు. అక్కడ లైట్‌గా వుపాహారం అనంతరం ఆర్. డి. ఓ. ఆఫీసులో జిల్లా అధికార్లు అనధికార్ల సమావేశం. జిల్లాలో అలుముకున్న క్షామపరిస్థితినిగూర్చి కొంత సారవంతమైన చర్చే జరిగింది. ముఖ్యమంత్రి మనసుకు బాగా హత్తుకొనేటట్టు కొందరు అధికారులు, అనధికారులు వివిధ ప్రాంతాల రిపోర్టులిచ్చారు. రావిపాటి మహానందగారుమాత్రం దర్శికాలూకాకు సంబంధించి వర్షపాతంలెక్కలు, ఎకరాల దామాషాన ఎండిపోయిన పంటలు, జరిపించాల్సిన పనుల వివరాలతో, లెక్కపక్కలతో సమగ్రంగా, సూటిగా రిపోర్టు యిచ్చారు. మిగతావారిని పూకదంపుడు రిపోర్టులుగానే వుండిపోయినవి.

ఉలవపాడు సమితిరాజు సుందరయ్య కటాకటాతంటూ టకటకా మాట్లాడాడు, కనిగిరి అడ్వొకేట్ పుల్లయ్య ఒకనీసాలో పాచిలాగా వుండే సీల్లు పట్టుకొచ్చి యివే మేమక్కడ త్రాగేనీళ్లు-మా మంది నీటివథకానికివ్వట్లో మోక్షమేరాదా? అని అడిగాడు. మరికొందరు కొన్ని కొన్ని ప్రాజక్టులను ప్రస్తావించి ప్రజలు ముందుగా కొంతడబ్బు వసూలుచేసి ప్రభుత్వానికిచ్చే దానికి సిద్ధంగావున్నాం; మిగతాడబ్బు ప్రభుత్వమే యిచ్చిపనులు జరిపించండి అన్నారు.

ఒక సూచనచేశారు- నాగార్జునసాగర్ కుడికాల్వ మొదటిదశలోనే దర్శిదాకా వస్తుందికాబట్టి; ఆకాల్వత్రవ్వకాన్ని కరువుపనిగా చేపట్టిజరిపిస్తే అటు ప్రజలకు పని దొరికినట్టూ అవుతుంది; యిటుప్రాజక్టు పనీ జరిగినట్లవుతుంది-అనేసూచన నిర్మాణాత్మకంగా వినబడింది. ముఖ్యమంత్రిగారు- ఆ నాగార్జునసాగర్ కాల్వ దర్శిదాకా వస్తుందా?- అని తనకేమీ తెలియనట్లే ప్రశ్నించారు.

తర్వాత విద్యుచ్ఛక్తిశాఖమీద ముఖ్యమంత్రి విరుచుకబడ్డారు. మొత్తానికి ఈచర్చల్లో జిల్లాలో క్షామం ఎంతతీవ్రంగా వుందో కొంతైనా ముఖ్యమంత్రి మనసుకు తెచ్చుకోగలిగారనిపించింది.

అనంతరం వూరేగింపు - కందుకూరు పురవీథులగుండా ట్రాక్టరుమీద వూరేగింపు- వుత్సవం ముఖ్యమంత్రి, చెంచురామానాయుడు, జి. వ. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డి, వేమారెడ్డి వెంకురెడ్డి ట్రాక్టరుమీదరథారూఢులయ్యారు; అనియోజకవర్గ పార్లమెంటుసభ్యుడైన ఆర్.వి.ఆర్. గారుమాత్రం పాదచారులుగానే తిరిగారు.

తర్వాత బహిరంగసభ. ముఖ్యమంత్రి మామూలు వుపన్యాసమే. ఏ హామీలేదు ఏ ఓదార్పులేదు జిల్లా నాయకులంతాకూడా మాట్లాడారు.

బహిరంగసభానంతరం భారీ విందు క్షామ పర్యటనలో యీ భారీవిందు భోజనాలేమిటి- అని అంతా విస్తుపోతూనే భోంచేశారు! ఉద్యోగుల జీతాలకు కూడా లేకుండా అలా నానాటికీఅయిపోయివున్న మన రాష్ట్రప్రభుత్వం కరువు పనులకేమి ఆదుకోగలుగుతుందో అనే నిరుత్సాహమే మిగిలింది. ఈ పర్యటన పూర్తి విశేషాలు మరువారం. ఇది కేవలం వొక సమీర సమీక్ష మాత్రమే. —మా. వి.

# కనుపూరు కాల్వ

(మొదటిపేజీకొరవ)

లు కట్టవలసివుంటుంది. దానిలో కొంతైనా ఇప్పుడు కడితే ప్రభుత్వం కొంతవేసి త్వరగా పూర్తిచేస్తుంది. అది మీకూ లాభము, ప్రభుత్వానికి లాభము. మీరుముందుకట్టకపోయినా ప్రభుత్వం చేయకుండాపోదు. కాని ఆలస్యం." అన్నారు ముఖ్యమంత్రి. రైతులడిగిన 40 లక్షలు కాదుగదా, ఎంత యివ్వబోయేది, అసలు కేటాయించేది కేనిదికూడా చెప్పకుండా తప్పించుకున్నారు ముఖ్యమంత్రి. విద్యుచ్ఛక్తికి సంబంధించి పైర్లు పంటలు దెబ్బతిన్న ప్రాంతాలకు ప్రాధాన్యమివ్వవలసిందిగా ఉత్తరువులు జారీచేశామని; 50 వంతులకు పైగా పనిజరిగి నిల్చిపోయివున్న స్కీములు చేపట్టి, ఫిబ్రవరిలోగా పూర్తి చేస్తామని; రాష్ట్రంలో 1000గ్రామాలువిద్యుచ్ఛక్తి పొందగలవని; ఆ విమ్మట కొత్తవి తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారు.

సోమశిలవస్తే నెల్లూరుజిల్లా దరిద్రం నగం తీరుతుందని, పరిస్థితులు బాగుండి నాల్గవ ప్రణాళికలో దానినికూడా ఒక నెట్టు నెట్టాలని చూస్తున్నామని అంటూ 'మీదగ్గరనుండి కొంత సహాయం రావాలె' అన్నారు ముఖ్యమంత్రి. 'జిల్లాలోని కాంగ్రెస్ మిత్రులు తగాదాలు లేకుండా అభివృద్ధికృషిలో ఐకమత్యంగా పనిచేయాలె. మనస్పర్థలు వుంటే వుంటాయి.' అన్నారు శ్రీ బ్రహ్మానందరెడ్డి.

సమితి ఉపాధ్యక్షుడు శ్రీ కటారి చెంచుకృష్ణయ్య ధన్యవాదాలు చెప్తూ- వేమారెడ్డి వెంకురెడ్డిగారు కోవూరు శాసనసభ్యులైనా, వి.సి వారి నియోజకవర్గంగానే భావించాలె అన్నాడు. వెంటనే ముఖ్యమంత్రి అందుకొని మా అందరికి కూడా ఆయన పెద్ద అన్నాడు. వెంకురెడ్డి గారు తన అంగీకారాన్ని, దానితోబాటు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారా అన్నట్లు మౌనంగా నిల్చున్నారు! బ్యాండు వాద్యం ముఖ్యమంత్రి బృందానికి వీడ్కోలిచ్చింది.

—— —మా. వి.

# ఎరువులలో దుమ్ము

(మొదటిపేజీకొరవ)

కొన్ని శ్యాంపిల్స్‌తీసి హైద్రాబాదుకు పంపారటకాని, సీలువేసినట్టు లేదు.

అసలు వుత్పత్తిస్థానంలోనే ఈగోల్‌మాల్ జరిగిందో లేక మధ్యలో జరిగిన కుంభకోణమో యిప్పుడే తెలియడం కష్టం. లేక వేసినతాళాలు వేసినట్టుగానేవుండి జరగాల్సిన గల్లంతు జరిగిపోతుందోలేదో తెలియదు. ఆమధ్య సూళ్లూరుపేటలో పట్టుబడిన దొంగఎరువు బస్తాలు తృటికాలంలో వువ్వుబస్తాలుగా మారిపోలేదా?

ఇంత జరిగితే కందుకూరు ముఖ్యమంత్రి క్యాంపుకువచ్చిన వొక సహకారి డి. ఆర్. గార్ని నిజమేమిటని అడిగితే తనకు పొత్తిగా తెలియదని; తన దృష్టికి ఆ విషయం ఇంకా రాలేదని చెప్పారు. నెల్లూరుకు చేరినతర్వాత తనే జిల్లా మార్కెటింగ్ సొసైటీవారికి ఫోనుచేస్తే బిజినెస్ మానేజరు చెప్పారు కదా- నేనిప్పుడే హైదరాబాదునుండి వచ్చాను. నేనింకా విచారించలేదు అన్నారు; అదే సొసైటీ మరో ముఖ్య అధికారినడిగితే నాకు తెలవదండీ... అని సెలవిచ్చారు. అసలు నిజమేమిటో వేచిచూద్దాం. నీరు పల్లమెరుగు, నిజము దేవుడెరుగు, ఎరువుదుమ్మెరుగు.

— మా. న. ప్ర. వి.

కోవూరు గ్రామ పంచాయతీ

## టెండరు నోటీసు

ఈ క్రింది పనులకు, సరఫరాలకు దిగువ సంతకము చేసినవారిచే గాని లేక వారిచే అనుమతిపొందిన వారిచేగాని తే 15-12-67 ది సాయంత్రము గం. 4 ల. వరకు కోవూరు గ్రామపంచాయతీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లు తీసికొనబడును. అదేరోజున పంచాయతీ కార్యాలయములో 4 గంటలకు టెండరువేసిన సీల్డు కవరులు తెరువబడును. మిగత వివరములు ఆఫీసు పనిచేయువేళలందు అడిగి తెలుసుకొనవచ్చును.

లంసం కంట్రాక్టు. టెండరుఫారము క్రయము: రూ 1-00

| పని లేక సరఫరా వివరములు | ఎస్టిమేటు మొత్తము | చెల్లించవలసిన ధరావతు | పనిపూర్తిచేయవలసిన కాలం |
|---|---|---|---|
| (1) కోనేటి కయ్యలలో మెయిన్ రోడ్డులో మొదటివీధియందు డ్రయిను కట్టుట. | రూ. 1000/- | రూ. 50/- | 31-3-68 లోగా |
| (2) దేగపూడి వారివీధి యందు డ్రయిను కట్టుట. | రూ. 1100/- | రూ. 55/- | డిటో |
| (3) సత్రంవీధియందు డ్రైనుకట్టుట | రూ. 1200/- | రూ. 60/- | డిటో |
| (4) ఆంధ్రకేసరి నగరు వీధికి మెట్లు వేయుట. | రూ. 1000/- | రూ. 50/- | డిటో |
| (5) దొప్పకపాళెంలో కల్వర్టుకట్టుట | రూ. 900/- | రూ. 45/- | డిటో |
| (6) చీకిరేనిబావికి వీధికి రిపేర్లు చేయుట. | రూ. 700/- | రూ. 35/- | డిటో |
| (7) మశీదువీధి, ఆవీధిలో లేనుకు బావికి రిపేర్లు చేయుటకు. | రూ. 1100/- | రూ. 55/- | డిటో |
| (8) పంచాయతి పబ్లిక్ హెల్తు మీనియల్సుకు డ్రస్సులు సరఫరా చేయుట. | | రూ. 70/- | 10-1-68 లోగా |
| (9) పబ్లిక్ హెల్తు మీనియల్సుకు పాదరక్షలు సరఫరాచేయుట | | రూ. 10/- | డిటో |

—కె. రామిరెడ్డి - ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.




(మొదటి పేజీ కొరవ)

న్నారు. పైగా 3:1 నిష్పత్తిలో సీట్లపంపిణీ జరగవలసినప్పుడు సమావేశం యెవరు జరిపించాలనే చిన్నవిషయంపై పేచీ ఎందుకు అనికూడా వారి అభిప్రాయం. కేవలం అదే చేస్తేట్టయితే అసలు సమావేశమంటూ ఎందుకు జరగాలి, వాయిదా షరతులన్నిటి వ్ర. రి. ఆఫీసరుకిస్తే అతనే ఎన్నికైనట్టు ప్రకటిస్తారుకదా అంబారు అసంతృప్తివాదుల. పీమైనా డిశంబరు 14 నాటి సమావేశం నియమావళికి విరుద్ధంగా జరుగుతున్నదికనుక, అందులో పాల్గొనేదిలేదని వారు ప్రకటించారు.

ఇలా ప్రతి చిన్నవిషయంపైనా వివాదాల్లోకి, వరస్పర దూషణల్లోకి దిగజారడం మన కాంగ్రెస్ నాయకులకు అలవాటై పోయింది. ఇంకా ఎంతటి మహత్తరమైన విషయాలు పరిశీలించి చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవలసియున్నవుటికి, కాంగ్రెస్ వాదులకు పట్టదు. అనలించవరకు ప్రదేశనంమం పి ముఖ్యమైన విషయం పైన చర్చంటూ చేయలేదు, ప్రభుత్వానికి మార్గం చూపలేదు. ఇలాచేయడం నభ్యులకు ఇష్టముండదు, ప్రభుత్వాదినేతలకూ హితవుగా వుండదు. క్రితం సమావేశంలో అనావృష్టి విషయమై చర్చజరిపించారు దానికి కారణం, చెన్నారెడ్డి-రంగారెడ్డిగార్ల రాజీదర్శలు పూర్తికావడంలో కొంత ఆలస్యం జరగడంవల్ల, ఉపన్యానకులరాక ముందు సినిమాపాటలు పెట్టి శ్రోతలు వెళ్ళిపోకుండా ఆపినట్లు, తిమ్మారెడ్డిగారు కొందరిచేత ప్రసంగాలు చేయించారు. పిటివట్ల నభ్యులు ఎలాంటిఆనక్తిచూపలేదు చివరికి సివిల్‌సప్లయిస్ మంత్రిగారు లేచి ఇలాంటి నైసర్గిక అవాంతరాలు సంభవించినప్పుడు, ప్రజలనాదుకొనడానికి ఒక సంస్థాన్ని ఏర్పాటుచేయాలనసూచనచేశారు. దాన్ని నభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

డిశంబరు 14 నాటి సమావేశంలోకూడా ఈ తతంగమే మళ్ళీ జరగవచ్చును. కాకాని గారు ఇంతవరకు రాష్ట్ర సహాయక సంస్థాన్ని ఏర్పాటుచేయలేదు. వేసినా వీరు వసూలు చేయగల నిధులకూడా పరిమితమే. మళ్ళీ ప్రభుత్వమే పూనుకొనవలసి వుంటుంది.

★ ★ ★

తెలంగాణా విద్యార్థుల ఆందోళన రాష్ట్ర ప్రభుత్వం అనిమర్థత, బలహీనతలను రాజకీయంగాను పరిపాలనా విషయరంగాను బాగా బట్టబయలు చేసిందంటే అతిశయోక్తికాదు.

అనలుప్రభుత్వంలో, అంటేమంత్రుల్లో, ఎవరికీ తెలియకుండానే ఫీజు హెచ్చింపు జరిగింది. జూన్ 1 నుంది హెచ్చింపుచేస్తూ సెప్టంబరులో వుత్తర్వులు జారిచేశారు. అట్టో బరులో వసూళ్ళు ప్రకాయాలతో నవా ప్రారంభించారు. నవంబరులో విద్యార్థులు నల్లగొండ వరంగలు జిల్లాలలో ముందు అందోళన ప్రారంభించారు. అనగామాలో వచ్చేపోయే వ్యతిమంత్రి కారుమీద రాళ్ళు రువ్వారు. క్రితంవారం హైదరాబాదులో బస్సులను, విదిదీపాలను, దుకాణాలను ధ్వంసం చేసినతర్వాతకాని ప్రభుత్వం మేల్కొనలేదు. అప్పటికి ముఖ్యమంత్రి లండన్ నుంది తిరిగివచ్చి మరునాడే హెచ్చింపులో 50 శాతం కోత ప్రకటించారు. అనా అందోళన తగ్గలేదు; ఇంకా విజృంభించింది. స్కూళ్లు బారురోజులు మూసారు. ప్రయోజనం లేకపోయింది. ఇంతలో తెలంగాణా నాయకులు అనలు హెచ్చింపునే పునసంహరించమని ముఖ్యమంత్రిపై వత్తిడి ప్రారంభించారు. ఇలా మొత్తం హెచ్చింపు రద్దుచేస్తే ప్రభుత్వానికి వచ్చే పెద్ద నష్టమేమిలేదు; పదిహేడు పదెకరాలమిని లక్షల ఆదాయం లోపిస్తుంది. కాని విద్యారంగం కనుక ఈ మాత్రం నష్టం వ్యయక్యం మోయడంలో తప్పేమిలేదు. కాని తమాషా పీటుముంపే. ఇలా రద్దు చేయించడంలో తెలంగాణా మంత్రులు ముఖ్యమంత్రిపై తెస్తున్న వత్తిడి వైనం గమనార్హమైనది.

సమాచారశాఖను 'అనసంబంధశాఖ' గా మార్చిన కొండాలక్ష్మణ్ బాపూజీగారు తనశాఖ సహాయంతో అవరదీనజనబంధుగా అవతరించాలని తహతహలాడుతున్నారు. ఆమధ్య ఉస్మానియా విద్యార్థులు నమ్మించేస్తే యూనియన్ కార్యవర్గం నభ్యులందరినీ ఇంటికిపిలిచి భోజనంపెట్టి నమ్మె విరమించండినే నున్నానుగా అన్నారు. కాని వారలా విశ్వసించలేక పోయారు. ఇప్పుడు తెలంగాణా విద్యార్థుల పక్షాన ముఖ్యమంత్రి వద్దకు రాయబారం పంపినారు. ఈ విషయం తెలిసి బొక్కారావు, కె. వి. రెడ్డి మొదలైనవారు మరో రాయబారం వెళ్లారు. ఇలా తెలంగాణా విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు ఈ నాయకులంతా ఒకరితో ఒకరు పోటీపడుతున్నారు. ఎంత ముదావహమైన విషయం!

——

## ఈవారం విశేషాలు

( 2 వ పేజీ కొరవ )

వర్గం నిరసన తెలిపింది, ఆ నియామకం తమకు యిష్టంలేదని. కేంద్రం ఆయన్నే నియమించింది. కనుంగోకుస్వాగతంచెప్పి డానికి మంత్రులెవ్వరూవెళ్ళేదిలేదని బాయ్‌కాట్ చేసి కూర్చున్నారు. అనంతశయనం పదవి విరమణజేసి తిరువతికి వచ్చి కూర్చున్నాడు.

తనునుగవర్నరుగా కొనసాగించలేదనే కసికొద్ది కాబోలు, అనంతశయనంగారు, భ్రంకువాళ్లమ పైనపేనుకొని కాంగ్రెస్ వాళ్ళను బహిరంగ నభలోనే దుయ్యబట్టి వదిలాడు. ఇది మరీ అన్యాయం!

——

## పల్లెలు

(5 వ పేజీకొరవ)

దశరథరామయ్యగారి అధ్యక్షత సభ రిగింది.

ప్రథమంలో శ్రీ ఏ సి. సుబ్బారెడ్డి గారి మృతికి సంతాపం వ్యక్తంజేస్తూ తీర్మానించబడింది. తర్వాత నవంబరు 15, 27 తేదులలో రాష్ట్ర తిల్లానంభాలు యిచ్చిన ఆదేశాలను ఆమోదిస్తూ, ఆమలు జరుపుటకు పిర్కాకు యిద్దరువంతున సారధ్యనంఘ నభ్యులను నియమిస్తూ తీర్మానించారు. పిమ్మట కార్యవర్గ ఎన్నిక జరిగింది.

జి రామచరెడ్డి (పొదలకూరు) అధ్యక్షుడు; ఆర్. సుందరరామయ్య (రాపూరు) వుపాధ్యక్షుడు; జి.వి. రమణయ్య(తుమ్మలతలపూరు); పెమ్మ ఐల్లి వీరరామవయ్య (గిద్దలూరు), కె శంకరయ్య (గొట్టువల్లి) సహాయ కార్యదర్శులు.

### బొట్లగూడూరు హత్య

కనిగిరి తాలూకా బొట్లగూడూరులో నవంబరు 17 తేది రాత్రి పిక్కిలి కొండయ్య అమ బోయ ఉలస్తుడు దారుణంగా హత్య గావించబడినాడు. ఇది గ్రామ పార్టీలకు చెందిన హత్యగా గ్రామంలో అనుకుంటున్నారు.

నదరు కొండయ్య పైరుకు నీరు పెట్టుకోవడం కోనం పొలానికిపోయి, రాత్రి అక్కడేపడుకొని నిద్రపోతుండగా, కొందరు అతనిని కర్రలతో, గొడ్డళ్ళతో కొట్టి పారిపాయ్యారనీ; వెళ్ళకనే పడుకొని వుండిన ఒక పన్నెండేళ్ళ పిల్లవాడు వూళ్ళోకి పరుగెత్తి ఈ విషయం చెప్పాడనీ; వెంటనే అతని భార్య, బంధువులు, మరికొందరు అక్కడికివచ్చి, ప్రాణాపాయ స్థితిలోవున్న కొండయ్యను పామూరుహాస్పిటల్లో చేర్పించారనీ; కొండయ్య తనను కొట్టిన వారి పేర్లతో మరణ వాంగ్మూలం ఇచ్చి, 18 తేది రాత్రి మరణించాడనీ తెలుస్తున్నది.

ఈ సందర్భంలో ఇంతవరకు ఎవ్వరూ అరెస్టు గావించబడలేదు. పోలిస్ ఈ వ్యక్తి తకు కారణమేమిటా అని ప్రజలు ఆశ్చర్యపడుతున్నారు.

—ఓ. వి.

——

## విశ్వోదయకమిటి

(5 వ పేజీ కొరవ)

బడ్డాడు తమశక్తికి తగినట్టు తప్పక సహాయం చేస్తామని చెప్పారు. కుమారరాజా గారు పరిశీలన కమిటీ వారిని సాయంత్రం టీపార్టీకి ఆహ్వానించారు.

కమిటీవారు ఉదయాన్నే కళాశాల స్థానకు అనువైన ప్రదేశాలను చూచినారు. నమితికోవం నిర్మించబడి ప్రస్తుతం ఖాళీగావున్న భవంతులను, కీర్తిశేషులు కటికనేని కళ్యాణరావుగారి భవనాలను పరిశీలించారు.

సాయంత్రం 4 గంటలకు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో పరిచయ సమావేశం జరిగింది. పుర్రవముఖులు అందరూ విచ్చేశారు. హాలంతా నిండిపోయింది. దాదాపు అయిదారు వందలమంది హాజరయినారు. అనేకనంస్థల తరపున కమిటీ వారిని పుష్పమాలా లంకృతులను చేశారు. సమావేశంలో శ్రీ బె. వి. నరసింగరావు గారు పరిశీలక బృందం వారిని సభికులకు పరిచయంచేశారు. ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున ఒక అభ్యర్థనను నమర్పిస్తూ అన్ని విధాలా నమర్థులయిన విశ్వోదయ వారు కళాశాల స్థానకు పూనుకోవడం ముదావహం అన్నారు. రెక్టార్ శ్రీ యం. రామానుజరావు నాయుడుగారు నమాధానం చెబుతూ భగవంతుడు అనుగ్రహిస్తే వచ్చే సంవత్సరానికి వెంకటగిరిలో కళాశాల స్థానన జరుగుతుందన్నారు. శ్రీ కె. వి. గోపాలస్వామిగారు మాట్లాడుతూ పరిస్థితులన్ని అనుకూలంగా వున్నాయని, వెంకటగిరి ప్రజలు మరికొంత ఉత్సాహాన్ని, ఔదార్యాన్ని కనబరిస్తే కళాశాల ఏర్పడడం కష్టం కాదన్నారు. అహూతులందరికీ ఎడ్యుకేషనల్ సొసైటీవారు తేనీరు విందు చేశారు. తదనంతరం రాజమహల్ టీ పార్టీ తర్వాత పరిశీలక నభ్యం తిరిగి కావలి వెళ్ళారు.

కళాశాలకోనం వ్యక్తులు చూపిస్తున్న ఉత్సాహం, చేస్తున్నప్రయత్నం చూస్తుంటే మనస్సు ద్రవిస్తుంది. సామాన్య ప్రజలు తమతమ యిళ్లనైనా అమ్మి కళాశాలకు సహాయం చేస్తామని ముందు కొచ్చారు. ఉదారస్వభావుడైన ఒక వ్యక్తి 6, 7 ఎకరాల స్థలాన్ని యివ్వడానికి తనంతట తాను సిద్ధమైనాడు. వ్యక్తుల ఉత్సాహం చూస్తే కళాశాల ప్రయత్నం తప్పక నెరవేరుతుందనిపిస్తుంది.

— మా. ప్ర వి.

——

## ఒంగోలువార్తలు

( 5 వ పేజీకొరవ )

మందిసిద్ధులుకూడా దొరకనికొనికి, కిమవరం వగైరా గ్రామాల్లో 2 మైళ్ళు దూరం వెళ్లి మందిసిద్ధుల కెచ్చుకుని ప్రజలు దాహం తీర్చుకుంటున్నారు. వతువులకు గ్రానం కూడా కరువైనది. గత సంవత్సరం పొగాకు బాగా పండడంతో చూసారి బాగా ఎగబడి వివరీతంగానే మక్తాకు తీసుకుని లారీలతో సిరుతోలి ఎకరానికి 200 రూపాయలకుపైగా ఖర్చుపెట్టారు. నకలంలో మొక్కలు పడనందున 2, 3 సార్లు కూడా వేశారు. అదంతా యివ్వుడు బూడిదలోపోసిన వన్నిరైంది.

ఇద్దరు బికరువు యాతాలాతాలో గత అర్ధశతాబ్దంగా ఎరగమని ఆటున్నారు. ఈ పొగాకు పోవడంతో 10 కోట్ల రూపాయలదాకా విదేశీమారకద్రవ్యం నష్టం వాటిల్లుతుంది.

తక్షణమే పీటివొడ్డునవుండే గ్రామాలకు మరుగ్గా విద్యుచ్ఛక్తి సరఫరా చేసేదానికి ప్రభుత్వం పూనుకున్నదట. ఇనమను మెట్టూరు, బనవన్నపాలెం, కొలదనకోట, మల్లవరం, మడియపూడి, గార్లపాడువంటి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడంలో తాత్సారం పీమాత్రం వుండకూడదు. అట్టనే తాలూకాకు వెంటనే రెండుహారింగ్ సెట్టనైనా సరఫరా చేయించి చురుకుగా వని సాగించాల్సివుంటుంది. ప్రభుత్వం యీ యేర్పాట్లను ఎంతవరకు వేగంగా నమకూర్చగలదో చూడవల్సివుంది.

——

## మోపాడు ప్రాజెక్టు

(5 వ పేజీ కొరవ)

గండ్ల యర్రబల్లి రైతులు వ్రాస్తున్నారు గదా–

మోపాడు చెరువు గతనంవత్సరం కురిసిన అధిక వర్షాలకు నిండి అలుగు పారింది. ఈ రిజర్వాయరు నిర్మించిన తర్వాత అలుగుపారడం ఇది రాల్గోసారి. రిజర్వాయరులో 28 అడుగులసీరు నిల్వ వుండినది. అంటే ఈ సంవత్సరం వర్షం కురవకపోయినా, సాగుకుదాలినంతసీరు వుండినవన్నమాట.

కాని కంభాలదిన్నెరైతులు రెండవకారు పేరతో 7 అడుగుల సీటిని దుర్వినియోగం చేశారు. అది పోనీండి. మాకు రావలసిన సీటిని మాకు క్రమంగా వరవరాయిచ్చేట్లు చూడండి అని సూపర్‌వైజరుగారిని ప్రార్థిస్తే, అయిన తన నిస్సహాయతను ప్రకటించారు. మూడు గ్రామాలకు చెందిన ముప్పయిమందిమి మూడు రాత్రుళ్లు తూములవద్ద కాపలా వడుకొని పారింపుకోగలిగాం. తర్వాత పై గ్రామాలవాడు చక్కబెట్టాడా పోనివ్వలేమని కూర్చున్నారు. ఆసిస్టెంటు ఇంజనీరుగారినికూడా దిక్కరించారు. అయినా ఏమి చేయలేక పోయాడు. ఏల్లాపేరునుంచైనా పారించుకొని అవసరం తీర్చుకుందామనుకుంటే, అక్కడా ఇటువంటి పరిస్థితే ఎదురైంది. ఇక మేం ఏమిచేయాలి? ఏదేవుడికి చెప్పుకోవాలి? ఎవరుదిక్కు?

గ్రామాలు గ్రామాలమధ్య మర్యజులకు అవకాశం లేకుండా, అవాంఛనీయమైన సంఘటనలకు అస్కారమివ్వకుండా, పి. డబ్ల్యు డి. అధికారులు పోలిస్ సహాయంతో పిల్లాపేరులో మిగిలివున్న సీటిని వెలిగండ్ల, కొండాపురం, చింతలదేవి, ఉప్పుటూరు, యర్రపల్లి గ్రామాలకు క్రమంగా వంపిణీ చేయించవలసిందిగా ప్రార్థిస్తున్నాము.

–ఇదీ ఆ రైతులమోష పి. డబ్ల్యు. డి. అధికార్లు పీమైనాకదలుతారోలేదోమాస్తాం!

——

## రేపల్లె డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 444 of 1960 I A No. 1031 of 1966.

గడ్డిపాటి వెంకట్రామయ్య ... — పిటీషనరు.

(10) గుగ్గిలం శ్రీశైలం s/o గోపాలకృష్ణయ్య - నిడుబ్రోలు - మూలవల్లివర్డ (12) గుగ్గిలం శేషయ్య s/o నుబ్బయ్య - పాకీజ - డిటో (14) యా. వెంకటరామశాస్త్రులు s/o లక్ష్మయ్య - పాకీజ - డిటో (15) యా. కోటేశ్వరరావు s/o డిటో - పాకీజ - డిటో (16) యా. నారాయణ s/o డిటో పాకీజ - డిటో (17) యా. రాధాకృష్ణమూర్తి s/o డిటో–పాకీజ - డిటో (18) యా. హైమవతి w/o వాగేశ్వరరావు - పాకీజ - డిటో (19) గడ్డిపాటి అనసూర్యమ్మ w/o వెంకట్రామయ్య - పాకీజ - మునివల్లి (20) మన్నె వనజాక్షి w/o వెంకటసుబ్బయ్య - పాకీజ - పెనమడ్డ (21) కావూరు విమలమ్మ w/o వెంకటవ్వయ్య - పెదపాలెం - బాపట్ల D M.C. (22) నారని కోకిల w/o వెంకటేశ్వర్లు - గుంటూరు. —రెస్పాండెంట్లు

యీ నెంబరు పిలిచినపుడు డిక్కిం పిటీషనరు గుగ్గిలం శేషయ్యగారివల్ల బ్యాన్సువరుపొంది, బ్యాన్సు వరు అంగీకారం కమిత్తం పిటీషను దాఖలు చేయగా వల్లికేషనుద్వారా నోటీసుల నిమిత్తం 20–12–67 తేదికి వాయిదా వేసినారు. గాన అక్షేపణలున్నవారు పగలు 10 గంటకు ఖుద్దునగాని, వకీలు ద్వారాగాని హాజరై తెలుపుకోవలెను. లేదో వరోక్షమందు విచారించబడును.

I. A. No. 1032 of 1966.

(6) గుగ్గిలం శ్రీశైలం s/o గోపాలకృష్ణయ్య - నిడుబ్రోలు - మూలవల్లి (10) యా. వెంకటరామశాస్త్రులు s/o లక్ష్మయ్య - నిడుబ్రోలు - మూలవల్లి (11) యా. కోటేశ్వరరావు s/o లక్ష్మయ్య - డిటో (12) యా. నారాయణ s/o డిటో డిటో (13) యా. రాధాకృష్ణమూర్తి s/o డిటో డిటో (14) యా. హైమవతి w/o వాగేశ్వరరావు - డిటో (15) గడ్డిపాటి అనసూర్యమ్మ w/o వెంకటరామయ్య - మునివల్లి (16) మన్నె వనజాక్షి w/o వెంకట నుబ్బయ్య - పెనమడ్డ (17) కావూరు విమలమ్మ w/o వెంకటవ్వయ్య, పెదపాలెం - బాపట్ల D, M. C. (18) నారని కోకిల w/o వెంకటేశ్వర్లు - గుంటూరు. ... — రెస్పాండెంట్లు.

యీ నెంబరు పిలిచినపుడు డిక్కిం బిట్టి పైనఉడిక్కిం ప్యాన్ చేయుటకు కమిషనరును అప్పాయింటుచేయించమని పిటిషనరు పిటిషను దాఖలుచేయగా వల్లికేషను ద్వారా నోటీసు నిమిత్తం 20–12–67 తేదికి వాయిదా వేసినారు. గాన వగలు 10 గంటలకు ఖుద్దునగాని - వకీలుద్వారాగాని అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో వరోక్షమందు విచారించబడును.

I. A. No. 239 of 1967.

(4) నారని కోకిల w/o వెంకటేశ్వర్లు - ఆర్. బి. సి. బస్సు కండక్టరు, గుంటూరు - గుంటూరువారి తోట. —రెస్పాండెంటు.

యీ నెంబరులో నికంప్లెయినరైన కొమ్మినేని వెంకటసుబ్బయ్యగారు చనిపోయినందున నిన్ను వారసు ఐ. ఎ. నెం 1031/66 లలో 22-వ రెస్పాండెంటుగాను ఐ ఎ. నెం. 1032/66 లలో 18-వ రెస్పాండెంటుగాను చేర్పించమని పిటిషను దాఖలు చేయగా వల్లికేషను నోటీసు నిమిత్తము 20–12–67 తేదికి వాయిదా వేసినారు. గాన వగలు 10 గంటలకు ఖుద్దునగాని, వకీలుద్వారాగాని అక్షేపణలు తెల్పుకోవలెను. లేనిచో వరోక్షమందు విచారించబడును.

–వి. వి. బసవయ్య - పిటిషనరు అడ్వకేటు.

## విద్యావిహార

**ఇంగ్లీషు మీడియం కాన్వెంటు,**

విడవలూరు - నెల్లూరుజిల్లా.

మీ బిడ్డలను చేర్చి, వారికంతా గొప్ప భవిష్యత్తు కలిగేటట్లు అవకాశమివ్వండి. మంచి ఆంగ్లోఇండియన్ ట్యూటర్. క్రమ శిక్షణ కలిగిన విద్యాబోధనశాల.

హెడ్‌మాష్టరు: **కె. సత్యనారాయణ.**


### నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

నెల్లూరుసబ్‌కోర్టు: ఐ పి నె. 8/64 రు. నాయుడు వెంకటయ్య, తండ్రి కొండయ్య అనుమసముద్రం పేట - ఆత్మకూరు తాలూకా, నెల్లూరు జిల్లా ఇన్‌సాల్వెంటు.

పై నెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఆయా క్రెడిటర్లు తమ బాకీ రుజువు పత్రములను యీ ఆఫీసులో 22-12-67 తేది పగలు 2 గంటలలోగా దాఖలు చేసుకొనవలయును. అట్లు దాఖలు కాబడని బాకీలకు దామాషా పంచి యివ్వబడదు.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిసీవరు . నెల్లూరు.

### నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలిసబ్‌కోర్టు: ఐ. పి. నెం. 7/61 రు. అత్తివల్లి పెదలురెడ్డి - తండ్రి నరసారెడ్డి - సాకిన్ - ఉలవపాళ్ళ - కోవూరు తాలూకా - నెల్లూరుజిల్లా—ఇన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు క్రెడిటర్లు దాఖలు చేసియుండు బాకీ రుజువు పత్రములను యే క్రెడిటరైనా ఆక్షేపణ చేసేయెడల, అట్టి ఆక్షేపణలను ఈ ఆఫీసులో 22-12-67 తేది పగలు 2 గంటల లోగా చేసుకొనవలయును.

—బి. విశ్వనాథం,
అఫిషియల్ రిసీవరు - నెల్లూరు.

### తెనాలి డి॥ ము॥ కోర్టులో

O. P. No. 41 of 1967.

వెంగళ్ళ రామకోటయ్య — పిటిషనరు.

పిటిషనరు దాఖలు చేసిన సక్సెషన్ సర్టిఫికెట్టు పిటిషనుపై నోటీసు నిమిత్తము 4-1-68 తేదికి వాయిదా వేయబడినది గాన ఆక్షేపణలున్నవారు ఆరోజు వుదయం 10 గంటలకు పైకోర్టువారి ఎదుట తెలువుకోనియెడల పరోక్షమందు విచారించబడునని ప్రచురించడమైనది.

—దాసరి రాజేశ్వరరావు,
అడ్వకేటు.


ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది **లోధ్ర**

66 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్ రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు (ఏజెన్సీస్)


# తెలుగుకు ప్రాముఖ్యమివ్వాలి

( 4 వ పేజీ కొరవ )

సాహిత్యాభివృద్ధికి వుద్దేశించే పుస్తకంలో వుండతగ్గవా? ఈ 'మిక్చర్' వల్ల సాహిత్యపఠనాభిలాష పెరుగుతుందా? వీటిని చదివేందుకు చరిత్ర, భూగోళము, సైన్సులున్నాయే! ఇవేవీ కాకుంటే ఈ కాలాతీత మసాలాకోసం General Essays అని ప్రత్యేక పుస్తకమే పెట్టవచ్చునే. ఉన్న అభిలాషను యెందుకు చంపుతారో అర్థంకాదు.

ఏమైనా యితర సబ్జక్టుల ప్రాధాన్యత తగ్గించి తెలుగుకు ప్రాముఖ్యత నివ్వాలి.

## అధ్యాపకులు

బొత్తిగా పరభాషయైన హిందీకి ఇప్పుడు కావలసినంతమంది దొరుకుతున్నారు. హిందీని సులభగ్రాహ్యము చేశారు. మన సిలబస్సును నిర్ణయించేవారు ఒక పర్యాయం దక్షిణభారత ప్రచారసభ వారి హిందీ సిలబస్సుచూసి తెలుసుకోవాలి.

3 సంవత్సరాలు హిందీ చదివినవారు (ప్రాథమికనుండి విశారద వరకు)అర్హత గల హిందీ టీచరై రు 170/- సంపాదిస్తున్నారు వారికి జనరల్ క్వాలిఫికేషన్ అక్కరలేదు. ఒకటవ తరగతినుండి 12 వ తరగతి వరకూ తెలుగు చదివి అనర్హ అధ్యాపకుడుగా రు 102/- తీసుకొంటూ, ప్రతి సంవత్సరమూ పుస్తకవుతూ లోయర్ ఫారాలకే చెప్పలేక సతమతమౌతున్నాడు.

తెలుగుభాష తెలిసుంటే వ్యాకరణం నేర్వాలి, అందులో సూత్రాలు బట్టీపట్టాలి, ఇక అడుగడుగునా అర్థంగాని సంస్కృత పదాలు, అర్థం తెలుసుకోవాలంటే తెలుగు డిక్షనరీలు దొరకక తంటాలు పడాలి. ఏం చేస్తాం?

సాహిత్య పరిషత్తు జరిపే పరీక్షలకు బాలవ్యాకరణం, ప్రౌఢ వ్యాకరణం, ఛందశ్శాస్త్రము, అలంకారశాస్త్రము, పైపెచ్చు సంస్కృతం యిన్నీ రావాలి. ఈసిలబస్సు చూచినవాడు పరభాషైనా హిందీజోలికి పోతున్నాడుగాని స్వభాషైన తెలుగు చదువ పూనుకోవడంలేదు. స్టయిఫండు యిచ్చినా, భోజనవసతి కల్పించినా రారు. పరీక్షలు జరిపేవారు మరీ ఛాందసులు. గ్రాంథికంలో వ్రాసి, వ్యాకరణ ప్రవీణులై తేనే ప్యాసవుతున్నారు.

## ప్రస్తుత తెలుగు టీచర్లు

ప్రస్తుతం తెలుగుటీచరుకున్నంత వర్కులోడు ఏ టీచరుకూ లేదు. 30 పిరియడ్లు పని, కాంపోజిషన్లు, స్లిప్‌టెస్టులు, వీటితో బిసుగెత్తి పోతున్నారు. ఇప్పటి విద్యావిధానంలో తెలుగు ప్రథమ భాషేగాని (First Language) తగిన ప్రాధాన్యత లేదు. అందువలన విద్యార్థులు తెలుగును శ్రద్ధగావినరు, గోలచేస్తారు. పని ఎక్కువై అధ్యాపకుడు సతమతమౌతుంటే, పిల్లలగోలకు మతిపోతుంది. క్రమేణా తన ఉద్యోగం మీదతనకే అసహ్యం పుడుతుంది. టీచర్లనుపెంచి, వర్కులోడును తగ్గించాలి

## ప్రభుత్వ కర్తవ్యం

మంచి కావ్యాలను, చక్కటిశైలిలో వ్రాసిన పచనగ్రంథాలను ప్రతిస్కూలుకు సప్లయిచేయాలి. శబ్దకోశాలను తక్కువ వెలకు సప్లయిచేయాలి. ఎంతధనం వ్యయమైనా ముందీవిషయానికి పూనుకోవాలి.

సాహిత్య అకాడమీ రు 1.00 వెలకు కావ్యాలను ప్రచురించిందే! అది ఎవరికీ అందలేదు. అకాడమీ అధికారులు, ప్రచురణ కర్తలు లాలాచీపడి వాటిని మటుమాయం చెయ్యకపోతే ప్రతి స్కూలుకూ, ప్రతి గ్రంథాలయానికీ విధిగా వాటిని అందచేయకూడదా! ఎవరికోసం అవి ప్రచురించింది?

పాఠశాలలెన్నో ఉన్నాయిలిస్టుతీసికొని ప్రతిస్కూలుకూ అవసరమైన గ్రంథాలూ, కోశాలూ ప్రభుత్వమే సరఫరా చేయాలి. కవిపండితుల చిత్రపటాలను తీసుకోక అనుభవజ్ఞులు, రసజ్ఞులు, సాధక బాధకాలు తెలిసిన తెలుగు పండితుల, కవుల (ఛాందసులను కాదు) సలహాలను తీసికోవాలి.

తరచుగా సెమినార్లు జరిపి, క్రొత్తగా రిసెర్చి చేసిన విషయాలు తెలుగు భాషాభివృద్ధికి ఎలా పనికివస్తవో ఆవిషయాలన్నీ మహాకవులూ, అధ్యాపకులూచేరి చర్చించే వీలుకల్పించాలి. అధ్యాపకుల, విద్యార్థుల రచనలకు ప్రభుత్వం పారితోషికాలివ్వాలి.

తిరుపతి వెంకటకవుల సాహిత్యయాత్ర లాగా మంచి ఉపన్యాసకులను, కవులనూ ఊరూరుత్రిప్పి, తెలుగుప్రాశస్త్యాన్ని ఉగ్గడిస్తూ ప్రజలలో, విద్యార్థులలో నూతన వుత్సాహాన్నీ, చైతన్యాన్నీ కలిగించాలి.

విద్యాశాఖలో తెలుగు అభివృద్ధిశాఖను వేరుచేసి తెలుగుకోసం నిరతమూ పరిశ్రమించేట్లు చూడాలి. ఈ శాఖలో క్రింది ఉద్యోగినుండి పై అధికారివరకూ తెలుగు కావ్యపరిచయమున్నవారూ, తెలుగుపై అభిమానము కలవారినీ నియమించి ధనవ్యయానికి వెరవక కృషిచేస్తే కొన్ని సంవత్సరాలలోనే ఆంధ్రభాషాభ్యుదయాన్ని చూడగలమేమో!

—

## చిత్ర జగత్

( 9 వ పేజీ కొరవ )

అలాటి ఆదర్శచిత్రాలు ప్రభుత్వమే నిర్మించాలి. అవని ప్రభుత్వం చేయలేనపుడు, సహాయంచేయాలి. అలాటి చిత్రాలకు సబ్సిడీలు యివ్వాలి.

"బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్సు దేశాలలో చిత్రాలకు ప్రభుత్వసహాయం పుష్కలంగా వుంది. మనదేశంలో ప్రభుత్వం ప్రోత్సాహం యివ్వకపోగా, విపరీతంగా పన్నులువేస్తుంది ప్రభుత్వం. సహకరించకుండా, సభ్యసమాజం ప్రోత్సహించకుండా, ఆరోగ్యకరమైన చిత్రాలు తీయడం ఎలా సాధ్యం?" – ఇవీ ఆయన మాటలు.

### గిరిజా కళ్యాణం

ఆదేరోజున తిరుచానూర్ లో ప్రముఖ నటి గిరిజ పెళ్ళిచేసుకున్నది. సినీ ప్రముఖులు అంతగా హాజరు కాకపోయినా, దాంపత్యం చిరకాలం వర్ధిల్లాలని, అలివేలు మంగ సాన్నిధ్యంలో పెళ్లిచేసుకున్నది. ఆ తర్వాత రిసెప్షన్, అలాటివేవీ లేకపోవడంవల్ల ఈవార్త చాలామందికితెలియదు. వరుడు: సన్యాసిరాజు. ఈ దంపతులను అభినందిస్తూ– శ్రీ కాగడా శర్మ గారు విందు యిచ్చాడు. 4 న జరిగిన విందుకు సాటి పత్రికలవారినికూడా ఆహ్వానించారు.

### శతమానంభవతి!

బి. సరోజాదేవి శత చిత్ర సుందరి అయింది. ఎ. ఎల్. ఎస్. ప్రొడక్షన్స్ వారి 'పెన్ ఎవల్ పెన్' ఆమె నూరవ చిత్రం. 'తిరుదాతే' అనే చిత్రంలో చిత్ర ప్రవేశం చేసింది ఈమె.

### అసభ్యకరమైన పోస్టర్లు ఆంధ్ర మంత్రి ఆగ్రహం

అసహ్యకరమైనపోస్టర్లు తుడిచిపెట్టమని మంత్రి శ్రీ కొండాలక్ష్మణ్ ఒక హెచ్చరిక పారేశాడు. సెన్సార్‌వారు ఆమోదించినంత మాత్రాన, జుగుప్సాకరమైనఫోటోలు పెద్దవిచేసి ప్రదర్శించడం భావ్యంకాదని ఆయన మందలించాడు. ప్రభుత్వంకూడా తగుచర్యలు తీసుకుంటుంది. ఎట్లా తీసుకుంటారో చూద్దాం.

### ఆర్టిస్ట్సు, టెక్నీషియన్సు కో ఆపరేటివ్ సొసైటీ

బొంబాయిలోని ఈ సంఘం, శ్రీ ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో ఒక చిత్రం నిర్మించడానికి నిశ్చయించుకున్నది. కథ శ్రీ ప్రసాద్ ఎన్నికచేశారు.

### పెళ్లిళ్ళు – విందులు

పూర్ణా పిక్చర్స్- డిస్ట్రిబ్యూటర్స్ అధిపతి శ్రీ. బి. కామరాజు గారి పెద్దబ్బాయి చి॥ మంగరాజుకు, మైసూరు ఫెర్టిలైజర్ కంపెనీ, చైర్మన్ శ్రీ వి. వేణుగోపాల్ గారి కుమార్తె చి॥ సౌ॥ మైత్రికి క్రిందటి సోమవారం నవంబరు 27 న మద్రాసులో ఘనంగా వివాహంజరిగింది. అబట్సబరీలో అపూర్వంగా అల్పాహార విందుకూడా చేశారు.

### మధుసూదనరావు హిందీ ప్రవేశం

'భోలా భాయ్' నిర్మించిన ఒలింపిక్ పిక్చర్స్‌వారు రెండవచిత్రం, నూతన్‌తో ప్రారంభించారు. విజయాలో షూటింగ్ ప్రారంభమైన ఈ చిత్రంలో సంజీవకుమార్, సులోచన ఎన్నికైనారు.

'అభిమన్యు' చిత్రంలో పునాపాటి అనిపించుకున్న మధుసూదనరావు కిది తొలి హిందీచిత్రం. దోబాభాయ్ దర్శకుడు ప్రత్యగాత్మ.

### బాగ్దాద్ దొంగ

పద్మగారి పిక్చర్స్ వారు 'బాగ్దాద్ దొంగ' కథతో ఒక చిత్రం తీస్తున్నారు, ఎన్. టి. ఆర్, జయలలిత, గీతాంజలి, పద్మనాభం, ముక్కామల, రాజనాల, నటవర్గం. యోగానంద్ దర్శకుడు, నారాయణరెడ్డి, కొసరాజు, సముద్రాల పాటలు వ్రాశారు. టి. వి. రాజు సంగీతం.

### టైగర్ 'అసాధ్యుడు'

టైగర్ ప్రొడక్షన్స్ అంటే తెల్సుగదూ. నెల్లూరు వహీల్యాను కాంతారావుగారి సంస్థ. చిత్రం రషెస్ చూపిన వారు సెక్సుపాకం దట్టంగానే వుందని అంటున్నారు. డబ్బింగ్ చిత్రాలతో డబ్బు చేసుకొన్న వహీల్యాన్ యిప్పుడు యీ స్ట్రయిట్ చిత్రంతో జయప్రదంగానే కస్తీ జరిపాడు.

టైగర్ ప్రొడక్షన్స్ వారి 'అసాధ్యుడు' పూర్తి కావచ్చింది. నటవర్గంలో కృష్ణ, కె. ఆర్. విజయ, వాణిశ్రీ, రాజబాబు, చలం వున్నారు- రామచంద్రరావు డైరెక్టరు, అనిశెట్టి రచన.

### మాయమైన మగువ

హాలీవుడ్ అందాలనటి మియాఫారో, ఇండియావచ్చి మాయమైంది. 16 నెలలు సంసారంచేసి, ఫ్రాంక్ సినాట్రాతో తెగతెంపులు చేసుకున్నది మహర్షి మహేష్ యోగి వద్ద ఆధ్యాత్మిక విద్యార్థి కాదలచుకున్నది. ఇటీవల ఢిల్లీవచ్చింది. ఆతర్వాత కనిపించలేదు. పెద్దహోటళ్లలో దిగలేదు. ఏ ఆశ్రమంలోనో మారుపేరుతో, జపం చేసుకుంటాందని ఎయిర్ లైన్సు సస్థ భావించింది ఈ మిస్టరీ వెల 64 వేల రూపాయలు.

—

## ప్రశ్నోత్తరావళి

(9 వ పేజీ కొరవ)

పోయినందుకుకాదు. సభ్యతకూడా లేనందుకు, చదువులవిలువ తెలుసుకోలేనందుకు.

**బుజ్జిబాబు, అమ్మవారిపాలెం.**

ప్ర: సినిమాలలో సెక్సుపెట్టకపోతే అభివృద్ధిలోకి రావంటారా?

జ: ఎందుకంటాను. బజార్న బడనంత మాత్రానసంసార స్త్రీలలోసంస్కారం, ఔన్నత్యం లేదంటామా?

**కె. అరుణ, గద్వాల.**

ప్ర: స్త్రీ పురుషుని అందాన్ని, ధనాన్ని, డిగ్రీలచూచిప్రేమిస్తుంటుంది-నాస్నేహితురాలు హృదయసౌందర్యాన్ని, సంస్కారాన్నిచూచి ప్రేమిస్తుందని-నేను వాదించుకుంటున్నాం. ఏది కరెక్టు?

జ: సౌందర్యం, సంస్కారంవున్న హృదయంకోసం చేసే మీప్రయత్నం ఫలించిందా?

**ఎన్.వి. దుర్గాప్రసాద్,నెల్లూరు**

ప్ర: పూలరంగడు ఈసంవత్సరం వుత్తమ చిత్రం కాగలదా?

జ: 'ఆత్మగౌరవం'నుపూటుగావిమర్శించామని, ఈసారి 'పూలరంగడు' మద్రాసులో ఇంకా చూపించలేదు. అక్కినేనివారుకూడా రామారావువంద్దాలోకి వచ్చేశారు.

**పి. పుల్లయ్య, సైదాపురం.**

ప్ర: నేనొక డిటెక్టివ్, రొమాంటిక్, థ్రిల్లర్ తీయాలనుకుంటున్నాను.

జ: మీవుల్నోనేనా! తీసిపారేయండి, ఇంకా ఆలస్యం దేనికి!

**మోహనరెడ్డి కొడివాక**

ప్ర: నేనొక అమ్మాయిని, నా స్నేహితుడొక అమ్మాయిని ప్రేమిందాం. కాని నేను ప్రేమించిన అమ్మాయి నా స్నేహితుని, వాడు ప్రేమించిన అమ్మాయి నన్ను ప్రేమించింది.

జ: బాబూ! మీరు మీరు ఎలాగోసర్దుకోండి. మరొకళ్ళతో చెప్పడం ఏంమర్యాద? తీరా ఇలా బయటపెడితే, అయిద్దరూ మీ యిద్దర్నీ ప్రేమించడం మానేస్తారు, ప్యార్!

**పి. కృష్ణయ్య పొదలకూరు**

ప్ర: సూర్యకాంతంగార్కి ఎంతమంది పిల్లలంటే జవాబుచెప్పరు మీరు కారణం?

జ: అదిర నోటికి, దేనికి దడిసి. మీకేం ఎక్కడోవున్నారు. నేను యిక్కడ మద్రాసులో వుండేవాణ్ని!

## పంచాంగం

### జ్యేష్ఠకార్తె

డిసెంబరు 16 తేదిపగలు గం. 12-37 నిమిషములవరకు జ్యేష్ఠకార్తె.

### ముహూర్తములు

డిసెంబరు 10, 11 తేదీలు ముహూర్తములు.

### డిశంబరు తిథులు

| | | | | |
|---|---|---|---|---|
| 9 శని | అష్టమి | మ. | 3-10 | గం. ప. |
| 10 ఆది | నవమి | సా. | 4-16 | ,, |
| 11 సోమ | దశమి | రా. | 6-08 | ,, |
| 12 మంగళ | ఏకాదశి | రా. | 7-54 | ,, |
| 13 బుధ | ద్వాదశి | రా. | 9-54 | ,, |
| 14 గురు | త్రయోదశి | రా. | 11-55 | ,, |
| 15 శుక్ర | చతుర్దశి | రా. | 1-45 | ,, |

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

### బాపట్ల డి॥ ము॥ కోర్టులో

S. C. 463 of 59. E. P. 12 of 67.

చంద్రమౌళీశ్వరస్వామి టెంపుల్ - గుడిపూడి – Represented by Trustee పై వెంకటరావు — డిక్రీహోల్డరు.

చింతమనేని సీతారామయ్య—జె. డెట్టరు.

గుంటూరు డి॥ బాపట్ల సబ్ డి॥లో చేరిన గుడిపూడి గ్రామంలో జె. డి. కి జప్తుఅయి, ఇస్తిహారుఅయి వేలంకావలసిన స్థిరాస్తి వివరం:- డి॥ నెం. 266/3 కులో యు 0-87 సెంట్లు (0-35) హెక్టార్ల తేరీ మాగాణి భూమి పూరా. సర్కారుపాట రూ. 4000/- లు.

వేలం వాయిదా 8-1-68 తేది.

_K S. R. ఆంజనేయులు—అడ్వకేటు




*** మా మద్రాసు సినివిలేఖరి ***

★ 'చిత్రపురి'లో ఎన్. టి. ఆర్. స్టూడియో నిర్మాణ ప్రారంభం
★ దారాసింగ్‌కూడా నిర్మిస్తాడట!
★ ప్రత్యగాత్మ బొంబయి బదలీ:
నాలుగు హిందీచిత్రాలకు దర్శకత్వం
★ భారతీయ చిత్రాలస్థితి-
సుందరలాల్ నహతా అభిప్రాయాలు
★ గుట్టుగా జరిగిన 'గిరిజ' కళ్యాణం

## రామకృష్ణ- ఎన్. ఎ. టి. కంబైన్ ఫిలిమ్ స్టుడియో

హైదరాబాదులో ప్రభుత్వం నహకరించి, ఏర్పాటుచేస్తున్న 'బ్రహ్మానంద చిత్రపురి'లో ఎన్ టి. రామారావుకు కేటాయించిన 22 ఎకరాల నేలలో స్టుడియో నిర్మాణానికి వునాదులు తియడం ప్రారంభమైంది. నవంబరు 1 'చిత్రపురి' ప్రారంభోత్సవం జరిగింది. నవంబరు 22 ఉదయం 6-45 కి ఈ స్టుడియో వునాదులను ప్రారంభించారు. ఈ స్టుడియో సౌండ్ స్టేజి 145 అడుగుల పొడవు, 75 అడుగుల వెడల్పు, 45 అడుగుల ఎత్తు వుంటుంది. ఇది దేశంలోకెల్లా పెద్దఫ్లోర్ అవుతుందట.

ఈ స్టుడియో నిర్మాణం నాలుగునెల్లలో పూర్తి అవుతుంది. తెలుగు ఉగాదినాడు, రామకృష్ణ, ఎన్. ఎ. టి. వారి స్వంత చిత్రాలు రెండు ప్రారంభిస్తారట ఈస్టుడియోలోనే. ఈ రెండు చిత్రాల కథలు, స్క్రీన్‌ప్లేలు సిద్ధంగావున్నాయి. కథ, స్క్రీన్‌ప్లే రచన ఎన్. టి. రామారావు. తీరుబడి వుంటే, రెండు చిత్రాలను ఎన్. టి. ఆర్. డైరెక్టు చేస్తాడు. మొదటి చిత్రం 'వరకట్నం', రెండవది 'అల్లూరిసీతారామరాజు'. అల్లూరి చిత్రంపై కొన్నివీడ్లుగా అర్ధాటం జరుగుతున్నది. ఈ రెండు చిత్రాలకు మాటలు వడాల వ్యాకారట.

చిత్రపురిలో స్థలం తీసుకున్న తర్వాత, ఈ మూడు వారాలుగా చదును చేయడం, వాస్తుపూజలు జరిపించారు. ఒక ఫ్లోర్ నిర్మాణంప్రారంభించారు. ఫ్లోర్ 132-60-30 అడుగుల కొలతలలో వుంటుంది. మార్చివాటికి నిర్మాణం పూర్తి అవుతుంది. అంటే మొదట చెప్పిన దానికన్న ఇది దిన్నది. అయితే ఇందులో సౌండ్‌గదులు, కెమెరాకాబిన్, మేకప్ గదులు, కాస్ట్యూమ్ గదులు, ప్యాడర్స్ బృందానికి, డైరెక్టరు ప్రత్యేకగదులు, కాంటీన్, రిహార్సల్ గదులు వుంటాయి. నిర్మాత, స్టుడియోలో కాలుపెడితే, ఏ విషయానికి అటుటకు వెళ్లవలసిన అవసరం వుండదు. దీని ఖరీదు అయిదు లక్షలు.

రెండోఫ్లోర్ శ్రీ రామారావు వద్ద రికార్డింగ్ పరికరాలు, కెమెరా, 70 లైట్లు ఉన్నాయి. వీటిని మొదటి ఫ్లోర్‌కు కేటాయిస్తారు. దేశంలోకెల్లా పెద్దది అయ్యే ఫ్లోర్‌లో ఒకేసారి అరుసెట్లు వేయవచ్చు. ప్రధానంగా మూడుసెట్లు, వరండాలలో మూడుసెట్లు వేసుకోవచ్చు. ఈ వరండాల పైనవే, అనేక గదులుంటాయి. ప్యాడర్స్ బృందానికి వసతివచ్చేది. ఈ ఫ్లోర్‌లో 'రామ పట్టాభిషేకం' ముహూర్తం జరువు కారు. ఇది సీతారామ కళ్యాణానికి రెండవ భాగం. దీనిని రంగుల్లో నిర్మిస్తారు. దీనిలో రాముడు, రావణుడు పాత్రలు శ్రీ రామారావే ధరిస్తాడు!

ఇక్కడే మరో స్టూడియో నిర్మించే శ్రీ ఎల్. వి. ప్రసాద్‌గారితో వీరు ఒప్పందం చేసుకున్నారు. సౌండ్ రికార్డింగ్ సౌకర్యాలు వారికి అరువిచ్చి, వారి లాబొరేటరీ సౌకర్యాలు వీరు ఉపయోగించుకుంటారు.

స్టుడియోలకు నమీపంలోనే, ఒకపెద్ద హోటల్‌గా నివానగృహం ఏర్పరచుకోవాలని శ్రీ ఎన్. టి. ఆర్. ప్రయత్నం. వీరు హైదరాబాదులోనే స్థిరపడిపోతారట. అందుకే యిద్దరు కొడుకుల్ని హైదరాబాదులో చదివిస్తున్నాడు.

ఇప్పటికే శ్రీ అక్కినేని హైదరాబాదులో ఉంటున్నాడు. రామారావు కూడా తరలివస్తే, తెలుగు సినివరిశ్రమలో ముప్పాతిక భాగం హైదరాబాదుకు మారినట్టే. వచ్చే దీపావళికి ఈ వని జరుగుతుందట

## హైదరాబాదులో దారాసింగ్ స్టుడియో

హైదరాబాదు చిత్రపురిలో హిందీ నటుడు, మల్లయోధుడు దారాసింగ్ స్టుడియో నిర్మించడానికి నిర్ణయించుకున్నాడట. ఆంధ్ర ప్రభుత్వం యిస్తున్న సౌకర్యాలు ఈయనను బాగా ఆకర్షించాయి. దారాసింగ్ ఇటీవలనే, మల్ల ప్రదర్శనలో పాల్గొన్నాడు.

## ప్రత్యగాత్మ హిందీ చిత్రం!

ప్రత్యగాత్మ తెలుగు చిత్రాలకు గుడ్‌బై చెప్పి బొంబాయి చేరుకున్నాడు. ప్రస్తుతం వాలుగు హిందీ చిత్రాలు డైరెక్టు చేయడానికి ఒప్పుకున్నాడు. బి. కె. ఫిల్మ్‌స్‌వారి 'ఉమీద్ పే దునియా జీతిహై' అనే చిత్రం డైరెక్టు చేస్తున్నాడు. రాజశ్రీ, త్రిలోక్ చందర్, విక్కు కపూర్, తోహర్, మహమూద్ నటవర్గం.

## మనచిత్రాల ప్రమాణాలు: సుందరలాల్ నహతా

ఇటీవల శ్రీ సుందరలాల్ నహతా 'సొసైటీపీపుల్'కి ఒక విజ్ఞప్తిచేశారు. అది మరేమీకాదు, ఇంగ్లీషుచిత్రాన్ని ఆదరించినట్టే, భారతీయ చిత్రాలను ఆదరించి, మంచిచిత్రాల నిర్మాణానికి ప్రోత్సాహించమని. 'సొసైటీ పీపుల్' అంటే వీటిటి? నభ్యనమాజం అనా, నభ్యతగల ప్రజలనా, నమాజంలోని ప్రజలందరూ అనా? 'సొసైటీ పీపుల్' అనేమాట, హైక్లాస్ ప్రజల్ని అంటారు. అలాటివారుచూస్తే చాలునని వారి అభిప్రాయమేమో!

"ఇటు ప్రభుత్వము, నభ్యనమాజం ఆదరించకపోతే పిపిలిం నిర్మాతా మనలేడు. తమచిత్రాలలో ప్రమాణాలు నెలకొల్పడానికి కృషిచేయలేడు.

"జనం, ప్రభుత్వంఅపాటివోమియిస్తేగాని, మంచి చిత్రాలమీదికి నిర్మాతదృష్టి మరలదు" అని వారి అర్థం. అంతేగాని తామే ఉన్నతప్రమాణాలుగల చిత్రాలుతీసి జనానికి చూపించేస్థైర్యంచూపలేరు.

"నిర్మాణానికి డబ్బు సేకరించడమే ఒక సమస్య అవుతోంది నిర్మాతలకు. రెండవది ప్రభుత్వంవేసే వన్నులు. ఈ కష్టాలన్ని గడది, చిత్రం విడుదలచేస్తే నభ్యనమాజం అది ఉన్నత ప్రమాణంలో శోదించారు ఆలా అనడంతప్పు. ప్రజాస్వామ్యదేశంలో ప్రజలకు కావలసిన చిత్రాలేయిస్తాం. అన్ని మందివేయివ్వాలంటే ఎలా! చిత్రాలు ప్రజలకు వినోదం కలిగించాలి, ఆదర్శాలు ప్రబోధించాలి. కాని

—కొరవ 8 వ పేజీలో



'పెద్దక్కయ్య' లో ప్రేమసితారా వాయిస్తున్న వాణిశ్రీ. చంద్రమోహన్.

# ★ ప్రశ్నోత్తరావళి ★

**వి. శాంతి, నెల్లూరు**

ప్ర: ఈమధ్యగిరిజనటించడంలేదుకారణం?

జ: యాభైవేలరూపాయలు కట్నమిస్తానని, వరాన్వేషణ సాగిస్తోంది, పెళ్లికొడుకు దొరికాడులెండి, మీరేం ఇదవవద్దు.

**ఎన్. ఎన్. రెడ్డి, బత్తులపల్లి**

ప్ర: సినిమాలలో చేరాలంటే పూనాలో ఒక శిక్షణాలయం ఉన్నదట, అడ్రసు చెబుతారా?

జ: ఫిలిం ఇన్‌స్టిట్యూట్, పూనా.

**జి. మునిరెడ్డి, కలిచేడు**

ప్ర: ఏమండీ, ఎడిటర్‌కు జర్నలిస్టులకు తేడా ఏమిటి?

జ: అన్నదమ్ముల మధ్యవున్న తేడాయె.

**యుగంధరశ్రీ, హై. బాద్**

ప్ర: ప్రతి సినిమాలోను అర్థం ప్రయోజనం లేకపోయినా 'కామెడీ' ప్రవేశపెట్టడం ఎందుకు?

జ: డబ్బు రాబట్టాలనే పిచ్చిభ్రమలు పోగొట్టుకోడానికే.

ప్ర: తెలుగులో ఒక్కటి స్త్రీపాత్ర లేకుండా సినిమా తీస్తే!

జ: లారెన్స్ అఫ్ అరేబియా లాగానా!

**సి. హెచ్. చలమయ్య, ఖుచ్చి**

ప్ర: స్త్రీకి పురుషునిపై ఎప్పుడు విరక్తి కలుగుతుందో చెప్పగలరా?

జ: కాను ప్రేమించిన పురుషుడు, తనను కాదని, శత్రువుని పెళ్ళాడినప్పుడు.

**స్త్రీ కోరినవుడు.**

**యాసేన్ బాషా, కనిగిరి**

ప్ర: స్త్రీ తనంతట తానేవచ్చి వివాహమాడమని కోరినవుడు ఆంగీకరిస్తే!

జ: ఆమె నిరాకరించినవుడు, విడాకులకు సిద్ధంగా ఉండగలగాలి.

**ఐ. కె. రెడ్డి, ఖుచ్చిరెడ్డిపాళెం.**

ప్ర: "ఏమండీ! ఒక ప్రఖ్యాత సినివిలేఖరి నెల్లూరునుండి వచ్చేవత్తిక్రలో ఎన్. టి. ఆర్. ను గురించి విమర్శించడం విడిచిపెట్టలేదు.

జ: మీ నుదీర్ఘమైన ఉత్తరాన్నంతా చదివి, ఆ వత్తిక, విలేఖరి ఎవరో గ్రహించాను. కాని, పాపివత్తికను గురించి, పాపి పత్రికా రచయితనుగురించి విమర్శించడం మేం పాటించే పత్రికానభ్యతకు విరుద్ధం అవుతుంది.

**మహాదేవపట్నం, నెల్లూరు.**

ప్ర: ఒక హాస్యభరిత సాంఘిక, జానపద చిత్రం నిర్మించదలచాం.

జ: దానికి మాస్యాన్నదంగానేవుంది మీప్రయత్నం.

**ఎ. ఎల్. నారాయణ.**

ప్ర: తాను చదువుకోక, ఇతరుల చదువు చూది అనహ్యించుకొనేవారిని మీమని పిలవాలి?

జ: పాపం అని జాలిపడాలి! చదువులేక

—కొరవ 8 వ పేజీలో

## తెనాలి డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

O. S. No. 312 of 1965. E. P. No. 104 of 1967.

కొప్పాక సాంబయ్య ... —డిక్రీహోల్డరు

(2) కొండూరు పెటయ్య (3) తాడికొండ పెంటయ్య—జె. డెట్టర్లు.

2, 3 జడ్జిమెంటు డెట్టర్ల తాలూకు జప్తయిన వేలం కావలసిన స్థిరాస్థివివరం:-

2-వ జెడ్జిమెంటు డెట్టరు తాలూకు ఆస్తి:-

(1) గుంటూరు డిః పొన్నూరు నబ్ డిః యిలాకా పొన్నూరుగ్రామం తాలూకు డిః నె. 123 రు యు 1-85 ట్టు మాగాణి మిండామడె యు 0-50 ట్టుకు హద్దులు:- [తూ] పొన్నూరుకాల్వ [ద] తాడికొండ వెంకటనుబ్బమ్మ తాలూకు తూమి [వ] వంటకాల్వ [ఉ] తాడికొండ ఓంకారం. యు 0-50 శె.ట్టు మాగాణితూమి. నర్కారుపాట రూ. 2200/- లు.

(2) డిః నె. 137 రు యు 13-70 ట్టు మిండామడె యు 0-55 ట్టు మాగాణి తూమికి హద్దులు:- [తూ] తాడికొండ శేషయ్య [ద] తాడికొండ కోటయ్య [వ] పొన్నూరుకాల్వ [ఉ] వంటకాల్వ. యీ హద్దులమధ్య యు 0-55 శె.ట్టు మాగాణితూమి. నర్కారుపాట రూ. 2300/- లు.

(3) డిః నె. 52/2 రు యు 9-70 ట్టు మిండామడె యు 0-50 శె.ట్టు మాగాణితూమికిహద్దులు:- [తూ] పత్తిపాటి వెంకటన్నయ్యతూమి [ద] తాడికొండ బ్రహ్మయ్య [ప] తాడికొండ వెంకటస్వామి [ఉ] తాడికొండ రామవులు. యీ హద్దులమధ్య యు 0-50 శె.ట్టు మాగాణితూమి. నర్కారుపాట రూ. 2200/- లు.

(4) గుంటూరు డిః పొన్నూరు నబు డిః యిలాకా పాత పొన్నూరు గ్రామంలోని మునూరు యు 0-10 శె.ట్టు యింటిస్థలమున్నూ యిందులోగల రెండుపూరియిళ్లకు హద్దులు:- [తూ] తాడికొండ వెంకటస్వామి యిల్లు [ద] గట్టి [ప] తాడికొండ పేరంటాలు వగైరా [ఉ] కొప్పాక పిచ్చయ్య. యీ హద్దులమధ్య యు 0-10 శె.ట్టు స్థలం. యిందులోని పూరియిండ్లు. నర్కారుపాట రూ. 2200/- లు.

3-వ జెడ్జిమెంటు డెట్టరు తాలూకు ఆస్తి:-

(5) గుంటూరు డిః పొన్నూరు నబు డిః యిలాకా పాత పొన్నూరు గ్రామంలోని 10/75 దొరునెంబరుగల మునూరు యు 0-03 ట్టు స్థలమున్నూ యిందులోని పూరియింటికి హద్దులు:- [తూ] వంటాయతి ఐతారు [ద] తాడేపల్లి భూషయ్య యిల్లు [వ] వంటాయతి ఐతారు [ఉ] లైబ్రరీ. యీ హద్దుల మునూరు యు 0-03 శె.ట్టు స్థలమున్నూ. యిందులోని పూరియిల్లున్నూ నర్కారుపాట రూ 400/- లు.

(6) గుంటూరు డిః పొన్నూరు నబు డిః యిలాకా పొన్నూరుగ్రామం తాలూకు డిః నె 312 రు యు 7-82 ట్ట మిండామడె యు 1-00 ట్ట మాగాణి తూమికి హద్దులు [తూ] తాడికొండ పేరంటాలు వగైరాంతూమి [ద] కాల్వ కొంతవరకు మర్రిపాలెం వెంకటప్పయ్యల తూమి [వ] మంగళితోవు [ఉ] తాడికొండ బ్రహ్మం యీ హద్దులమధ్య యు 1-00 మాగాణితూమి నర్కారుపాట రూ. 4500/- లు. వేలం వాయిదా 11-12-67 తేది, వర్షర్ హియరింగు 22-12-67 తేది.

—సి. హెచ్. శివరామయ్యచౌదరి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

## జిమ్మీక్రైతు

| | |
|---|---|
| సంవత్సరం చందా | రు. 12-00 |
| 6 మాసములకు | ,, 7-00 |

అంతకు తక్కువకాలమునకు చందాబడదు.

## పబ్లిక్ నోటీసు

★★★

గుంటూరుజిల్లా, తెనాలి కాపురస్తుడు, వ్యక్తితం నెల్లూరుకాపురం పబ్బిశెట్టి వెంకటేశ్వరులు మనుమడు వెంకటనుబ్బారావు తెలియజేయునదిః- మా తండ్రి వెంకటేశ్వరులు తెనాలిలో మా ఏకార్జితమైన మిద్దె యిల్లు - రాతిస్తళము - మూడు అంగడి కొట్లు వదలి చనిపోయినందుకు, అందులో అయనకు పిన్నైక వుత్తుడనైన నాకు శ్రీ భాగమును, నా తల్లి కాయారమ్మకు శ్రీ భాగమును ఉంటున్నది. నాకు నవ్వము కలుగజేయు ఉద్దేశంతో మాతల్లి అబద్ధపు రాతీలు రాపుచున్నది. వాస్తవము ఆమెకు ఎవరు అవ్వ ఇచ్చినప్పటికి అట్టి రాతీలు నన్నుగాని, నా తాలూకు ఆస్తిని గాని బద్ధవరచవని తెలియజేయడమైనది.

—పబ్బిశెట్టి వెంకటనుబ్బారావు,
నెల్లూరు, 2-12-67.

## మంథిని డిగ్రీ ము॥ కోర్టులో

(జిల్లా — కరీంనగరం)

O. P. No. 4 of 1967.

బడితెల సావిత్రి - భర్త బి గంగాధర్ (వయస్సు 28 సంలు) నివాసం - మంథిని జిల్లా - కరీంనగరం ---పిటిషనరు.

బడితెల లక్ష్మీబాయి వగైరా - తదితరులు ... —రెస్పాండెంట్సు.

క్రయిముః- మంథిని పోస్టుఆఫీసులో ఓ॥ శే॥ బడితెల గంగాధర్ పేర వారి సేవి గ్సుఅకౌంట్సు ప్యాస్‌బుక్కు 23894 నెంబరుక్రిందగల మొత్తం రూ. 8500-06 పైనలు గురించి ఇండియన్ సక్సెషన్ ఆక్టు సెక్షన్ వెం. 372 రు॥ద సక్సెషన్ సర్టిపికెట్టు ఒసంగుటుకు:-

పైనుదహరించిన క్రయింలో నూదించిన మొత్తం రూ. 8500-06 పైనలు గురించి సక్సెషన్ సర్టిపికెట్టు ఒసంగవలెనని పైన పేర్కొనబడిన పిటిషనర్ బి. సావిత్రిగారు దాఖలు చేసుకొన్న ఓ. పి. నెం. 4/67 రు 20-12-67 తేదినాడు విచారణకై పెట్ట బడినది. కావున దీని కాలాకు ఎవరికేని, యే దేని హక్కుభాగము లేక అభీవణలు వున్నచో పై తేదిన పగలు 11 గంటలకు పై కోర్టులో వ్యయముగాగాని లేక ప్లీడరు గారి ద్వారాగాని హాజరై తన అభీవణలు తెలుపుకొనవచ్చును. లేదో పైకేను చట్ట రీత్యా తీర్పుచేయబడును. ఆ పిదప యెట్టి అభీవణలు స్వీకరించబడవు.

—జి. శ్రీరాములు,
పిటిషనరు అడ్వకేటు - మంథిని.

## కావలి సబ్ కోర్టులో

O. P. No. 69 of 1966.

(1) నెల్లూరు చినరామచంద్రారెడ్డి వగైరా ... —పిటిషనర్లు.

(12) కొవలె చంచమ్మ (28)తుక్కా వెంకట్రామిరెడ్డి (24) యేటూరి రమణారెడ్డి ... —రెస్పాండెంట్లు.

పిటిషనర్లు పై నెంబరున పాపకు లో దావాయున్నా, ఐ. ఎ. నె. 214/67 రున లేటు 2-వ పిటిషనరు నెల్లూరు శ్రీనివాసులురెడ్డికి మూడవ పిటిషనరు అయిన తల్లిని వార్యుగాజేర్చునని పిటిషనయున్ను పెట్టినందుకు మీకు నోటీసు నిమిత్తము 23-12-67 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆ దినం పగలు 10 గంటలకు మీరు పై కోర్టుకు హాజరై మీ అభీవణలు తెల్పుకోవలయును.

—వంశీరు రమణారెడ్డి - అడ్వకేటు.

# మాతృహృదయం

శ్రీ పి. శంకరయ్య బి. ఏ., బి. ఇడి.

"ఇంతకు తవ్వంతా నాదేనంటారు" అంది రాజేశ్వరి, నటనయనాలతో, బొంగురు పోయిన గొంతుకతో!

'అవును. ముమ్మాటికి నీదే!' విదిలించేశాడు శ్రీనివాసరావు. తమ్ముడు గోపాలరావు వ్యాసిన వుత్తరం చదివినప్పటినుంది శ్రీనివాసరావు మనస్సు పరిపరి విధాల పోయింది. పీదో తెలియని బాధ, సిగ్గు అతడిని ముంచివేశాయ్. గోపాల్ అలా బాధపడడానికి పూర్తిబాధ్యత రాజేశ్వరిది, ఆమె చెల్లెలిదికాదాను. లేకపోతే గోపాల్ అలా బాధపడుతూ వుత్తరం రాయాల్సిన అగత్యం పీర్పడేదికాదు.

'అన్నయ్యా! నీపై ఎప్పటికి నాకున్న గౌరవభావం కించిత్తుకూడా తగ్గిపోదు. ఆ గౌరవభావంలో ఏలాంటి మాలిన్యంలేదు. మీ మరదలు కూడా, మీరు చేసిన సహాయాన్ని ఎన్నటికి మరువలేమని అంటున్నది. వదినకు, మా నమస్కృతులు. బాబు క్షేమంగావున్నాడనిభావిస్తున్నాం!'

వారానికొక వుత్తరం గోపాలరావు వ్రాస్తుండేవాడు, శ్రీనివాసరావు దంపతులకు. అనలు గోపాలరావు ఎవరోకాదు; న్యాయాన శ్రీనివాసరావు తమ్ముడు. అతడు దూరంగా వేరేవూరిలో గుమాస్తావుద్యోగం చేసుకుంటున్నాడు.

తల్లిదండ్రులిద్దరు పోయిన తరువాత, అన్నదమ్ములిద్దరు విడిపోయారు. వ్యాపారంలో మంది లాభాలుగడించి, శ్రీనివాసరావు లక్షల కాధిపత్యం వహించాడు. కాని అతగాడికి సంతానయోగ్యం కలుగలేదు. అందుమీదట తమ్ముడి కుమారుణ్ణి దత్తత తీసుకొన్నాడు.

దత్తత ఎవరితీసుకోవాలి అనేసమస్య మీద గతంలో ఒకదిన్న తుపాను చెలరేగింది. శ్రీనివాసరావు అసమస్యను పరిష్కారం చేసివేశాడు.

అయినా, అతుపానుదాయలు యింకా వనిచేస్తున్నట్లు, తమ్ముడువ్యాసిన వుత్తరం వలన స్పష్టవడిందతగాడికి. తమ్ముడు నిష్ఠూరంగా ఏమి వ్రాయలేదు, తన వుత్తరంలో.

తన బాధ, అసమర్థత వ్యక్తపరుస్తూ వ్యాకాడు-''అన్నయ్యా! మేముదరిద్రులమే. ఈ విషయం నీముందు అంగీకరించటం, మాకేం అవమానంగా లేదు అభగవంతుడు, మాలాంటి దరిద్రులకే గంపెడంత సంతానాన్ని యిచ్చాడు. ఏం చేస్తాం! మీలాంటివాళ్ళ కడువున వుట్టినా, నకల సౌకర్యాలు అనుభవించేవాళ్ళు

''ఇలాంటి నన్ను నహృదయంతో, అప్యాయతతో అదరించి యింతవరకు సహాయం చేశాయి, చేస్తున్నారుకూడాను. మా అబ్బాయిని దత్తత చేసుకున్నాడు. దీనికి మేమెంతో ఋణపడివున్నాం! అయినా పరిస్థితులు ఎవ్వుడూ ఒకేమాదిరిగా వుండవు. మా దురదృష్టమను కుంటాను. వారంరోజులక్రితం, మా వదిన గారి చెల్లెలు మమ్మల్ని గురించి పిచేవో అన్నది. ఇది మా ఆరోపణకాదన్నయ్యా! న్యాయాన మేము విన్నది.

''తినడానికి తిండిలేనివాళ్లు ఎందుకు కనాలి గంపెడంత సంతానాన్ని? కని దేశాలమీద వదలడానికా... మాఅక్కయ్య ఏదో దయతలచి సహాయం చేస్తుందికాబట్టి, యిక్కడతిని కులుకుతున్నారు, లేకపోతే ఎటు పోయేవాళ్లో, అడుక్కుతింటూ'' యిలాగా మాప్రక్కింటినుంది అవిదమాటలు వినిపించాయ్! ఈ మాటలకు అంతగా మేము బాధపడలేదు. ఎందుకంటే, నిజంగా మా వదిన చలువవల్లే మేమిలాగ వున్నామన్న విషయం మరువలేం!

''కాని మళ్లీ వెనువెంటనే, యింతకంపె తివ్రమైన ఆరోపణ నాపై వదవేసిందన్నయ్యా! మనుష్యుల్ని ఒకరినొకరు ఏందుకు ద్వేషించుకుంటారో – కారణాలు ఎవ్వుడూ అలోచించేవాణ్ణికాదు. ప్రవంచంలో యీర్ష్యలు, కార్పణ్యాలు, ద్వేషాలు ప్రబలిపోతున్నాయ్! అ ఛాయలే అవిదలో చూదాను. అవిద కుమార్తెకి పోటీగా, బాబును మీదగ్గరకువ.వించామట. పైగా వాళ్లకు మీ వహాయ, నహకారాలందచేయ కూడదని నా అదేశమట ఈ విషయాలన్ని ధ్వవపరుస్తూ, మీకు వుత్తరం వ్రాశానట. మా వదినగారే న్యాయాన అవిదతో విన్న వించిందట, యీ విషయాన్ని.

''చూదావా అన్నయ్యా! ఎంతటి నిచమైన ఆరోపణలు జరిగిపోయాయో! మన బాల్యంలోని విషయం, అప్పుడప్పుడు న్మృతిపథంలో మెదలుతుంటుంది. మనం నాన్నగారి ఆకారం వుణికి పుచ్చుకొన్నాం. ఇంతటి గొప్ప ఆకారాల హృదయాల్లో అతి మెత్తదనాన్ని భగవంతుడు సృష్టించాడని– అమ్మ అంటుండేది. ఇది మన మేనమామల పోలికనికూడా అమ్మ చెబుతుండేది. ఇలాంటి నేను, మీకిలాగు వుత్తరం వ్రాయగలిగే మనస్థయిర్యం వస్తుందని కలలోగూడ వూహించలేను.

''ఈవిశాలప్రవంచంలో నలుగురిలాగ మా పిల్లలు బ్రతకడానికి, తగిన సహాయాన్నిభగవంతుడు కలుగజేయకపోతాడు మేమిద్దరం వువవాసాలు గడిపినా, మాపిల్లలకు మంచి భవిష్యత్తుని కలుగజేసే ప్రయత్నంలో మరణానికైనా వెనుదీయడు! అంతే వక్రమార్గాన వయస్తానని అపోహవడవద్దు ఇలాంటిశక్తి, యుక్తి నాలో ఏకోశాన కనిపించవు!

''అన్నయ్యా! యీ విషయాన్ని మీరు అస్తే పట్టించుకోకండి బాబును తీసుకెళ్ళాలనుకుంటున్నాను. క్షమించన్నయ్యా యిలా వ్రాసినందుకు.

''నమస్కృతులతో,
''తమ్ముడు-గోపాలరావు''

తమ్ముడువ్యాసిన వుత్తరం చదివిన తరువాత అతడి హృదయాంతరాళంలో వువ్వెత్తుగ దుఃఖతరంగాలు లేచాయి. అతడితో నమానంగా రక్తం పంచుకవుట్టిన సోదరుడు దుఃఖాశ్రువులతో కళ్ళెదుట గోచరించాడు. కర్తవ్యనిష్ఠతో తాలిగా చూస్తున్నట్లు గోచరించిందతగాడికి. అతడి హృదయం నంక్షోభంతో ఘూర్ణిల్లింది. కారంగ క్షానవదల్తా చవ్వన యీ విషయం తేల్చివేయాలనుకున్నాడు.

రాజేశ్వరి, భర్తవదనం చూడటంతోటే స్తబ్ధురాలయింది. అవిదమాటలంటాని ఖిలా వ్యతిమగా వుండిపోయింది. ''వయస్సు వచ్చినతరువాత వ్యతిమనిషికి, సిగ్గు, ఎగ్గు అనేవి అవనరం. ఈ వుత్తరం చదువు. తెలుస్తుంది; తమ చెల్లెలి వ్యయోఆకర్తవ్యం ప్రశాంత జీవితాల్లో, కారుచిచ్చులు పోయటమే ధ్యేయంగావుంది మీచెల్లెలుకు!'' అంటూ వుత్తరం అవిద వదనంకేసి విసిరేశాడు శ్రీనివాసరావు.

రాజేశ్వరి, తన వంపార జీవితంలో ఎన్నడు యిలాంటి కఠినోక్తులను వినలేదు, వదలేదుకూడాను. అవిద అలిమానంకట్టలు తెంచుకవ్యవహించింది. అందుమీదట మౌనవదనంతో అంది–''యిక ఎంత మాత్రం నేనక్కడ వుండలేను!''

''ఇంతవరకు తమరుచేసిన ఘనకార్యం చాలు. అవనరం అనుకుంటే దయచేయండి; యిక్కడ మీరిగిపోయిందేమి లేదు!''

''అయితే యా ఇండికే వెళ్ళిపోతున్నాను!'' అంటూ రాజేశ్వరి తన గుడ్డలను నర్దుకోసాగింది.

ఈలాంటి బెదిరింపులు యిదివరకు చాల జరిగాయి. అయితే క్రియారూపంలోకి రాలేదు. వ్యక్తితం ఆ రూపాన్ని సంతరించుకుంది. శ్రీనివాసరావు యీ సారి అవిదను క్షమించవదలచుకోలేదు. అనలు తప్పంతా ఆతడిదేనను కొన్నాడు.

కారణం ఏమిటంటే తొలత–రాజేశ్వరి తన చెల్లెలు కుమార్తెనుదత్తత తీసుకొందా

బాబు వచ్చి కాళ్ళకు మ్రొక్కుతూ నిమాచంచేయడంతో అవిద స్థిరసంకల్పం నన్నగిల్లింది అవిదఃకళ్లల్లో నీళ్ళుగిర్రిదాయ్. తొలువారిపోతున్న ఆశ్రుధారలను తుడుచుకుంటూ, గద్గదికంగా- ''నాన్నదగ్గరికెళ్ళు బాబు!'' అంటూ కొగిలినుంచిదింది, రిక్షా ఎక్కి వెళ్లిపోసాగింది రైల్వే స్టేషన్‌కి

బాబు త్వరితంగా వరగెత్తుకుంటూవచ్చి శ్రీనివాసరావు కాళ్లమధ్యబడ్డవేశాడు వాడి వదవం అశ్రుధారలతో నిండిపోయింది. వెక్కిళ్లవెట్టి పీడువసాగాడు. ''అమ్మతో నేను పోతా'' నంటూ మారాంచేయ సాగాడు.

శ్రీనివాసరావు హృదయంలో పీదో తెలియనిఅనుభూతులు నిండుకపోయాయ్. స్పష్టితత్వం అంతా అతగాడికళ్ళముందు గోచరించినట్లయింది. కొద్ది నెలలవరకు ఒకరికొకరు వరిచయంలేని– బాబు, రాజేశ్వరి-వారి విదిత్కళియకతో కాలంకొంత దొర్లిపోయింది. బాబు రాకను సహితం వివగించుకొనే రాజేశ్వరి వాణ్ణి వదలలేక వదలలేక వెళ్లిపోయింది. మరి వ్రస్తుతం, తన స్థానం... తండ్రిగా వాణ్ణి కాను అపేక్షించుతున్నాడు; ప్రేమిస్తున్నాడు కూడాను గాఢంగా. మరి వాడిదృష్టిలో కూడాచూస్తే తనను గాఢంగా ప్రేమిస్తున్నాడు. కాని వాడికి వ్రస్తుతం తల్లిప్రేమ అనునిత్యం అవనరం. ఆ అవనరమే వాణ్ణి అంతగా వేధిస్తుంది. శ్రీనివాసరావుకు నవ్యువచ్చింది.

ఇల్లంతా బావురుమంటుంది. వీధి లోచదలంలేదు. రేడియో, ట్యూన్‌చేశాడు శ్రీనివాసరావు. అబ్బాయినిచూస్తుంటే అతడికి దుఃఖం కట్టలు తెంచుక ప్రనహించ సాగింది. పీదోఒక విధంగా యీనంబోధం నుంది బయటవడాలి.

సాయంత్రం అయిదు గంటలయింది. బాబును తీసుకొని శ్రీనివాసరావు బీచురు కెళ్లసాగాడు. ఎవరో యిద్దరు దంపతులు రిక్షాను పిలిచారు. భార్య ఎక్కికూర్చుంది. భర్త, పాపాయిని అందిస్తున్నాడు అవిదకు. శ్రీనివాసరావు కళ్లలోగతన్మృతులు మెదిలాడాయ్!

ఆరోజు పీదోవండుగ. రాజేశ్వరి కోరికపై శ్రీనివాసరావు దేవాలయానికెళ్లాడు. అనేకమంది పిల్లలతల్లులు గుమికూడారు. రాజేశ్వరి ఒకావిదదగ్గరనుంది పావము తీసుకొని ముద్దాడుతుంది. వ్రక్కావిద పిల్లలెతమదం వ్రశ్నించింది రాజేశ్వరిని. రాజేశ్వరిమళా పాలిపోయింది. వాళ్ల పాపాయిని యిచ్చేసి నిరామయంగా వచ్చేసింది. అరాత్రంతా అవిద దిగులుగా గడిపింది. బంధువులు చాలమంది వచ్చే వాళ్లు పిల్లలులేని కొరతను వివరించేవాళ్ళు. రాజేశ్వరి హృదయం గాయవడేది. నిజానికి అతగాడికి బాధలేదనికాదు; కాని అతడు బయటవడేవాడుకాదు. తరువాత బాబును దత్తత తీసుకోటం జరిగిపోయింది.

తొలత యిష్టం లేకపోయినా ఎక్కువ అప్యాయతను బాబుఎడల అవిద చూవుతుండేది. అటువంటి రాజేశ్వరి తన చెల్లెలితో తమ్ముడిపై, పీలా అలాంటి సిదారోవణలు చేసిందో అతగాడి కర్థంకాలేదు. ఈ విషయంలో శ్రీనివాసరావు హృదయం, సంపూర్ణంగా గాయవడింది

శ్రీనివాసరావు సినిమాహాలుపైన నడక సారించాడు; ఇవాళ తనసోదరుడొస్తాడు-బాబును తీసుకెళ్లడానికి. ఈ తలంపు అతడి హృదయంలో శరామాతంలావాటుక పోయింది. సినిమాలో బాధున్నాకేగాని అతడి మనస్సు పరిపరివిధాల పోయింది;

—కొరవ 11 వ పేజీలో

# * లోహియా *

( 3 వ పేజీకొరవ )

వెంటనే మనకు తోచేదేమంటే అటువంటి లక్ష్యం ఒకటేమవగా, ధరలను నిర్ణయించే లేక తక్కించే సమావేశం ఈ సమావేశం ఒకసారి జరిగింది. రెండు వార్షిక సభలైనవి. గత కొలది సంవత్సరాలుగా అది మాంద్యంలో పడివున్నది. పాతకథ మరచిపోదాం. కొత్తగా ఆరంభిద్దాం. అక్కడ ఒక చిక్కువస్తుంది–ధరలను నిర్ణయించేదెట్లా?

పబ్లిక్ సెక్టరును; స్టేట్‌ట్రేడింగును (ప్రభుత్వం నడిపే సంస్థలను, సర్కారీ వశాన జరిగే వ్యాపారాన్ని) పెంచండి; అదేమార్గం అని కొందరంటారు. కంట్రోలు ఎత్తివేయండి, పరిశ్రమకు తగిన ఉత్సాహాన్ని అధికంచేయండి–అట్టి ఉత్సాహమొందుటకు గల అడ్డంకులు తొలగించండి అని మరికొందరంటారు. మనదేశం వుండే పరిస్థితిలో ఇట్టి వివాదాలు నిరర్థకములనీ, అవివేకమనీ తోస్తుంది. బిజినెస్, బ్యూరాక్రసీ అనగా పారిశ్రామిక–వాణిజ్యాల బాపతువారు, గొప్ప ఉద్యోగాల బాపతువారూ ఉభయులు విఫలమైనారు. ఇందులో ఏ ఒక్కరైనాగానీ మన పనిచేసి పెడతారని భావించడం శుద్ధతప్పు. వీరు ఇంతవరకు చెరువులను నేర్చుకున్నారు. ఇతర దేశాలలో పబ్లిక్ సెక్టర్‌లోగానీ, ప్రయివేట్ సెక్టర్‌లోగానీ ఏవైతే సుగుణాలు వున్నాయో వాటినిమాత్రం మన దేశంలో తమాషాగా వదిలేసినట్లే!

ఈ కుట్ర ఎక్కడ జయులు దేరిందో అక్కడ వేయాలె విరుగుడు. జనాభాలో ఒకశాతం–అందరికంటే పైన వున్నవారు–50 కోట్లలో 50 లక్షలమంది– అత్యధికంగా వ్యయం చేస్తారు. అక్కడా కుళ్ళింది! అదనంగా మరొకటాడ్యం వున్నది. ఇందువలన, వెంటబడి తిరిగే వారికీ, స్వంతకులంవారికీ, నిరుద్యోగులైవుంటే తంటాలు పెడతారని పించేవారికీ ఉద్యోగాలివ్వడం. అందువలన ధరలనిర్ణయించేసే సమావేశం అధికవ్యయం తగ్గించే సమావేశం కావలసియున్నది. ఉద్యోగులు తమ జీతాలే కాదు ఖర్చుపెట్టేది; అంతకు పదిరెట్లున్నది వారనుభవించే సేవా సౌకర్యాలు; ఈ సంగతిని స్పష్టం చేయవలెను. ఉత్పత్తి ఖర్చుకు విక్రయించేవెలకూ సంబంధం సరసంగా వుండవలెను; ఉత్పత్తిఖర్చులో రవాణాఖర్చు కలిసి వుంటుంది; వ్యవసాయ వస్తువులకు పారిశ్రామిక సరుకులకూ సరసమైన సంబంధం వుండవలెను. ఇదిగాక కనీసం ఒక్క వస్తువులోనైనా వాడుకలో అందరికీ సమానంగా అది దుర్లభం కావలెను.

మరొక ఏక లక్ష్య సమావేశం సంగతి ఆలోచింతాం. నీటిపారుదలకై స్వచ్ఛంద సేవాసమావేశం జరుపవచ్చును. దీనికి దేశంలో రెండు తిరగలిరాళ్ల పట్టిపడినవి. కొలదిమంది అనుభవించే, సమర్థింపరాని, భోగవిలాసం; రెండవది, అనేకులు తినే పుష్టిలేనితిండి, సోమరితనం. ఈ తిరగలిరాళ్లమధ్యపడి స్వచ్ఛంద సేవ అనేది నలిగిపోయింది. గత 20 ఏండ్లలో జరిగిన అనేక దోషాలలో ఒక అపరాధం ఏమనగా జాతీయ పునర్నిర్మాణకార్యం లాభాలు, కూలీలు, అటువంటి చెల్లింపులు, వీటిమీదుగా జరిగింది. కాని, దేశోద్ధరణకు ప్రాతిపదిక స్వచ్ఛంద సేవ. ఈ నీటిపారుదల సేవా సమావేశంలో ఇవన్నీ చర్చకు రావలెను–భూమి పునర్విభజన, వడ్డీ వ్యాపారికిచ్చేవడ్డీ, వ్యవసాయపు కూలీ, కనీసవేతనం, పేదవానియిల్లు ఇత్యాది ఇంకొక అంశమున్నది. అది వ్యవసాయానికి కేంద్రబిందువు. ఎకరాకింత ఫలసాయం అని తీర్మానంగావలెను. అందుకు తగిన పరికరాలను, పనుతులను కల్పించవలెను. అంతమీదట ఆ ఫలసాయం రాకుంటే ఆ భూమిని జప్తు చేయవలెను.

ఇక మేము ప్రస్తావించబోయే ఏక లక్ష్య సమావేశాలు లోగా జరిగినట్టివేగాని మాంద్యంలోపడిన కారణంగా మళ్లీ మొదలెత్తుకోవలెసినవి. అంగ్రేజీ హటావో (ఇంగ్లీషును తొలగించండి) సమావేశం, కులాన్ని అంతంచేసే సమావేశం, హిందూ–ముస్లిం సన్నిహిత సమావేశం, భారత-పాక్-మళ్లీ- కలియిక- సమావేశం. ఆఖరులో ప్రస్తావించిన రెండూ అదివాభావ సంబంధం గలవి. దేశాన్ని రక్షించే సమావేశం మరొకటి.

దేశం చుట్టూరా ప్రమాదాలేర్పడినవి. సరిహద్దులలో విడిపోయే భావనలు అంకురించినవి. విదేశీయులుకూడా యిందులో కల్పించుకుంటున్నారు. ప్రత్యేకమైన జాతీయ భావనలనే అపాయాలు దేశమంతటా కలుగుతున్నవి. కులం–భాష–ఆదాయంవంటి భేదాలవల్లవచ్చే చిక్కులను సవరించడానికి కులాన్ని అంతంజేసే సమావేశాలు వగైరా లోగా ప్రస్తావించబడినవి. కాని, ఇవి పెద్ద వ్యవహారాలు. దేశాన్ని–రక్షించే–సమావేశం దీనికై అవసరం. ఉద్యోగులు– పోలీసులు ఏం చేస్తున్నారో చూడండి. ఒకరు నిరంకుశంగా, మరొకరు అవినీతిగా వుంటున్నారు. అనేక శతాబ్దాల తరబడి విదేశీపాలనలో వచ్చినవీ వాడుకలు. వాటి టోలికెవరూపోరు. ఒకసారి కలెక్టర్లను తొలగించవలెనని కోరితిమి. ప్రారంభంలో అంతపెద్దదర్యాప్తు అనుకుంటే, ప్రజలు, ముఖ్యంగా యువజనులు, పూనుకుని ఉద్యోగుల– పోలీసుల దుష్ప్రవర్తనను అణచివేయవలెను.

సమావేశం అంటే అపోహపడకండి. ఇది కేవలం ఒక వార్షికసమావేశంకాదు. నిత్యం నడిపించవలసిన కథ. ఆ మాటను ఎందుకు వాడినామంటే అటువంటిదానికి ఒక పెద్ద నియమావళి, నిబంధనావళి అక్కరలేదు. ఇవన్నీ ఒకదానికొకటి సంబంధించినవి. సమానత్వం ద్వారా సౌభాగ్యం, సౌభాగ్యం వలన సమానత్వం సాధించడానికి యివి ఉపకరించగలవు. ఐతే అందరూ అన్ని సమావేశాలకూ రాకపోవచ్చును. కులంపోవాలని గట్టిగా పోరే వారు భాష విషయంలో, ఆదాయపుతేడాల విషయంలో కలిసి రాకపోవచ్చు. వారికివి పొత్తుగా గిట్టకపోవచ్చును. అందువలననే మేము ఏక-లక్ష్య-సమావేశాలను సూచించినాము. వీరైనంత ఎక్కువమంది ఒక్కొకదానిలో సమీకరణ కావచ్చును.

— —

## జనవాణి

(4 వ పేజీ కొరవ)

గాంధీబొమ్మ నుండి బండ్లమిట్టదాకా రద్దీ కొంతైనా తగ్గుతుంది. అందుకు మనమంతా సంతోషపడాల్సిందే.

అయితే మన పోలీసువారు వొక పద్ధతి అమల్లో పెట్టేముందు అది ఆచరణ సాధ్యమా లేదా అని ఆలోచించకుండానే; అందుకు తగిన ప్రాథమిక ఏర్పాట్లు తీసుకోకుండానే దడాల్న ప్రవేశ పెట్టడంతో బోలెడన్ని యిబ్బందులు ఎదురవుతుంటాయి.

ఈ వన్-వే-ట్రాఫిక్ బండ్లమిట్టనుండి, పడమటివైపుకుతిరిగి కాపువీధి- ఎల్.ఎల్.ఏ. గ్రంథాలయం మీదుగా- పంచాయితీ ఆఫీసుదగ్గర దర్గా సమీపంగా మెయిన్ రోడ్డులో కలుసుకోవాలి. ఇన్నదెక్కువగా తిరిగేబస్సులు లేళ్ళాండుచి. అవి సాధ్యమైనంత ఎక్కువ పొడుగ్గానే వుంటున్నవి.

బండ్లమిట్ట నుండి పడమటివైపు బస్సు తిరిగే సమయంలో కార్నర్లో బలే యిబ్బందిగా వుంటున్నది. ఆ కురిలోనే రెండు ఛీప్ బంకులు రోడ్డుమీదకు వచ్చివున్నయ్. ఈ ఆక్రమణల్ని (encroachments) తప్పొకొని బస్సుల, బండ్లు తిరగాలంటే అమిత కష్టంగా వుంటున్నది. వెనకకు ముందుకు రెండుమూడు సార్లు వచ్చిపోయిగాని తిరగలేవు. ఈ తిరగడంలో అప్పుడప్పుడూ స్వల్ప ప్రమాదాలుకూడా సంభవిస్తున్నవి. ఈ అడ్డదిడ్డమైన ఆక్రమణలు తొలగించి ఆతర్వాత వన్ వే-ట్రాఫిక్ ప్రవేశపెట్టి వుంటే ఎంతో సంతోషించి వుండేవాళ్ళం. పెద్దబండ్లుకూడా రోడ్డుమీద నిల్చివుండే ఆధారానికి కూడా ముందుగా స్వస్తిచెప్పించాలి.

కేవలం పరిస్థితులు ఆలోచించకుండా; రోడ్లస్థలాలు పరీక్షించకుండా ఆఫీసుల్లో కూర్చొని ఆర్డర్లువేస్తే ప్రయోజనం శూన్యం అనే సంగతి అటుంచి, లేని యిబ్బందులు కొత్తగా పుట్టుకొచ్చి ప్రజలు చిరాకుకల్గిస్తుంటాయని పోలీస్ గమనిస్తే మంచిది.

రేబాల, —కె. ఎల్. కె. శర్మ.

♣

### కూనిరాగాలు– పాడిందే పాడడమా?

'లోకలిప్తు' గారి 'కూనిరాగా' ల్లో భారతదేశంలోని జర్నలిజంను గూర్చి విమర్శలు బాగనేవుంటున్నా మరీరాసిందే రాసి పాఠకులను నిరుత్సాహపర్చడం బాగలేదు. ఉదాహరణకు గార్డియన్‌పత్రిక వ్రాతగాడు వెలిబుచ్చిన అభిప్రాయాలను ఇంతకుముందొకదఫా మనపత్రికలో ఇచ్చివున్నారు, పాఠకులు చదివివున్నారు. 'నాయిన్ న్యూసెన్సు' ను గూర్చి మళ్ళీ రాయొద్దని మనవి. కొన్నినెల్ల క్రితం మీ పత్రికలో కనబడిన 'మన ఆంధ్ర నగరాలు' శీర్షికక్రింద విశాఖపట్నం గూర్చి పరిచయం చేశారు. విశాఖతప్ప ఆంధ్రలో ఇంకేం నగరాలులేవా? త్వరలో ఆశీర్షికను పునరుద్ధరిస్తే బాగుంటుంది.

నెల్లూరు. —నాగరాజ్.

♣

### ఉపాధ్యాయుల పదవీ విరమణ: ఒక సూచన

ఉపాధ్యాయుల పదవీవిరమణ కాలము తిరిగి 60 సంవత్సరముల నుండి 55 సంవత్సరములకు తగ్గింపబడుట, భారమితిలోని పాదరస మొకేసారి జారినట్లున్నది. ఈ విరమణ వయస్సు 55 నుండి 57 కు, 57 నుండి 58 కి, 58 నుండి 60 కి క్రమక్రమముగా ప్రభుత్వము హెచ్చింది యున్నది. అదేప్రకారము 60 నుండి 58 కి, 58 నుండి 57 కు, 57 నుండి 55 కు అవరోహణ క్రమములో, అంచల ప్రకారం తగ్గి చియున్నచో, ఉపాధ్యాయులు సంతోషించెదరు. ఈ విషయం మన ముఖ్యమంత్రిగారు పునరాలోచించెదరని నమ్ముచున్నాను.

—పాతకోట సుబ్బరావు

సౌత్‌మోపూరు.

♣

### ఒక ప్రశంస

మా తాలూకా (కోవూరు) తాసిల్దారు శ్రీ పి. కృష్ణారావుగారు షుమారు మూడు సంవత్సరములు నిర్విరామంగా కృషిచేసి, ప్రజానురంజకంగా పాలించి అందరి మన్ననలకు పాత్రుడయి, 26–11–67 న చిత్తూరు జిల్లా వాసి అయిన శ్రీ నారాయణస్వామి నాయుడుగార్కి ఛార్జియిచ్చి ఒకనెల సెలవుమీద వెళ్ళినారు.

శిస్తు వసూళ్ళలోగాని, లోన్సు బాకీలు వసూళ్ళలోగాని, ప్రభుత్వ ఋణములకు సంబంధించిన వసూళ్ళలోగాని ఆలస్యముకాకుండా ప్రజలు మెచ్చుకొనే విధంగా రైతుకు నొప్పిలేకుండా ప్రశంసనీయమైన ఫలితాలను చేకూర్చి, ప్రభుత్వము నిర్ణయించిన లక్ష్యములను సాధించినారు. తాలూకా కార్యాలయమునకు కార్యార్థమయి పోవు ప్రతి రయితుకు పేదవారైనను, గొప్పవారైనను తనకు చేతనయిన సహాయమును సమయమునుబట్టి చేసేవారు. విద్యార్థులు సర్టిఫికేట్ల కొరకు ఏ సమయములో వచ్చినను విసుగుఅనేది లేకుండా అప్పటికప్పుడే పనిచేసి పంపేవారు.

గత 15, 20 సంవత్సరములుగా ఇంత ప్రజాదరణ పొందిన తాసిల్దారు మా తాలూకాకు రాలేదంటే అతిశయోక్తిగాదు.

—కె. వి. కృష్ణారెడ్డి.
—వి. రమణారెడ్డి.
—టి. వి. శేఖరరెడ్డి.
—కె. రాజరెడ్డి.

—

## మాతృహృదయం

(10-వ పేజీ కొరవ)

బాబు బిస్కెట్లు తింటూ సినిమా చూస్తున్నాడు; మధ్యమధ్య వివరాలడుగుతూ.

సినిమా వదిలేశారు. శ్రీనివాసరావు ఒక రిక్షావాణ్ని అడిగాడు. నెల్లూరునుంచి వచ్చే రైలు వెళ్ళిందా అని. వెళ్ళిందని చెప్పాడు. తమ్ముడు పూరినుండి వచ్చివుంటాడు. అందుమీదట రిక్షాలోత్వరితంగా పోసాగాడు. ఇంటికెళ్ళేటప్పటికి దీపాలు దేదీప్యమానంగ వెలుగొందుతున్నాయి! బాబుతో యింట్లోకెళ్ళాడు. శ్రీనివాసరావు ఆశ్చర్యపోయాడు – కళ్ళనీళ్ళునింపుకొని, దిగులుగా నిల్చొనివున్న రాజేశ్వరినిచూసి. ఏలాగో తేరుకొని అన్నాడు.

"ఏం. ఎందుకని వెళ్ళలేదు."

"అంతేనండి. మీరయితే వెళ్లిపోయుండేవాళ్లు. నాదంత పాషాణహృదయం కాదు. హృదయం తరుక్కుపోతుంది, నా బాబును వదలిపోయినందుకు. వాణ్ని తిండిలేకుండా యింతవరకు మాడ్చి వేశారు. మీరయితే సహించగలిగారుగాని; నేను సహించలేనండి. ఇవ్వండి నా బాబును" గాద్గదిక స్వరంతో బాబును లాక్కుంది, శ్రీనివాసరావునుండి.

శ్రీనివాసరావు, రాజేశ్వరి వైపు చూస్తుండిపోయాడు; ఆవిడను అర్థంచేసుకొనడానికి ప్రయత్నిస్తున్నట్టు.

—

### డోా డి॥ ము॥ కోర్టులో

E. P. No. 93 of 1967.

S. C. No. 26 of 1966.

పి.జరి నబీసాబు —డిక్రీహోల్డరు.

రామదుర్గం మేకల రంగయ్య & రంగయ్య —జెడ్జిమెంటు డెట్టరు.

డి.హో. తనకు రావలసిన మొత్తము నకై ప్రతివాదుల తాలూకు క్రింది ఆస్తిని పై కోర్టుయెదుట 14-12-67 తేదిన బహిరంగముగా వేలము వేయించుచున్నాడు. సవాలుదార్లందరు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై వేలములో పాల్గొనవలయును.

షెడ్యూలు:-

(1) పత్తికొండ తాలూకా, వందికోన గ్రామం పొలములోని సర్వే నె. 299 రు సర్కారువుంజ య 7-98 సెంట్లులో పైకి య 2-98 సెంట్లు.

(2) సర్వే నె. 302 రు సర్కారువుంజ య 9-08 సెంట్లులో పైకి య 3-03 ట్లు (13-6-63 తేది గల రూ. 1000/- లు ఆయకమునకు లోబడి )

—టి. కృష్ణమూర్తిరావు,
వాది వకీలు - డోా.

### కనిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం. 87 / 1962 రు.

E. P. No. 50 of 1966.

పునుగోటి చలమయ్యవగైరా —వాదులు.

పునుగోటి రామలింగము వగైరా

.... —ప్రతివాదులు.

యీ నెంబరు 1 లగాయతు 11 ప్రతివాదుల తాలూకు యీ క్రింద సమోదైన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి షెడ్యూలులో సమోదైన క్రయమునకు 16-1-68 తేది యీ కోర్టులో బహిరంగమైన యేలము వేయబడును. వాయిదారోజు పాటదారులు హాజరై పాటలు పాడుకొనవచ్చును.

షెడ్యూలు:-

(1) కనిగిరి తాలూకా - పునుగోడు గ్రామములో నె. 393 రు పట్టా దాఖలా మెట్ట సర్వే నె. 273 రు య 34-42 ట్లలో వెస్టిసంపుకు హద్దులు:- [తూ] పునుగోటి చలమయ్య వగైరాలభూమి [ద] మూలెపాటి వోబయ్య వగైరాల భూమి [ప] పునుగోటి సుబ్బయ్య వగైరాలభూమి [ఉ] పునుగోటి లక్ష్మినరసయ్య వగైరాలభూమి. ఈలోని య 11-47¾ సెంట్లు. సర్కారువారిపాట రూ. 600/- లు.

(2) డిటో గ్రామములో డిటో పట్టా దాఖలా మాగాణి సర్వే నెం 46/1 రు, య 1-17 ట్లలో వెస్టిసంపుకు హద్దులు:- [తూ] వాదుల వగైరాలభూమి [ద] ఇన్నమూరి తిరిపాలుభూమి [ప] ఆలమూరి చినకాశిము భూమి [ఉ] పునుగోటి రామలింగము వగైరాలభూమి. ఈలోని భూమి య 0-39 ట్లున్నూ, యిందుకు నీరుపారుదల చెరువు నీటివాగు నీటిహక్కున్నూ. సర్కారువారిపాట రూ. 100/- లు.

(3) డిటో గ్రామములో నె. 176 రు పట్టా దాఖలా కొరుమెట్ట సర్వే నె 48/3 రు య 1-62 సెంట్లు. సర్కారువారిపాట రూ. 150/- లు-

(4) డిటో గ్రామములో డిటో పట్టా దాఖలా మాగాణి సర్వే నెం. 49/2 రు, య 0-89 ట్లు చింతమాను పుత్తరం చదిబి మాగిలి అని పేరుగల భూమిన్ని, ఇందుకు నీరుపారుదల చెరువునీరు వాగునీరు బాలువలు హక్కున్నూ సర్కారువారిపాట రూ. 800/- లు.

—కాసుఖేల క్రిష్ణారావు, వాదుల వకీలు

### కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 70 of 1967.

O. S. No. 100 of 1966.

వలుపూరు రంగనాయకమ్మ —వాది.

వలుపూరు సత్యనారాయణ వగైరాలు

.... —ప్రతివాదులు.

పై నెంబరున యీ క్రింది షెడ్యూలు దాఖలాస్థిరాస్థిని 22-1-68 తేది పగలు 10 గంటల నుండి పై కోర్టువారు వేలము వేయుదురు.

—: షెడ్యూలు :—

నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, గోగులపల్లె గ్రామంలో పట్టా నె. 227 రు సర్వే నెం. 363/1 రు య 4-10 ట్లలో వాదికిన్నీ, 1-వ ప్రతివాదికిన్నీ నమిష్టిన హక్కుగల య 2-00 ట్లకు హద్దులు:- [తూ] కాల్వ [ద] యూరాని వెంకారెడ్డి భూమి [ప] 1-వ ప్రతివాది Cousin sister భూమి [ఉ] పినకాటి యానాది రెడ్డి - పాలేటి సుబ్బయ్య - బోడి మాల కొండయ్యగారల భూములు. ఈహద్దులలో వాదికిన్నీ, 1-వ ప్రతివాదికిన్నీ సమిష్టిన హక్కుగల య 2-00 ట్లలో 1-వ ప్రతివాదికి సమిష్టిన హక్కుగల య 1-00 ట్లు Decree Holder's Valuation Rs. 1000/- Amin's Valuation Rs. 6000/-

—మొచర్ల రామకృష్ణయ్య,
వాది అడ్వకేటు.

# వారం...వారం...

( 3 వ పేజీ తరువాయి )

దీనిని సూచించెను. ఆ సమయమందు మే మొక హెచ్చరిక చేసితిమి.

నేడొక దూరదర్శి ఆ మర్మాన్ని గ్రహించినందుకు సంతోషిస్తున్నాము.

దేశాన్ని ఏ ఒక్క రాజకీయపక్షం పాలించ నెగ్గలేదు. అందువలన సమాన మనస్కులైనపక్షాలు కొన్ని కలిసి పాలిస్తూ కొన్ని సమాన- మనస్కుల- పక్షాలు ప్రతి పక్షాల కూటమిగా వ్యవహరిస్తూ వుండడం సహజమైన ప్రజాస్వామిక విధానం.

ప్రస్తుతం దేశాన్ని పాలించే పక్షం ఈ దైనం తెలుసుకుని ప్రవర్తించ వలసిందని, ఆ పక్షాలకిర్యకమిటీ మలంకరించే స్థితిని గోరంతనందులో గోల్పోయిన నాయక మణి (యస్. కె పాటిల్ నామధేయుడు) సలహా యిస్తున్నాడు. శ్రీప్రకాశ యిచ్చిన సలహా పాఠకులకు పరిచయమే. వీరికంటె ముందుగా సమానమనస్కులైన పక్షాల వారి కలయికను సూచించిన ప్రాజ్ఞుడు, ద్రష్ట- రాజాజీ

కేంద్రంలో కాంగ్రెసును దించడానికై సమానమనస్కులైన ప్రతిపక్షాల వారిని ఏకం కావలసిందని రాజాజీ ప్రాధేయ పడినాడు. కాని, సమాన+అసమాన మనస్కులైన ప్రతిపక్షంవారంతా కలిస్తే గాని ఆ కలిమిడి సాధ్యం కాక పోయింది. ఈ తరుణాన్ని జారవిడువక, తమ్ముతాను సంస్కరించుకుని సమాన మనస్కులైన ఇతర పక్షాలవారితో కలిసి దేశాన్ని రక్షించవలసిన బాధ్యతను కాంగ్రెస్‌సంస్థ వహించవలసివున్నది.

' ' '

ఈ సమయంలో నెత్తిన బరువు తెచ్చి పెట్టుకున్న నిజలింగప్పా! నిజంగా నీవు నీ 'సిండికేట్' సోదరుని హితవును పాటిం చెదవా? ప్రధానమంత్రి నిన్ను మెదల నిస్తుందా?

ఆ మహిళామణిలో ధైర్యసాహసా లున్నవి గాని వివేకంగానీ విజ్ఞతగానీ కని పించవు. సింహళ ప్రధానిలో ద్యోతక మైనంత ప్రతిభకూడా ఈమెలో కానరాదు. తండ్రికంటె గట్టిగా కమ్యూనిస్టులను (ముఖ్యంగా గందరగోళానికి పూనుకున్న వారి)ని ఎదిరించడంలో ఈమె శక్తిని ప్రద ర్శించింది. అదొక పే సుగుణం. ఏది ఏమైనా ఈ వీరవనిత అధైర్యమంటే ఏమిటో ఎరుగదు. దేశానికీ, తన సంస్థకూ (దేశంలోని పెద్ద సంస్థకు) తనకు గిట్టని అధిపతులను తొలగించి, తనకిష్టంవచ్చిన వారిని తెచ్చుకున్నది. అందులో ఈమెకు తల్లిపోలిక హెచ్చు. కమలా నెహ్రూ వ్యక్తి త్వాన్నిగూర్చి ఠర్తయే ఆత్మకథలో హృదయపూర్వకంగా వర్ణించాడు.

అట్టి నాయకత్వాన కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంతవరకు రాణించగలడు? ఇంత పెద్ద ప్రశ్నతో ఆరంభమైన మైసూర్ మహానాయకుని అధ్యక్షజీవనం పరిశీలింప దగినది.

' ' '

ఈలోగా దేశం ఏమైపోతున్నదో గమనించండి. ఆంగ్లం కోసం దక్షిణా దిన పెద్దలు, పిన్నలు ఆందోళన సాగిస్తే హిందీ కోసం ఉత్తరాదిన ఆందోళన ఆరంభమైనది; శృతిమించి రాగానపడింది.

కాంగ్రెస్ పార్టీలో ఆంగ్ల-హిందీవాదులు వున్నా సర్దుకున్నారు. నెహ్రూ పక్షానికి వారు కట్టుబడినారు- సేట్ గోవిందదాస్ వంటి వీరాభిమానులు మినహా. జనసంఘం, సంయుక్త సోషలిస్టుపార్టీ మొత్తంగా హిందీ వాదం చేస్తున్నవి. స్వతంత్ర పార్టీ స్థాపనాచార్యుడు ద్రవిడమున్నేత్రక జగా [illegible] ఉద్యమ నాయకుడైనాడు. [illegible]న్ను, కమ్యూనిస్టు పార్టీలు రెండూ నెహ్రూ పక్షానికి అనుకూలంగా వున్నవి.

దేశభాష విషయంలో వీరంతా కలిసి ఒక నిర్ణయానికి రాలేరా? రాగలరు. కాని ఇతర విషయాలలో వీరికి గల అభిప్రాయ భేదాలు అడ్డం వస్తున్నవి. అందువలన వీరంతా కలిసి మనకు తిప్పలు తెచ్చి పెడుతున్నారు.

' ' '

పెద్దలలో విజ్ఞత నశించిన తర్వాత పిన్నలు ఇక ఎవరిని లక్ష్యపెడతారు? ఏదో ఒక సమస్యతో వారు చదువులు మానుకుని వీధిలో పడుతున్నారని మనం దిలపిస్తే లాభం?

విద్యార్థులందు వచ్చిన అక్రమశిక్షణను తామే సవరించుకోవలెను. తమకంటె పెద్ద లైనవారు సక్రమంగా నడుచుకుంటే, ఈ పిన్నలు ఆ విధంగా తమ నడవడిని దిద్దుకుంటారు. లేనవుడు విద్యార్థులందు వ్యాపించే అశాంతిని అరికట్టడం చాలా కఠినమవుతుంది.

ఈ విధంగా సమస్యలను పరిశీలిస్తే పెద్దల వాదోపవాదాలవలన, దేశంలో అరాజకం అధికమైపోతున్నది.

దేశంలో నాయకులున్నారు గాని నాయకత్వంలేదు. దేశైక్యతను పెంపు చేయడంలో, దేశరక్షణను సుస్థిరంగా చేయడంలో అంతా ఏకమనస్కులై వుండ వలెను. దేశాన్ని అరాజకంపాలు చేసే శక్తుల నణచడంలో అభిప్రాయభేదాలుండ వచ్చునా?

పెందలకడనే మేల్కొని ఈ నాయ కులు సముచితంగా ప్రవర్తించకపోతే, ప్రెంచివారు కోరుకున్నట్లే భారతీయులు ఒక నియంతను (పార్లమెంటరీ నియం తను) కోరుకోక తప్పదు.

ప్రజలీ నాయకుల ప్రవర్తనతో విసిగి వున్నారు. ఇక దాని పరిణామం ఏమవు తుందోనని పరిశీలకులకు ఆందోళన అధిక మైనది.

---

## లోకవృత్తం

లోక సంచారి

(3 వ పేజీతరువాయి)

లేక సహజీవనమంటే యిట్టిదే నని మనకు తెలియడం కాబోలు!

కాని, ఇందులో విచిత్రమేమంటే రష్యన్లకు ఆ వాక్యలకాధారం ఎక్కడనుంచి వచ్చింది? తమవారికక్కడనుంచి నప్లయి చేసిందేగదా అదంతా!

అందువలనే అటువంటివారికి దేశంలో రాజకీయమైన ఆదరణలేకుండా చేయవలె నని రెండు పెద్దపార్టీలవ్వుడే కోరినవి.

మనల్ని తిడితే సంతోషించేవారు మన లోనేవుండగా, ఎదటివారిని మనం ఆక్షే పిస్తే ఏమిలాభం?

' ' '

ఐతే మనం మరొక రాజ్యంతో స్నేహంగా వుంటూనే దాని విధానాలను విమర్శించడానికి ఏ అవకాశాన్నీ జార విడువని మనపట్ల ఆ రాజ్యపు వర్తన ఎట్లున్నదో గమనించారా?

1968 లో మొదటి ఆరుమాసాలలో మనకు ఏర్పడగల లోటును తీర్చడానికై అమెరికా 35 లక్షల టన్నుల ఆహారం నప్లయి చేస్తున్నది. వచ్చేసంవత్సరం మనకు 75 లక్షల టన్నుల ఆహారం కావలెనని మన ప్రభుత్వం కోరింది. ఆ లెక్కన మొదటి ఆరుమాసాలవరకూ 35 లక్షల టన్నులు అందించడానికి అమెరికా అంగీక రించినది.

మనవు అమెరికాలో దిగుబడిలేని కారణాన సప్లయిలో కాస్త విసవుపిర్ప డింది. ఈసారి పంట బాగాపండిన కార ణాన అమెరికా ఉదారంగా వుండగలదని భావిస్తున్నారు.

' ' '

అమెరికా మనకెంత సాయపడినా, మనం సర్వతంత్ర స్వతంత్రులం కావున ఆ 'ఇంపీరియలిస్టు' ప్రాపంచిక వ్యవహా రాన్ని అంగీకరిస్తామా? కనీసం మనం దానిని బలపరచకుండా వుంటామా? వల్ల గాదు. మనం కడుపైనా మాడ్చుకుంటాం గాని అమెరికా వియత్నాం చర్యను బలపరచ కుండగలమా? మన తిక్క అమెరి కన్లకు అర్థమైనది గనక వారు లోకోద్ధర ణోన్ముఖులై మన తిట్లన్నీ దీవనలుగా భావించి మనకు ఆహారం పంపుతూనే వున్నారు.

ఒక్క రాజాజీ మినహా మరెవ్వరూ మనదేశంలో కదలరు. వియత్నాంలో అమె రికా చర్యపట్ల సానుభూతిగా ప్రజలవైపు నుంచైనా లాంఛనప్రాయంగా ఏదైనా ఒక సంజ్ఞ జరగవలెనని ఆ వయోజ్ఞాన వృద్ధు అన్నాడు.

' ' '

ఇక యూరప్ వెళదాం. కామన్ మార్కెట్‌లోకి బ్రిటిష్ సీమను ఫ్రాన్సు రానివ్వలేదు.

బ్రిటిష్ పౌండ్ మారకం తగ్గేసరికి వచ్చిన పరిణామంలో ఫ్రాన్సు సహాయ పడడంలేదు.

ఈ రెంటిలోనూ అమెరికా అధికా రాన్ని అణచడమే ఫ్రాన్సు సంకల్పం.

ఇది ఫ్రెంచినియంత అభిమ వెలుగు. ఇక ఆయనవలన ఫ్రెంచి రాజకీయ పరి స్థితికిగానీ, ప్రపంచ పరిస్థితికిగానీ చేకూర బోయే ప్రయోజనం కన్పించదు.

రెండు జర్మనీలు ఏకమైన మర్నాడు ఫ్రెంచిప్రతిభ తగ్గుముఖంపట్టక తప్పదు. పశ్చిమ జర్మనీలో రెండు పెద్దపార్టీలు ఏకమై దేశాన్ని చక్కగా నడుపుకుంటు న్నవి. రెండు జర్మనీలేకమై, ఏక ప్రజా స్వామిక జర్మనీ నూత్నవ్యక్తితో వెల్గొంద డమే తరువాయి.

రాబోవు జర్మనీ కైజర్ జర్మనీగా వుండబోదు; హిట్లర్ జర్మనీగావుండలేదు; కట్టుదిట్టమైన ప్రజారాజ్యంగా రూపొంద బోతుంది.

ఆ తర్వాత ఏకయూరప్ నిర్మాణం కాబోతుంది. అందులో ఫ్రాన్సు లీనమై పోతుంది.

' ' '

ఈ పంక్తులు వ్రాసేవేళకు సైప్రస్‌లో యుద్ధమేఘాలు వీడిపోయినవి. యుద్ధాల వల్ల ప్రయోజనాలు ఎవరికైనానరే కలిగే రోజులు పోయినవి.

బాగా, ప్రపంచసంస్థ ఒకటి వున్నందు వల్ల, అగ్రరాజ్యాలు దానిని తమ సాధ నంగా వినియోగించుకొని శాంతిని కాపాడు తున్నవి.

' ' '

వియత్నాం మళ్లీ ప్రపంచసంస్థలో చర్చకు వస్తుంది. బహుశా దక్షిణవియత్నాం గెరిల్లా దళాల రాజకీయపక్షంకూడా అందులో హాజరవుతుంది ఈలోగా, మాక్ నమారా వెళ్లినా, ఉత్తరవియత్నాంపై అగ్గి ఠరాటా ఆగదు. రష్యా-అమెరికాల మధ్య పైపై అర్భాటపు అరుపులు - లోలోన సంప్రదింపులు జరుగుతూనే వుంటవి.

వీటన్నిటి ఫలితంగా వియత్నాం కాష్ఠం కొన్నాళ్లకైనా చల్లారదా?

' ' '

చంద్రమండలానికి ప్రయాణం చేయించే సాధనాల నిర్మాణంలో అమెరి కన్లు-రష్యన్లు ఒకరితో ఒకరు పోటీ- పై పోటీగా కృషి చేస్తున్నారు. మిలిటరీ ప్రాముఖ్యంలేని అణువిద్యనంతా శాంతి యుత కార్యాలకై ప్రపంచానికి ప్రసాదించ డానికి ప్రెసిడెంటు జాన్సన్ సిద్ధమైనాడు. శుభం.

---

## సైకిల్ రిక్షాలు ఏలం

★ ★ ★

నెల్లూరు షెడ్యూల్డు తరగతుల రిక్షా పుల్లర్స్ కో-ఆపరేటివ్ సొసైటీవారి తా లూకు 15 సైకిలురిక్షాబండ్లను 15-12-67 తేది మధ్యాహ్నము 3 గంటలకు బృందా వనంలోని సొసైటీ ఆవరణలో బహిరంగ ముగా సదరు సొసైటీ ప్రెసిడెంటువారు వేలం వేయుదురు. వేలం వేయబడు బండ్ల నెంబర్లు, ఇతర వివరములు సొసైటీ ప్రెసి డెంటుగారివద్ద తెలిసికొన వచ్చును. వేలం వేయబడు రిక్షాబండ్లు సొసైటీ షెడ్డులో యిప్పుడువున్న కండిషనులోనే డెలివరీ తీసికొనవలెను.

### వేలం షరత్తులు:-

(1) వేలము వేయబడు రిక్షాలను సొసైటీ షెడ్డులో పగలు 9 గంటలకుపైన, సాయంత్రము 5 గంటల లోపల తనిఖీ చేసుకొనవచ్చును.

(2) వేలముపాట పెట్టు ప్రతివారు పాట పెట్టుటకు ముందుగా రూ. 100/- లు ధరావతును ప్రెసిడెంటువారివద్ద చెల్లించి రశీదు పొందవలెను.

(3) ఒక్కొక్కరిక్షాగా వేలంవేయబడును.

(4) వేలంపాట తెగగానే వేలంసొమ్ము ధరావతుపోను మిగత పైకమును 16-12-67 తేది సాయంత్రం 3 గం టల లోపల సొసైటీ ప్రెసిడెంటుగారికి చెల్లించవలెను. లేనియెడల వేలం రద్దు చేయుటయేకాక ధరావతు సొమ్ము రూ. 100/- లు వాపసు ఇవ్వబడదు.

(5) వేలం మరొక రోజుకు వాయిదావేయు టకును, తాత్కాలికముగా నిలుపుట కును సొసైటీ ప్రెసిడెంటుగారికి అధికారమున్నది.

(6) వేలమునకు సంబంధించిన అన్ని విష యములలో ప్రెసిడెంటుగారి తీర్మా నమే నిర్వివాదము.

(7) వేలము వేయబడు రిక్షాబండ్లు యిప్పు డున్న స్థితిలోనే డెలివరితీసికొనవలెను

—వె. రాఘవయ్య, ప్రెసిడెంటు.

---

## బనగానిపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. Noi 46 of 1954.

E. P. No. 239 of 1966.

మేడం పుల్లయ్యశెట్టి - సాకిన - నంద్యాల —డిక్రీహోల్డరు.

...

ఉప్పరి తిరిప్పాలువగైరా —జె. డెట్టర్లు.

పై నెంబరు డిక్రీబాకీలోకి ప్రతివాదుల జాయింటుభూములు పైకోర్టులో 4-1-68 తేదిన పగలు 11 గంటలనుండి యాలము వేయబడును. సవాలుదార్లు హాజరై సవాలు చేసుకోవచ్చును.

షెడ్యూలు:- కర్నూలు డి॥ బనగానిపల్లె సబు డి॥ లో చేరిన పండ్లాపురం గ్రామం లోని ప్రతివాదుల జాయింటు భూములకు నెంబరువారి:- (1) సర్కారుతుప్కి సర్వే నె. 156/2 రు, Extent యె 7-10 టు హెక్టార్లు 2-87, Asst. Name 3-56 నడిమిగడ్డలు (పురవ్) పుల్లన్న పరకలు. దిశ: దక్షిణం పూర్తి:- [తూ] సయ్యద్ మారుప్‌సాబు - సాదుల పుల్లారెడ్డి. వద్దితెల తిరిపెంరెడ్డి వగైరాలభూములు [ప] వంక [ఉ] ఎన్నకంట్ల బాదర్‌రెడ్డి భూమి [ద] వంక [2] సర్కారు 82/1 పైకి 0-04, 0-1 3/5, 0-12 కళ్ళం:- [ఉ] చిన్న చాదన్న కళ్ళం [ప] సాదుల లక్ష్మిరెడ్డి భూమి [ద] తైపసాదుల తిమ్మారెడ్డి కళ్లం [తూ] ఉప్పరి పెద్దపావగారి చాదన్నకళ్లం.

—ఎ. బాలసుబ్బయ్య, వాది వకీలు.

---

## పెనుకొండ డి॥ ము॥ కోర్టులో

S. C. No. 308 of 1965.

E. P. No. 66 of 1967.

కె. యస్. లక్ష్మయ్యశెట్టి S/o కురువే నారణయ్య - సాకిన - హిందూపురం - అనంతపురంజిల్లా —వాది.

సాదు చాదన్న S/o గడ్డెప్ప - సాకిన, నడింపల్లి - పెనుకొండ తాలూకు, అనంతపురంజిల్లా —ప్రతివాది.

పై నెంబరులో 1-లో బటం దాఖలా జమీనును పై కోర్టువారు కోర్టుయెదుట 2-1-1968 తేదిన వేలము వేయుదురు. కొనువారువచ్చి కొనవచ్చును.

షెడ్యూలు:-

అనంతపురం రి॥ డి॥ పెనుకొండ సబు రి॥ డి॥ కు చేరిన నడింపల్లి పొలములోగల ప్రతివాది జమీను వివరము:-

కాలు స. నె. యే.టు. తరం

(1) పైమాపితరీ 57 పైకి 1-00 4-00 చెక్కుబంది:- [తూ] లక్కప్పగారి చాదప్ప వగైరాలజమీను [ప] లక్కప్పగారి చౌదప్ప వగైరాల జమీను [ఉ] చెరువుకాలువ [ద] చెరువుకాలువ. యిందులో ½ భాగం సం ప్రష్టము. దీని అందాజువెల పై కోర్టువారు రూ. 400/- లు fix చేసినారు. ఇ. పి. మొత్తం రూ. 281-50 పైసలు.

By order of the court.

—యం. నాగేంద్రయ్య, వాది అడ్వకేటు.

---

## నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

I. A. No. 575 of 1967.

O. S. No. 476 of 1966.

చతుర్వేదుల వెంకటకృష్ణనరసింహమూర్తి మైనరు అయినందున గార్డియను చతుర్వే దుల సత్యగోపాలకృష్ణమూర్తి —వాది - పిటిషనరు.

దుద్దుకూరు రాధాబాయమ్మ వగైరాలు —రెస్పాండెంట్లు - డిఫెండెంట్లు.

వాది/పిటిషనరు మీ వగైరాలమీద పైనలుడిక్రీకొరకు పిటిషను పెట్టివున్నాడు. సదరు పిటిషను 16-12-1967 తేదికి వాయిదా వేసివున్నది. మీకు ఏమైన ఆక్షే పణలు వున్నయెడల ఆ దినము పగలు 10 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపు కొనవలయును. లేనియెడల మీ పరోక్ష మున తీర్మానింపబడును.

—చతుర్వేదుల శ్రీరామమూర్తి, వాది అడ్వకేటు.

---

## కాకినాడ డి॥ ము॥ కోర్టులో

S. C. No. 507 of 1965.

E. P. No. 831 of 1967.

సెమ్మి మార్కారావు —డిక్రీహోల్డరు.

గుడివాడ నరసమ్మవగైరా —జె. డెట్టర్లు.

యీ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి ఇస్తిహారు వరతులకు లోబడి 2-1-68 తేదిన పగలు 10 గంటలకు గాయతు యాలము వేయబడును. కావలసిన వంబ యిషీ వాది అడ్వకేటుగారి ఆఫీసులో తెలుసుకోవలెను.

కాకినాడ గ్రామంలో రేచర్ల పేటలోని పాత వార్డు నెం. 6 రు, క్రొత్త నె. 8 రు, అసెస్మెంటు డోర్ నె. 8-15-55 రు గల 8 పేళ్ల నస్థలం - తాటిఆకుల యిల్లుకు హద్దులు:- [తూ] మామిడి అచెమ్మయిల్లు గ. 15 లు, 13-71 మీ. [ప] పొడ్డుపల్లి అప్పలస్వామిగారిదావా గ 15, 13-71 మీ. [ద] రాజవీధి గ. 17 లు, 15-54 మీ. [ఉ] పుర్రే కనకయ్యగారి తాటిఆకుల యిల్లు గ. 17 లు, 15-54 మీటర్లు. సదరు హద్దులమధ్యస్థమైన తాటిఆకుల యిల్లు, తలుపులు, ద్వారబంధములుసహా.

అమీనావ్యాల్యు రూ. 1000/- లు. డిక్రీహోల్డరువ్యాల్యు రూ. 250/- లు.

—సాలన శివబ్రహ్మం - అడ్వకేటు.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)